
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

6-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 156, పేజీలు : 10+4 వెల : 6.50

కాంగ్రెస్‌లో చేరిన 'ఆదిపురుష్' హనుమాన్ 5లో

తీస్‌హజారీ కోర్టులో న్యాయవాది కాల్పులు

## ఇద్దరు నేతలపై వైఎస్సార్సీ సీరియస్

### మాజీ కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి పార్టీ నుంచి సస్పెన్షన్

**అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలో ఇద్దరు వైఎస్సార్సీ నేతలపై ఆ పార్టీ అధిష్టానవర్గం సీరియస్ అయింది. ఉరవకొండ వైసీపీ నేత అయిన వై.మధుసూధన్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. శింగనమల నియోజకవర్గం వైఎస్సార్సీ నాయకుడు చామలూరు రాజగోపాల్‌పై కూడా సీరియస్ అయింది. వెంటనే సంజాయిషీకి సమాధానంచెప్పాలని ఆదేశాలుఇచ్చింది.. వివరాల్లోకి వెళితే.. గత నెల 29న సొంత పార్టీ నేతలపై వై.మధుసూధన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కూడేరులో భూ అక్రమాల్లో వైఎస్సార్సీ నాయకులు ఉన్నారంటూ వ్యాఖ్యలు, పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డిల మీద వ్యాఖ్యలు. మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చామలూరు రాజగోపాల్‌పై పార్టీ అధిష్టానవర్గం సీరియస్ అయింది. శింగనమల నియోజకవర్గం చామలూరు రాజగోపాల్ వివిధ కారణాల వల్ల అసంతృప్తి గళం వినిపించారని, ఆలూరు సాంబశివారెడ్డి పై ఆరోపణ చేశారని ఫిర్యాదులు పార్టీ అధిష్టాన వర్గానికి వెళ్లింది. గత ఏప్రిల్ 23వ తేదిన ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతిపై వైఎస్సార్సీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డిపై చామలూరు రాజగోపాల్ ఆరోపణలు చేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో చామలూరు రాజగోపాల్‌పై కూడా పార్టీ అధిష్టానం సీరియస్ అయివారం రోజులలోపు వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇద్దరు నేతలు పార్టీ హద్దులు దాటారు అనిజిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య వెల్లడించారు. పార్టీ పరువుకు భంగం కల్గించినందుకు చర్యలు తీసుకున్నాం. పార్టీనిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు.



బుధవారం సాయంత్రం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కలుసుకున్న సీఎం జగన్

## తక్షణమే పోలవరం నిధులివ్వండి

### ప్రధాని మోడీని కోరిన సిఎం జగన్

ఢిల్లీలో ప్రధానిని కలిసి రాష్ట్రానికి చెందిన ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించాలని కోరిన సిఎం

ప్రత్యేక హోదా, రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ తదితర అంశాలు ప్రస్తావించిన ముఖ్యమంత్రి

రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన సిఎం

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి మీ నేతృత్వంలో కేంద్రం నుంచి అందుతున్న సహకారం మరువలేనిదని సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తికావడానికి సంపూర్ణం సహకారం ఇవ్వాలని పిఎం మోడీని సిఎం జగన్ అభ్యర్ధించారు. విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు. బుధవారం సాయంత్రం తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకున్నారు. ఆయనను సముచిత రీతిన సత్కరించి జ్ఞాపికను అందించారు. ఆయన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను సొఎం జగన్ అభినందించారు. ఇటీవల ఆమెరికాతో సహా ఆయా దేశాల్లో ప్రధాని మోడీ భారతీయ ప్రతిష్టకు వన్నె తీసుకుని అనుసరించి విధానాలు స్ఫూరిదాయకమని ప్రశంసించారు.

అనంతరం ప్రధానితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధంశాలపై ఆయన పోలవరం ప్రాజెక్ట్ తొలిదశ పూర్తికి కేంద్రం నుంచి 17,148 కోట్లు నిధుల మంజూరుకు అంగీకరించిన నేపథ్యంలో అత్యావరసర నిధులుగా రూ.12,911 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రధాని మోడీకి సిఎం జగన్ విజ్ఞప్తి చేసారు. డయాఫ్రం వాల్ నిర్మాణాపికి రూ.2020 కోట్లు నిదులు వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు. ఈ క్రమంలో లాంఛనప్రాయ మర్యాదల అనంతరం ప్రధాని మోడీతో సీఎం జగన్ భేటీ అయ్యారు. ఈ ≫2



ఎన్సీపి అధ్యక్షుడిగా

## శరద్ పవార్ తొలగింపు

**ముంబయి,జులై 5:** బాబాయిపై తిరుగుబాటు చేసి డిప్యూటి సిఎంగా పదవిని పొందిన ఎన్సీపీ రెబెల్ అజిత్‌పవార్‌తాజాగా ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడుగా శరద్‌పవార్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో ఈఅంశాన్ని స్పష్టంగా వివరిస్తూ పార్టీ గుర్తు, ఎన్నికల గుర్తు, పార్టీ జెండా, పార్టీపేరు తమదేననిచెపుతూ తమను ≫7

జగన్ ఆస్తుల వ్యవహారం

## విజయసాయికి సుప్రీం నోటీసులు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్ ఆస్తులు,ఆర్దిక లావాదేవీలు అంశానికి సంబంధించి కేసులో ఎంపి విజయసాయిరెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారి చేసింది. జగతి పబ్లి కేషన్స్, భారతీ సిమెంటు తదితరంశాలకు సంబంధించిన ఆస్తుల ఆర్దిక లావాదేవీలపై సిబిఐ కేసులు విచారణలో ఉన్నాయి. ఇవి అక్రమ పద్ధతుల్లో సంపాదించారనే అభియోగాలపై సిబిఐ కేసులు నమోదు చేసింది.

ఈ కేసుల్లో విజయ సాయిరెడ్డిపైన అభియోగాలు ఉన్నాయి. సిబిఐ కేసుల విచారణ తేలే వరకు ఈడీ కేసుల విచారణ ఆపాలంటూ గతంలో తెలంగాణా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఇడి) సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఇడి పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం సెప్టెంబరు 5వ తేదిలోగా సమాధానంచెప్పాలని ప్రతివాదులుగా ఉన్న విజయ సాయిరెడ్డి, భారతీ సిమెంట్, జగతి పబ్లికేషన్లకు నోటీసులు ఇచ్చింది. ≫2

వివేకా హత్య కేసు

## పిఎ కృష్ణారెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం కోర్టు

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో తనను బాధితుడిగా చూడాలన్న వివేకా పిఎ కృష్ణారెడ్డి పిటిషన్‌ను సుప్రీం కోర్టు బుధవారం నాడు డిస్మిస్ చేసింది. ఇదే సమయంలో దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని సవాల్ చేసే అధికారం తనకు వున్నట్లుగా కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కూ డా సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఇదే అంశమై బుధవారం ఉదయం సుప్రీం కోర్టులో జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. వివేకా హత్య కేసులో తాము జోక్యం చేసుకునేందుకు సిద్ధంగా లేమని పేర్కొన్న సుప్రీం కోర్టు, ఈ విషయంలో వాద ప్రతివాదనలు తెలంగాణ హైకోర్టు ముందు చెప్పుకోవాలని పేర్కొంది.

పోలవరం నిర్వాసితుల ఆర్తనాదాలు

## అర్యణ్యరోదనలేనా!

- ప్రభుత్వ రివర్స్ టెండరింగ్ ఓ డ్రామా
- నాలుగేళ్లుగా ఏ పనులూ జరగలేదు
- ప్రాజెక్టు నిర్మాణం పనులు ప్రశ్నార్థకమే
- మీడియాతో మాజీ మంత్రి దేవినేని



**అమరావతి, జులై5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే బహుళార్ధ సాధక ప్రాజెక్టు పోలవరం అని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ ప్రాజెక్టు 980 మెగావాట్ల విద్యుత్ అందించే గొప్ప ప్రాజెక్టు అన్నారు. అలాంటి పోలవరంను టిడిపి ప్రభుత్వం సమర్ధవంతంగా నిర్మిస్తే, జగన్‌రెడ్డి రాకతో దాని నిర్మాణం కలగానే మిగిలే పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు.. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో దేవినేని మీడియాతో మాట్లాడారు. దివంగత రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నపుడు పోలవరం ప్రాజెక్టునిర్వాసితులకు అందాల్సి న సాయాన్ని అప్పటి కాంగ్రెస్ దళారులు తినేశారని అన్నారు. చంద్రబాబు 2014లో సిఎం అయ్యాక ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలన్న దృఢ సంకల్పంతో తెలంగాణ పరిధిలోని 7 ముంపు మండలాలను ఎపిలో కలపాలని కేంద్రాన్ని కోరి, పట్టుబట్టి సాధించారని అన్నారు. అదే సమయంలో గత ప్రభుత్వాలు ఆ ఏడు గ్రామాల్లోని నిర్వాసితులకు చేసిన అన్యాయాన్ని ఆయన చక్కదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు.

ప్రాజెక్టు పరిధిలోని ఒక్క నిర్వాసిత కుటుంబం రోడ్డునపడకుండా సకాలంలో పరిహారం అందించి వారికి అధునాతన హంగులతో ఇళ్ల నిర్మించారని తెలిపారు. పరిహారం కింద రూ.1150 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమఅయ్యేలా చూశారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో 1440 మీటర్ల వరకు డయాఫ్రమ్ వాల్ నిర్మాణం జరిగిందన్నారు. గోదావరి గర్భంలోకి వెళ్లి అక్కడున్న కొండరాయిపై నిర్మాణం చేపట్టి, రికార్డుస్థాయిలో రూ.450 కోట్లతో జర్మనీకి చెందిన బావర్, ఎల్అండ్‌టి సంస్థలు డయాఫ్రమ్‌వాల్‌ను నిర్మించాయని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయ్యాక తొలిసారి పోలవరంపై సమీక్ష చేసినపుడు ఆర్అండ్‌బికి సంబంధించి నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, డయాఫ్రమ్‌వాల్ నిర్మాణం పూర్తయిందని, ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ పనులు మొదలు పెడతామని అధికారులు చెప్పారని అన్నారు.

ఆర్ అండ్ బి పరిహారం ఇచ్చి నిర్వాసితులకు న్యాయం చేస్తే,. సాంకేతిక కారణాల వల్ల అప్పర్ కాపర్ డ్యామ్‌లోని గ్యాప్స్‌ను పూర్తిచేస్తామని, లోయర్ కాపర్ డ్యామ్ ఎత్తు పెంచుతామని, తర్వాత ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు జరుగుతాయని అధికారులు క్లియర్‌గా చెప్పారని గుర్తుచేశారు. నాడు అధికారులు చెప్పినదానికి తలూపిన జగన్‌రెడ్డి, తాడేపల్లి వచ్చి పనులు చేస్తున్న సంస్థలను తొలగిస్తున్నట్లు ప్రకటించారన్నారు. సిఎం నిర్ణయాన్ని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఎ) తీవ్రంగా ఖండించిందన్న విషయం ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. కేంద్రానికి లేఖ కూడా రాసిందన్నారు. కాగా రివర్స్ టెండరింగ్ చేస్తే పోలవరం నిర్మాణంలో వచ్చే ఇబ్బందులకు గతంలో పనిచేసిన సంస్థలు సమాధానం చెబుతాయా? కొత్తగావచ్చిన సంస్థలు సమాధానం చెబు ≫7



## కొత్త రంగాలపై ఐటి పంజా

### పన్ను ఎగవేతదారుల భరతం పట్టేందుకు చర్యలు

ఐవిఎఫ్ కేంద్రాలపై ఫోకస్

ఎన్ఆర్ఐ కోటా వైద్య సీట్లు, చెయిన్ స్టోర్లపైనా దృష్టి

వ్యాపారంగా మారిన మెడికల్ సీట్లు

కోట్లలో పన్ను ఎగవేస్తున్న మరికొన్ని రంగాలపైనా నిఘా

**న్యూఢిల్లీ, జులై 5:** దేశంలో ఇప్పటివరకూ పన్నుల ఎగవేతపై కేవలం కార్పొరేట్, వ్యాపార వర్గాలు, చలనచిత్ర నిర్మాతలు, పంపిణీ సంస్థలకే పరిమితంఅయిన ఐటిసోదాలు దాడులు ఇకపై విభిన్న రంగాలకు విస్తరించాయి. పన్ను చెల్లింపులపరిధిని మరింత విస్తృతంచేసేందుకు వీలుగా కొత్తకొత్త రంగాలపై దృష్టిసారించింది. తాజాగా దేశంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఐవిఎఫ్ సెంటర్లపైనే ఫోకస్ పెంచింది. కృత్రిమ గర్భధారణ చికిత్స కేంద్రాల్లో ఐవిఎఫ్‌పేరిట లక్షల్లో గుంజుతున్న సంగతి తెలిసిందే. ఐవిఎఫ్ క్లినిక్‌లతోపాటు డిజైనర్ దుస్తుల మల్టీస్టోర్లు, చెయిన్ స్టోర్లుపైనా దృష్టి పెట్టింది. ఇక వైద్యకళాశాలల్లో ఎన్ఆర్ఐకోటా వైద్య విద్య సీట్లు కోట్లరూపాయలకు అమ్ముడవుతున్నాయి. ఎన్ఆర్ఐకోటా పిజి సీట్లకయితే ముందు ఏడాదినుంచే అడ్వాన్సు రిజర్వేషన్లలో పోతుంటాయి. 2023-24లో పన్ను పరిధిని మరింత పెంచేందుకువీలుగా ఆదాయపు పన్నుశాఖ ఈ రంగాలపై సోదాలునిర్వహించేందుకు కసరత్తులు మ్మరంచేసింది. వీరంతా కోట్లల్లోనే పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు అంచనా.

చిన్న చిన్న క్లినిక్కుల తరహాలో ఇపుడు నగరానికి వెళ్లినా పదుల సంఖ్యలో కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. ఐవిఎఫ్, ఐసియుఐ ఇతర విధానాల్లో మా సక్సెస్‌రేటు 90శాతం పైనే అంటూ వివిధరూపాల్లో ఇస్తున్న వ్యాపార ప్రకటనలకు పిల్లలులేని దంపతులు ఆకర్షితులవుతున్నారు. సంపన్నులయితే ఎంతైనా చెల్లించుకోగలుగుతారు. ఇపుడు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు కూడా అనివార్యంగా ఈ వ్యవస్థను ఎంచుకుంటుండటంతో కోట్లల్లోనే ఈ వ్యాపారం జరుగుతోంది. దేశవ్యాప్తంగా చూస్తే మెట్రోనగరాలు, మహానగరాలు, మధ్యస్థాయి పట్టణాలకుకూడా ఈ ఐవిఎఫ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చాయి. దేశం మొత్తంగాచూస్తే లక్షల్లోనే వీటి సంఖ్య ఉంది. ఇవేమీ వీలుకానిపక్షంలో అద్దెగర్భం పద్ధతి కూడా ఉందంటూ యువ దంపతులను ప్రోత్సహిస్తున్నారు. వీటి చెల్లింపులు కనిష్టంగా ≫2



బుధవారం నెల్లూరుజిల్లా కోవూరు మండలంలో యువగళం పాదయాత్రలో పాల్గొన్న లోకేష్

## రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్

### పాదయాత్రలో లోకేష్

**కోవూరు(నెల్లూరు), జూలై 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని , పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు 20 లక్షల మేర ఉద్యోగాలు కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు మండలం సాలు చింతల సెంటర్‌లోని యువగళం పాతయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ఇష్టారీతి హక్కులతో ప్రజలపై పెనుభారం పడిందన్నారు. రాష్ట్రం ఎటువైపు పోతుందనే ఆందోళన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కులాల వారీగా, మతాల వారీగా ప్రజలను ఈ ముఖ్యమంత్రి విడదీశారని, ఐదుగురు కూడా కూర్చుని మాట్లాడే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈపాలనలో చివరకు న్యాయవాదులు కూడా రక్షణ చట్టం అడుగుతున్నారని పేర్కొన్నారు. గతంలో తమ పాలనలో 40 వేల పరిశ్రమలతో 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, అసెంబ్లీ సాక్షిగా దివంగత పరిశ్రమల శాఖ మంత్రి గౌతమ్‌రెడ్డి చెప్పారన్నారు. కియా పరిశ్రమ తెచ్చి 25వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చేసే అప్పులు ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. అగ్ర రాజ్యాల్లో సైతం సంక్షేమ పథకాలు ≫2

## ప్రధాని మోడీ రేపటినుంచి 4 రాష్ట్రాల పర్యటన

### ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి శంఖారావం

**న్యూఢిల్లీ,జులై 5:** ప్రధాని నరేంద్రమోడీ ఈ వారంలో నాలుగు రాష్ట్రాల్లో సుడిగాలిపర్యటన చేయనున్నారు. ఛత్తీస్‌ఘర్, ఉత్తరప్రదేశ్‌లలో జులై ఏడున పర్యటిస్తారు. తెలంగాణ, రాజస్థాన్‌లలో మరుసటిరోజే పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ప్రధాని పర్యటనతోనే ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించినట్లవుతుందని పార్టీ నేతలు అంచనా. పలుప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు కూడాచేస్తారు. సుమారు 50వేల కోట్లవిలువైన ప్రాజెక్టుల ఆవిష్కరణలు ఉంటాయని పిఎంఒ వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలుకూడా ఈ ఏడాదే ఎన్నికలకు వెళ్లనున్నాయి. ఛత్తీస్‌ఘర్‌లోని రాయ్‌పూర్‌లో ఉదయం అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. ఐదునేషనల్ హైవే ప్రాజెక్టులు సుమారు 6400 కోట్లవిలువైన వాటికి శంకుస్థాపనచేస్తారు. నాలుగుల్లే రహదారి రాయ్‌పూర్, కోడేబాద్ సెక్షన్‌లోను, జబల్‌పూర్, జగ్‌దల్‌పూర్ హైవేకు అనుసంధానంగా 53 కిలోమీటర్ల నాలుగులేన్ల రహదారి బిలాస్‌పూర్, పత్రాపలి భాగాల్లో ఎన్‌హెచ్130పై రహదారులు నిర్మిస్తున్నారు. ఇకారులేన్ల గ్రీన్‌ఫీల్డ్ రాయ్‌పూర్, విశాఖపట్టణం కారిడార్‌సెక్షన్‌కు కూడా భూమిపూజ చేస్తారు. 103 కిలోమీటర్ల పొడవాటి రాయ్‌పూర్ ఖరియార్ రోడ్‌రైల్‌లైన్‌ను జాతికి అంకితంచేస్తారు. 17 కిలోమీటర్ల కొత్త రైల్వేలైన్‌ను కూడా ప్రారంభించనున్నారు. కియోటి అంతాఘర్‌మధ్య ఈ లైన్ నిర్మించారు. ఐఒసికి సంబంధించిన బాట్లింగ్ యూనిట్‌ను కూడా ప్రారంభిస్తారు.

కోర్బా ప్రాంతంలో ఈప్రాజెక్టును ప్రారంబించనున్నారు. అలాగే ఆయుష్మాన్‌భారత్‌కింద 75 లక్షల కార్డులు కూడా అందచేస్తారు. ఆతర్వాత అక్కడి నుంచి యుపిలోని గోరక్‌పూర్‌లో పర్యటిస్తారు. గీతాప్రెస్ శతజయంత్సువాల్లో పాల్గొంటారు. గోరక్‌పూర్‌నుంచి వందేభారత్‌ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రారంభిస్తారు. గీతాప్రెస్ కార్యక్రమంలోనే చిత్రమయ శివపురాణ గ్రంధాన్ని విడుదలచేస్తారు. అక్కడే లీలాచిత్ర మందిరం కూడా సందర్శిస్తారు. గోరక్‌పూర్ రైల్వే స్టేషన్‌నుంచే లక్నో, జోధ్‌పూర్ అహ్మదాబాద్‌రూట్లలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభిస్తారు. గోరఖ్‌పూర్‌లో మోడీ రైల్వేస్టేషన్ అభివృద్ధి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఐదు గంటలకు వారణాశి చేరుకుని అక్కడ బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడే అభివృద్ధిపనులకు శంకుస్థాపనచేస్తారు. 12,100 కోట్లవిలువైన ప్రాజెక్టులకు భూమిపూజచేస్తారని తేలింది. పండిట్‌దీన్‌దయాల్ ఉపాధ్యాయ జంక్షన్ సోన్‌నగర్ రైల్వేలైన్‌ను ≫7

హోం మంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ 2లో



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం జగన్

# కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి ఇంకా పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం జగన్ విజ్ఞప్తి చేసారు. బుధవారం తన ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం జగన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు. ఆమెతో సుమారు గంట పాటు పలు అంశాలు చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు కేటాయించాలని కోరారు. కీలకంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఇందుకు కేంద్రం నుంచి నిధులను ఇచ్చి సహకరించాలని కోరారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి నిధులను సద్వినియోగం చేస్తుందన్నారు. రాష్ట్రం ఈ విద్యా సంవత్సరం నుంచి అయిదు వైద్య కళాశాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం నుంచి అవసరమైన నిధుల విషయంలో సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరో మూడు వైద్యకళాశాలల నిర్మాణం పూర్తయినందున వాటిలో తరగతుల ప్రారంభానికి సహకరించాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఇవి అందుబాటులోకి వచ్చేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయరంగంలో, పారిశ్రామిక రంగాల్లో ముందడుగులు వేస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను గ్లోబల్ ఏడ్యుకేషన్ దిశలో తీర్చి దిద్దుతున్నామన్నారు. ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. నిర్మలా సీతారామన్‌ను సిఎం జగన్ ఎపి ప్రభుత్వం తరపున సముచిత రీతిన సత్కరించారు. మిఠాయిలు. జ్ఞాపికను అందించారు.

# పోలవరం నిధులివ్వండి

>> సందర్భంగా విజ్ఞాపన పత్రంలోని పలు అంశాలతో సహా పలు విషయాలను ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చారు సీఎం జగన్, పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతొందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి ఖర్చు చేసిన నిధులు భారీగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని కోరారు.. పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నానన్నారు. మంచి నీటి సరఫరా అంశాన్ని కుడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. ఆలస్యం అవుతున్న కొద్ది ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నానన్నారు. రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది ఏళ్లు కావొస్తొందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి నేరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. తెలంగాణా డిస్కంల నుంచి ఎపి జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయన్నారు. 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు. వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు. జాతీయ ఆహర భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతుబద్దత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీని వల్ల పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తొందన్నారు. దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేన్నారు. నీతి ఆయోగ్ కుడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వినియోగించని కోటాను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సిఎంజగన్ ప్రధాని నరేంద్రమోడీని కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. ఈ హామీని అమలు చేయడం వలన రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రానికి గ్రాంట్లు, పన్ను రాయితీలు లభిస్తాయన్నారు. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు రావడమే కాకుండా, సేవారంగం విస్తరిస్తుందన్నారు. స్వయం శక్తి దిశగా రాష్ట్రం అడుగులు వేసేందుకు తొడ్పాడుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేసామన్నారు. ప్రతి జిల్లాకు సుమారు 18లక్షల మంది జనభా ఉన్నారు. కొత్తగా కేంద్రం అనుమతి మంజూరు చేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత్తంగా 14 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు.

జిల్లాకు ఒక్కటి తగ్గకుండా మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నానన్నారు. ఈ కాలేజీలకు సంబంధించి కేంద్రం తగిన విధంగా సహాయపడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఏపీ పునర్విభజనచట్టంలో కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. ఈ ప్లాంట్ నిలదొక్కుకోవాలంటే ఖనిజ కొరత లేకుండా ఏపీ ఎన్ఎండిసీకి గనులు కేటాయించాలని సీఎం జగన్ ప్రధానికి విజ్ఞప్తి చేసారు ఏపీ తెలంగాణా రాష్ట్రాలకు సంబంధించిన చాలా ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. వీటిపై వెంటనే దృష్టి సారించమని కోరుతున్నామన్నారు. గతంలో ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్ర ఆర్థిక కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీ ఇప్పటికే పలు ధపాలుగా చర్చల జరిపి కొంత పురోగతి సాధించిందన్నారు. కీలక అంశాలన్ని ఇంకా పెండింగులోనే ఉన్నాయన్న విషయాన్ని ప్రధాని దృష్టికి సీఎం జగన్ తీసుకుని వచ్చారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్ల రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఈ నిధులను వెంటనే విడుదలచేయాల్సిందిగా, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నానన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడిందన్న కారణంతో ఇప్పుడు రాష్ట్ర రుణాల పరిమితులపై ఆంక్షలు విధించారు. ఈ ప్రభుత్వం తప్పులేక పోయినప్పటికి నిబంధనల ప్రకారం ఇచ్చిన రుణపరిమితినికుడా తగ్గించారు. 2021-22లో రూ.42,471 కోట్ల రుణపరిమితి కల్పించింది. తదుపరి కాలంలో రూ.17,923 కోట్లు తగ్గించారు. కోవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో జోక్యం చేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు,. దాదాపు గంటన్నర పాటు సిఎం జగన్, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మధ్య భేటీ జరిగింది.




కియా మోటార్స్ ప్రతినిధులను సత్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్

# మంత్రి అమర్నాథ్‌ను కలిసిన కియా మోటార్స్ ప్రతినిధులు

**విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను కియా మోటార్స్ ప్రతినిధులు గురువారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో కలుసుకున్నారు. కియా మెటార్స్ కంపెనీ గడిచిన నాలుగు సంవత్సరాలలో 10లక్షల కార్ల ఉత్పత్తిని పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈనెల 13వ తేదీన అనంతపురంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి అమర్నాథ్‌ను ఆహ్వానించారు కియా మోటర్స్ డాంగ్ లీ తదితరులు మంత్రి అమర్నాథ్‌తో మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో తమ కంపెనీ ఎదుగుదలకు ప్రభుత్వం ఇచ్చిన సహాయ సహకారాలు కృతజ్ఞతలు తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సహకారంతో భారతదేశంలో కియా కంపెనీ ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకుందని చెప్పారు.

13వ తేదీ జరిగే కార్యక్రమంలో కంపెనీ తయారు చేసిన 10లక్షల కారు విడుదల మంత్రి అమర్నాధ్ డాంగ్ లీ కోరారు.

# ఐటి పంజా

>> 30 లక్షలవరకూ ఉంటుందన్న అంచనాలు న్నాయి. వీటన్నింటి గణాంకాలు సేకరించిన ఆదాయపు పన్నుశాఖ ఇపుడు ఈ రంగాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వాటి ఆదాయపు పన్ను రిటర్నులను పరిశీలించి తద్వారా వాటికి నోటీసులు జారీచేయాలన్న నిర్ణయానికి వచ్చింది. అలాగే డిజైనర్ బ్రాండ్ దుస్తులవ్యాపారం కూడా వందల కోట్లలో ఉంది. ప్రభుత్వ కల్పించే ప్రోత్సాహకాలు అందుకుంటున్న ఈ వ్యాపార వేత్తలు పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు కచ్చితమైన నిర్ధారణకు వచ్చిన ఐటిశాఖ వీటిపైనా సోదాలకు ఉపక్రమిస్తోంది. ఇక వైద్యవిద్య అంటేనే కోట్లరూపాయల్లో ఖర్చు. అందులోనూ పిజి సీట్ల వ్యాపారం సంగతి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలే ఈ సీట్లను వాణిజ్యక్రమంచేయడంలో పాలుపంచుకుంటున్నాయి. నిర్వహణ, మౌలిక వనరుల పెంపుకోసమే అభివృద్ధినిధులు రూపంలో తీసుకుంటున్నట్లు మేనేజ్‌మెంట్లు చెపుతున్నాయి.

# సుప్రీం నోటీసులు

>> ఈ కేసు పూర్తి స్థాయి విచారణ ద్విసభ్య ధర్మాసనంతో చేపట్టాలో, త్రిసభ్య ధర్మాసనం చేపట్టాలో అదే రోజు నిర్ణయిస్తామని సుప్రీం కోర్టు వెల్లడించింది.

సిబిఐ, ఇడి కేసుల విచారణ సమాం తరంగా కొన సాగించవచ్చునని గతంలో హైదారా బాద్‌లని సిబిఐ కోర్టు తీర్పును ఇచ్చింది. దీనిపై 2021లో తెలంగాణా హైకోర్టు సిబిఐ చార్జీషీట్లు తీర్పు వెల్లడై తరు వాతనే ఇడి కేసులు విచారణ చేపట్టాలని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుకు వ్యతిరేకంగా ఇడి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఆ న్యాయ స్థానం కేసును విచారిస్తుంది.

## వారం - వర్జ్యం

**6-7-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
తదియ ఉ.10-29; శ్రవణం ఉ.07-11
తదుపరి ధనిష్ట తె.05-30
వర్జ్యం ఉ.10-54 ల 12-23
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం జగన్

# కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

**విజయవాడ, జులై5, ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ అయ్యారు. ఈ రోజు విజయవాడ నుంచి ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. అక్కడి విమానా శ్రయంలో సిఎం జగన్‌కు ఎంపీలు విజయసాయిరెడ్డి, మిధున్‌రెడ్డి స్వాగతం పలికారు. తరువాత ఆయన జనపథ్-1లోని తన నివాసగృహం చేరుకున్నారు. కొద్ది సేపు అందుబాటులో ఉన్న పార్టీ ఎంపీలతో సమావేశమయ్యారు. తరువాత కేంద్రమంత్రి అమిత్‌షా ఇంటికి చేరుకున్నారు. ఆయనతో 45 నిమిషాలు పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంలో ఇరువురి మధ్య రాష్ట్ర విభజనరశాలతో పాటు కీలక విషయాలపై బేటీ జరిగింది. అందిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో దిశ చట్టం అమలుకు అనుగుణంగా అవసరమైన చర్యలకు కేంద్ర సహకారం ఇవ్వాలని సిఎం జగన్ అమిత్‌షాను అడిగారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు, సంబందిత ప్రతిపాదనలను ఇప్పటికి కేంద్ర అంతరంగిక మంత్రిత్వశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని సీఎం జగన్ కేంద్రమంత్రి అమిత్‌షాకు తెలిపారు. బిల్లు త్వరగా ఆమోదించాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడుల నియంత్రించేందుకు నిర్దేశించిన చట్టానికి కేంద్రం అమలుకు అనుమతినిస్తే ఇటువంటి కేసులను నియంత్రించడం సులభతరం అవుతుందని సిఎం జగన్ అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం. ఈ అంశంతో పాటు రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, కేంద్రం నుంచి తమ ప్రభుత్వానికి ఆయా పథకాల విషయంలో కేంద్ర సహకారాన్ని కోరినట్లు సమాచారం. అమిత్‌షా, జగన్‌ల భేటీ సౌహార్ద్రవతావరణంలో జరిగినట్లు సమాచారం.

# బ్రాండ్ అంబాసిడర్

>> ఉన్నాయని, ఎకానమిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేవలం ధరలు పెరగడం వలనే పెట్టుబడిలు పెరిగి చేపలు, రొయ్యల సాగులో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఆక్వా రైతులకు విద్యుత్ తక్కువ ధరకే అందించామని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. ఆక్వా ఏపీకి అవసరమని, పక్క రాష్ట్రాల్లో వరి సాగు చేస్తున్నారని, మనం కూడా వరి సాగు చేస్తే కుదరదన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో సొసైటీల ద్వారా రుణాలు అందించేవారమని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. నెల్లూరు జిల్లాలో టిడినికి మంచి ఆదరణ ఉందని, మంగళవారం 8 కిలోమీటర్లు నడిచేందుకు 7 గంటలు పట్టిందన్నారు. మహిళలు పెద్దఎత్తున బయటకు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారన్నారు. జర్నలిస్టులకు సంక్షేమ నిధి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ప్రత్యేక చట్టం గురించి పార్టీ ప్రజలతో మాట్లాడి నిర్ణయం ప్రకటిస్తామన్నారు. ఈ ముఖ్యమంత్రిలా ఊరికో హామీ నేను ఇవ్వను.. రక్షణ చట్టంపై స్టడీ చేయడం జరుగుతుందన్నారు. 2012 నుంచి నన్ను.. నా శ్రీమతి బ్రాహ్మణిని ట్రోల్ చేస్తున్నారని, వ్యక్తిగతంగా వెళ్తే బయపడతారనేది వైఎస్సార్సీ విధానం అన్నారు. కేవలం బకాయిల కారణంగానే ఆరోగ్యశ్రీ పనిచేయడం లేదన్నారు. మిగులు విద్యుత్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండాలనేది చంద్రబాబు ఆలోచన అని, ఈ ప్రభుత్వం వచ్చాక 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. చివరకు స్మార్ట్ మీటర్ల కొనుగోలులోనూ ఈ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉండాలి. ప్రస్తుతం రాష్ట్రంలో అధిక ఛార్జీల వలన ఆశించిన మేర పరిశ్రమలు రావడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా కుప్పంలో రెండు ఎకరాల భూమిని కొన్నామని, ఉద్యోగాల కోసమే పరిశ్రమలకు విలువైన భూములు ఇచ్చాం తప్ప ఈ ముఖ్యమంత్రిలా మా ఆస్తులు పెంచుకోలేదన్నారు. నేను తీసుకున్న నిర్ణయాలు తప్పుగా ఉంటే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలు.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికంగా ఉంటుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**కర్కాటకం:** శుభ కార్యాల్లో పాల్గొం టారు. మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** కొత్త విషయాలు తెలుసుకుం టారు. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కన్య:** మనోధైర్యంతో సమస్యలు ఎదుర్కొం టారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం. విద్యార్థులకు శ్రమ అధికం.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. స్వల్ప ధన నష్టం. వ్యాపారులకు పోటీ అధికం.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి తృప్తినిస్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**మకరం:** విదేశీ వస్తువులు కొనుగోలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలు.

**కుంభం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఖర్చులు అధికం.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కుంటారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:05/07/23

| DAY - SINGAM SERIES Dr No:194 | DAY - KUIL SERIES Dr No:194 |
|---|---|
| 1st Prize Rs.100000/- 489869 | 1st Prize Rs.100000/- 287350 |
| 2nd Prize Rs.7000/- 95115 | 2nd Prize Rs.7000/- 90685 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05701 18049 20373 26414 47096 | 10167 17079 24563 34750 40085 |
| 50082 51028 57674 76501 94474 | 48580 63532 65318 71823 99959 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0167 0413 2266 3564 6117 6660 6899 | 0115 1321 2173 3726 4870 5019 6825 |
| 7537 8077 8093 | 6931 7117 9605 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0153 0686 1395 1764 2684 3809 4046 | 1505 3428 3510 4592 5454 6073 6269 |
| 6207 6771 8023 | 7610 7619 8938 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1623 2651 4835 6394 7838 9174 | 0023 1174 2743 4159 5967 7268 8820 |
| 0169 1728 2668 4881 6484 7865 9251 | 0049 1518 2828 4198 5980 7468 8884 |
| 0331 1799 2891 4958 6504 7899 9268 | 0091 1532 3034 4419 6162 7543 9158 |
| 0344 1929 2921 5126 6664 7925 9295 | 0140 1585 3048 4444 6262 7625 9209 |
| 0393 1942 3605 5290 6950 8192 9377 | 0296 1726 3073 4652 6393 7655 9226 |
| 0516 2036 3909 5325 7098 8419 9533 | 0401 1884 3171 4909 6411 7856 9297 |
| 0597 2064 4238 5410 7122 8656 9650 | 0413 1960 3229 5049 6420 7920 9585 |
| 0684 2157 4296 5642 7129 8710 9656 | 0447 1964 3339 5126 6442 8131 9636 |
| 0970 2165 4328 5739 7250 8817 9705 | 0486 1977 3347 5194 6635 8383 9754 |
| 1007 2239 4362 5855 7283 8836 9828 | 0583 1990 3404 5466 6650 8427 9762 |
| 1056 2263 4570 5932 7546 8924 | 0602 2098 3423 5536 6679 8499 |
| 1246 2428 4572 5694 7547 8963 | 0781 2448 3472 5635 6700 8508 |
| 1275 2543 4626 6269 7652 8988 | 0856 2596 3561 5725 6874 8604 |
| 1550 2621 4638 6321 7662 8999 | 0972 2719 3676 5828 7070 8654 |
| 1607 2645 4729 6362 7687 9027 | 1074 2734 4158 5870 7176 8656 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:05/07/23

| DAY - ROSA SERIES Dr No:194 | DAY - DEAR SERIES Dr No:194 |
|---|---|
| 1st Prize Rs.100000/- 592947 | 1st Prize Rs.100000/- 617385 |
| 2nd Prize Rs.7000/- 72821 | 2nd Prize Rs.7000/- 10754 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11370 16274 23150 33530 47872 | 10813 15192 17927 22278 41822 |
| 72670 80366 90453 98646 99297 | 57745 77438 84103 91262 99970 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0910 1359 1405 1617 2678 2759 3262 | 0200 0864 4891 5619 5971 6246 6616 |
| 3297 7597 9043 | 8662 9492 9847 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0437 0660 2013 2863 4092 4952 6992 | 0028 0074 1144 4954 5339 6923 8747 |
| 8700 9176 9972 | 8781 9198 9551 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1237 2681 4240 5508 7358 8685 | 0027 1457 3138 4588 6350 7688 9152 |
| 0163 1437 2731 4322 5726 7443 8909 | 0134 1577 3241 4834 6391 7766 9169 |
| 0223 1613 2897 4331 5743 7516 8942 | 0211 1581 3243 4903 6661 7956 9254 |
| 0478 1762 2925 4364 5843 7663 8959 | 0283 1613 3249 4961 6708 7971 9416 |
| 0514 1983 3072 4630 5992 7667 9010 | 0284 1661 3291 4976 6733 8615 9455 |
| 0548 2033 3108 4704 6063 7677 9033 | 0327 1857 3359 4994 6858 8657 9457 |
| 0694 2073 3148 4777 6118 7841 9039 | 0665 2044 3400 4996 6912 8660 9506 |
| 0819 2099 3290 4838 6326 8138 9193 | 0765 2083 3425 5109 6963 8685 9671 |
| 0837 2277 3306 4949 6436 8214 9265 | 0803 2086 3450 5241 7114 8786 9684 |
| 0905 2280 3735 5010 6452 8320 9952 | 0825 2162 3818 5501 7240 8811 9912 |
| 0913 2532 3739 5229 6485 8321 | 0872 2334 4005 5930 7328 8814 |
| 0958 2556 3955 5255 6525 8344 | 0943 2337 4053 5995 7434 8829 |
| 1153 2567 3964 5377 6727 8473 | 0947 2521 4201 6091 7561 8854 |
| 1155 2647 4035 5455 6818 8474 | 1205 2605 4343 6272 7603 8927 |
| 1218 2673 4214 5464 6854 8518 | 1260 2899 4479 6287 7677 9026 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:05/07/23

| DAY - THANGAM SERIES Dr No:194 | DAY - VAIRAM SERIES Dr No:53 |
|---|---|
| 1st Prize Rs.100000/- 215803 | 1st Prize Rs.50000/- 964972 |
| 2nd Prize Rs.7000/- 49521 | 2nd Prize Rs.7000/- 92836 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09419 12841 14772 18633 38617 | 36561 40793 51243 53618 71714 |
| 38656 45120 75888 85286 94214 | 82283 89722 95412 97125 99415 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0076 0724 0871 0924 2453 3454 4741 | 0216 1525 2029 2806 2860 4707 5352 |
| 5669 6736 9170 | 6562 7902 8656 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0196 2033 2355 2364 2493 2850 3956 | 0963 3457 3470 4835 5529 7092 7280 |
| 4451 9092 9594 | 8916 8978 9134 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1858 3234 4992 6374 8308 9292 | 0075 1139 2863 4915 6347 7455 9127 |
| 0114 2102 3236 5007 6404 8343 9323 | 0150 1278 3017 4933 6402 7543 9220 |
| 0143 2185 3276 5264 6876 8386 9325 | 0228 1508 3113 4955 6456 7655 9223 |
| 0459 2227 3280 5464 6886 8430 9371 | 0266 1603 3185 5045 6550 7655 9253 |
| 0494 2278 3529 5474 7092 8500 9447 | 0359 1668 3375 5370 6591 7688 9510 |
| 0673 2360 3777 5599 7181 8545 9480 | 0381 1858 3467 5674 6595 7749 9530 |
| 1029 2458 3782 5629 7210 8675 9561 | 0469 1917 3583 5727 6658 7806 9785 |
| 1048 2462 3926 5717 7305 8694 9843 | 0526 1973 3774 5741 6741 7961 9821 |
| 1129 2511 3929 5720 7332 8746 9954 | 0543 2065 3816 5822 6819 8117 9871 |
| 1256 2562 4016 5737 7399 9005 9995 | 0578 2106 3833 5830 6924 8169 9952 |
| 1270 2606 4116 5845 7578 9028 | 0597 2152 4115 5867 7038 8444 |
| 1478 2892 4483 6121 7885 9033 | 0665 2359 4167 6036 7064 8670 |
| 1736 2930 4689 6130 8119 9175 | 0798 2405 4294 6138 7190 8674 |
| 1758 3188 4803 6255 8147 9218 | 0927 2682 4728 6318 7206 8798 |
| 1817 3215 4966 6314 8235 9256 | 1058 2824 4840 6345 7446 8813 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:05/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:194 | DAY - MANI SERIES Dr No:53 |
|---|---|
| 1st Prize Rs.50000/- 514955 | 1st Prize Rs.50000/- 983574 |
| 2nd Prize Rs.7000/- 27466 | 2nd Prize Rs.7000/- 56247 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00226 29867 32351 33007 42742 | 12979 16796 35594 39131 48259 |
| 47024 51613 51924 78784 98132 | 49334 69107 72843 84525 90492 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1396 2027 2324 2535 3291 5955 6010 | 0740 1912 2582 5992 6015 6101 7027 |
| 6448 7960 8628 | 8271 8332 8950 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1354 1466 2496 3411 4554 5387 6712 | 2200 2258 4076 5045 8384 8471 8893 |
| 7911 8546 8688 | 9257 9311 9975 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1851 3270 4719 5829 7223 8456 | 0174 1609 3308 5252 6419 7661 9065 |
| 0190 1917 3522 4722 5863 7311 8862 | 0198 1724 3338 5399 6564 7748 9132 |
| 0352 1920 3688 4751 5866 7376 8940 | 0268 1798 3351 5448 6589 7820 9175 |
| 0480 2110 3728 4940 5962 7411 9006 | 0351 2147 3362 5526 6667 7829 9219 |
| 0912 2148 3996 5045 6383 7458 9302 | 0377 2252 3684 5778 6745 7863 9402 |
| 1100 2262 4053 5046 6409 7624 9359 | 0520 2259 3800 5804 6978 8118 9468 |
| 1129 2300 4184 5101 6443 7647 9659 | 0526 2319 4086 5816 7059 8200 9502 |
| 1146 2611 4193 5104 6474 7669 9780 | 0710 2597 4400 5929 7105 8438 9850 |
| 1332 2679 4204 5116 6547 7768 9812 | 0713 2621 4599 5970 7378 8482 9881 |
| 1385 2757 4350 5124 6797 7914 9917 | 0905 2636 4650 6051 7409 8508 9988 |
| 1601 2889 4423 5140 6850 8050 | 0924 2904 4711 6137 7427 8649 |
| 1632 2920 4469 5186 6920 8125 | 1038 3033 4898 6251 7485 8662 |
| 1786 2921 4513 5254 7035 8170 | 1082 3099 4951 6332 7496 8699 |
| 1817 2981 4582 5534 7073 8192 | 1447 3202 5079 6339 7498 8851 |
| 1829 3254 4659 5638 7126 8434 | 1564 3266 5235 6349 7615 8964 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:05/07/23

| DAY - KUMARAN SERIES Dr No:194 | DAY - VISHNU SERIES Dr No:194 |
|---|---|
| 1st Prize Rs.50000/- 946813 | 1st Prize Rs.50000/- 748504 |
| 2nd Prize Rs.7000/- 32285 | 2nd Prize Rs.7000/- 57357 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05175 13552 28373 42542 45262 | 17297 21411 23012 24970 62105 |
| 62007 64368 68140 76650 88944 | 71678 72260 77276 82385 97076 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0113 1200 1526 2504 2772 4604 6195 | 0666 1445 2439 4520 5202 6147 7301 |
| 6336 7793 8002 | 7518 8265 8273 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0597 2158 2283 4258 4323 5105 5338 | 0965 3515 4648 4752 5734 6256 6597 |
| 5359 5896 8626 | 7350 7685 9550 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1498 3524 5535 7071 8692 9455 | 0033 1738 3185 4346 6358 7543 9265 |
| 0112 1594 3564 5544 7174 8839 9500 | 0047 1907 3343 4406 6372 7591 9368 |
| 0477 1663 3584 5679 7262 8874 9511 | 0092 1987 3437 4454 6482 7624 9397 |
| 0512 1728 3632 5831 7276 8896 9639 | 0096 2018 3511 4488 6591 8007 9398 |
| 0604 2057 3673 5956 7319 8898 9678 | 0103 2024 3656 4678 6924 8164 9468 |
| 0764 2076 3694 6035 7475 8934 9679 | 0241 2074 3734 4896 7034 8279 9561 |
| 0815 2143 3719 6219 7647 9132 9691 | 0409 2085 3774 5226 7053 8366 9617 |
| 0848 2215 3781 6246 7739 9175 9697 | 0931 2489 3790 5277 7065 8472 9717 |
| 1012 2335 4019 6318 7848 9192 9880 | 1076 2490 3799 5456 7093 8595 9738 |
| 1016 2645 4062 6368 8041 9200 9910 | 1095 2551 3817 5522 7208 8678 9998 |
| 1088 3117 4153 6404 8059 9273 | 1107 2854 4007 5609 7306 8839 |
| 1160 3181 4533 6449 8099 9337 | 1448 2864 4032 5933 7373 8951 |
| 1329 3182 4973 6729 8413 9410 | 1524 2928 4069 5995 7394 8966 |
| 1337 3372 5152 6744 8459 9414 | 1702 2940 4108 6095 7410 9108 |
| 1435 3478 5529 6993 8649 9436 | 1703 3083 4146 6210 7536 9165 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:05/07/23

| SWARNALAXMI SERIES Dr No:194 | DAY - LION SERIES Dr No:53 |
|---|---|
| 1st Prize Rs.50000/- 816263 | 1st Prize Rs.50000/- 948665 |
| 2nd Prize Rs.7000/- 38100 | 2nd Prize Rs.7000/- 26815 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16855 27342 38944 49314 51685 | 15206 15660 26356 37461 48113 |
| 62433 73107 84439 84910 95513 | 59240 61748 72698 83446 94712 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1797 2225 2708 5240 5261 6264 6324 | 0428 2057 2510 2638 2861 6943 7017 |
| 6488 6914 9760 | 7500 8305 9498 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1004 1992 3890 4530 5573 7382 7460 | 1505 2157 2229 2682 3942 4759 6594 |
| 7939 8733 9392 | 7186 7504 9268 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1742 3059 3855 6032 7181 9151 | 0017 1698 3530 4528 6464 7525 8520 |
| 0158 1772 3092 4093 6219 7525 9168 | 0143 1704 3615 4636 6491 7542 8678 |
| 0183 1833 3127 4103 6286 7583 9448 | 0632 1909 3622 4672 6602 7785 8799 |
| 0204 2136 3132 4687 6347 7747 9467 | 0681 2167 3707 4819 6715 7813 8828 |
| 0550 2264 3323 4711 6428 7795 9561 | 0930 2180 3786 4912 6723 7855 8857 |
| 0574 2273 3463 4741 6536 8085 9622 | 0960 2344 3832 4932 6921 7943 9018 |
| 0751 2483 3602 4764 6641 8256 9634 | 1011 2547 3940 5235 6952 7981 9019 |
| 0870 2691 3622 5028 6661 8290 9678 | 1044 2644 3969 5236 6953 8043 9074 |
| 0890 2729 3634 5201 6727 8297 9955 | 1046 2709 3999 5627 6980 8065 9439 |
| 1082 2869 3653 5393 6753 8364 9997 | 1239 2715 4088 5644 7065 8097 9958 |
| 1088 2906 3662 5483 6780 8394 | 1244 2808 4230 5947 7070 8129 |
| 1259 2911 3699 5493 6815 8534 | 1248 2923 4277 6138 7233 8332 |
| 1287 2933 3735 5551 6850 8964 | 1300 3070 4296 6257 7305 8396 |
| 1570 2991 3749 5568 6997 9098 | 1471 3124 4346 6305 7415 8430 |
| 1741 3034 3819 5570 7115 9150 | 1511 3521 4410 6384 7433 8515 |

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తోందా! లేక పోలీస్ రాజ్యమా?

### న్యాయం కోసం రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టి నేరస్తులుగా చిత్రీకరిస్తారా?

### ప్రభుత్వంపై మండిపడ్డ ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

### రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో బైఠాయింపు

### శనివారంలోపు కేసు ఎత్తేయకుంటే జైల్‌భరో నిర్వహిస్తామని అల్టిమేటం



పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తోందో లేక పోలీస్ రాజ్యమో అర్థంకావడంలేదని బీమా పరిహారం మంజూరులో తమకు అన్యాయం జరిగిందని శాంతియుతంగా ఆందోళన చేసిన రైతులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీమా కోసం చిన్నముష్టూరు సచివాలయం ముందు జాతీయ రహదారిలో కూర్చొని మంగళవారం ఆందోళనలు చేసిన రైతులపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేయడాన్ని నిరశిస్తూ ఎమ్మెల్యే బుధవారం బాధిత రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే అనంతపురం జిల్లా ఉరవకొండ పోలీస్ స్టేషన్ చేరుకొని రెండు గంటలపాటు బైటాయించి కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామిను రైతులపై కేసులు ఎలా పెడతారని నిలదీశారు. కేసును ఎత్తివేయడమో లేక మాపై కూడా కేసులు పెట్టి జైలుకు పంపడమో చేయాలని రోజుకు 100 మంది అరెస్టు కావడానికి కూడా తాము సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. భయంకరమైన లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చినపుడు కేసులు పెట్టడం సహజమని అంతేగాని ఇలా తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి నిరసన తెలిపిన రైతులపై కాదన్నారు. మీరు సుమోటోగా పెట్టిన కేసు కాబట్టి వెంటనే ఉపసంహరించుకోవాలని పట్టుబట్టారు. దీంతో సీఐ ఎస్ఐలు ఎమ్మెల్యేను నచ్చజెప్ప ప్రయత్నం చేసినా ఆయన కేసు ఎత్తివేయాలని డిమాండ్‌కు కట్టుబడటంతో తమ డీఎస్పీ యు.నరసింగప్పకు ఫోన్‌చేసి విషయాన్ని వివరించి ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడించారు. శనివారంవరకు గడువిస్తామని ఆలోపు కేసు ఎత్తివేయకుంటే జైల్ బరో నిర్వహిస్తామని అప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకు పంపుతారో తేల్చుకుంటామని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అల్టిమేటం జారీ చేసి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రేగటి నాగరాజు, వి.సుంకరత్నమ్మ, ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేశ్వర్లు, యర్రగుంట్ల వెంకటేశులు, నెట్టం రాంబాబు, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, బి.సి.మారెన్న, సుభాష్ చంద్రబోస్, పి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**365 రోజులూ 30 పోలీస్ యాక్టును అమలు చేస్తారా:** భయంకరమైన శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైనపుడు 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తారని అయితే ప్రశాంతమైన ఉరవకొండ ప్రాంతంలో మాత్రం ఏడాదిలో 365 రోజులూ పోలీస్ యాక్ట్ అమలులో ఉందంటూ ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన నిరసన తెలియజేసే హక్కును పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం హరిస్తోందని ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ వాపోయారు.

పోలీస్ స్టేషన్‌లో బైటాయింపు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గడిచిన 4 సంవత్సరాల కాలం నుండి 30 పోలీస్ యాక్ట్‌ను పొడగిస్తూ వస్తున్నారంటే రాష్ట్రంలో శాంతిభద్రలు లేవని ప్రభుత్వమే ఒప్పుకొంటోందన్నారు.

నిరసనకారులు ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించినపుడు, కొట్లాడటానికి వచ్చినపుడు కేసులు పెట్టాలిగాని ప్రశాంతంగా న్యాయం కోసం అధికారుల కాళ్లు సైతం పట్టుకొని నిరసన తెలియజేసే వారిపై కేసులు పెట్టడం ఏంటి ప్రశ్నించారు.




## చంద్రయాన్ ప్రయోగానికి ఏర్పాట్లు ముమ్మరం

### మోసుకెళ్లేందుకు సిద్ధంగా భారత భారీ రాకెట్

**శ్రీహరికోట (తడ), జూలై 5 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో ఇస్రో రూపొందించిన అతిపెద్ద రాకెట్లలో ఒకటైన ఎల్‌విఎం3 ఈ నెల 13న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లనుంది. చంద్రునిపై పరిశోధనలకు ల్యాండర్, రోవర్‌తో కూడిన చంద్రయాన్-3ని ఇప్పటికే ఎల్‌విఎం3 రాకెట్ శీర్షభాగంలోని హీట్‌షీల్డ్‌లో భద్రపరిచారు. రాకెట్‌ను రెండవ ప్రయోగ వేదిక వద్దకు భద్రంగా తీసుకొచ్చి తుదిపరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 13న భారీ రాకెట్ ద్వారా ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 ప్రయోగం చేపట్టనున్నారు.

గత అనుభవాల దృష్ట్యా ఈ సారి జాబిల్లిపైకి విభిన్న పరిశోధనలు ధ్యేయంగా ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. ఇందుకు తగ్గట్లే ఎల్‌విఎం3 రాకెట్ వరుస విజయాలతో ఉంది. ఈ ఉత్సాహంతోనే ఇస్రో శాస్త్రవేత్తలు షార్‌లో రాకెట్ ప్రయోగం ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు.

## మొదటిఘాట్‌లో ప్రమాదాల నివారణపై భక్తులకు అవగాహన

### అనంతపురం రేంజి డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల, జులై 5ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశంనలుమూలలనుంచి భక్తులు తమతమ వాహనాల్లో,ట్యాక్సీల్లో తిరుమలకు వస్తున్నారని, తిరుగు ప్రయాణంలో మొదటిఘాట్‌లో ప్రమాదకర మలుపుల వద్ద అప్రమత్తంగా ఉండాల్సి న విషయంపై అవగాహన కల్పిస్తున్నామని అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు.

మొదటిఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 7ప్రాంతాలను గుర్తించి, అక్కడ పోలీసులను, టిటిడి విజిలెన్స్ సిబ్బందిని నియమించి సమన్వయంతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, ముందస్తుగా వాహనాలు నడిపే డ్రైవర్లు, భక్తులకు సూచనలు చేస్తున్నారన్నారు. దీనివల్ల ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు వచ్చిన డిఐజి అమ్మిరెడ్డి ఉదయం ఆలయం వద్దకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. డిఐజి అమ్మిరెడ్డి వెంట తిరుమల సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి ఉన్నారు.



## రేపు డయల్ యువర్ ఇఓ

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు, సమస్యలపై సూచనలు, సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలానిర్వహించే "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం (రేపు)శుక్రవారం ఉదయం జరుగుతుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో ఏర్పాటు చేసిన 0877--2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఓ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేయవచ్చు.

## ఆధునిక టెక్నాలజీతో పటిష్ట భద్రత

### దాడి జరిగితే తిప్పికొట్టేలా తర్ఫీదు

### ఆక్టోపస్ దళాలతో మాక్‌డ్రిల్‌లో డిఐజి అమ్మిరెడ్డి



**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రోజువారీగా వస్తున్న లక్షలాదిమంది భక్తులకు,వెంకన్న ఆలయానికి రక్షణకల్పించడంలో ప్రత్యేక తర్ఫీదు పొందిన ఆక్టోపస్ బలగాలు నిరంతరం అప్రమత్తతో వ్యవహరిస్తున్నాయి. ఇదే సమయంలో ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని సంఘ విద్రోహులు దివ్యక్షేత్రం తిఉమలలో ఏదేని ప్రదేశంపై దాడిచేసినపుడు ఎలా తిప్పికొట్టాలి,భక్తులకు రక్షణ కల్పించాలని అనే దానిపై దృష్టి సారించి, బుధవారం దీనిపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. తిరుమల ఆలయభద్రత, భక్తులు రక్షణకు సంబంధించి ప్రధాన అంశాలపై బుధవారం ఉదయం అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి నేతృత్వంలో తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య, ఆక్టోపస్ డిఎస్పి నరసింహారావు, టిటిడి విజిఒ గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో ఆక్టోపస్ బలగాలు శ్రీవారి ఆలయం, మహాద్వారం ముందు ప్రాంతం,గొల్లమండపం, పద్మావతి విశ్రాంతి గృహం పరిసర ప్రాంతాల్లో ఆక్టోపస్ బలగాలు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆధునిక టెక్నాలజీతో తిరుమలలో పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉందని, ఎలాంటి భద్రతాపరమైన సమస్యనైనా ఎదర్కొనేందుకు సిద్దంగా ఉన్నట్లు ఆక్మోపస్ అదనపు ఎస్పి నగేష్‌బాబు తెలిపారు. తిరుమలలో తరచుగా ఇలాంటి మాక్‌డ్రిల్స్ నిర్వహించడం వల్ల భద్రత లోపాలను అధిగమించవచ్చన్నారు. సంఘ విద్రహశక్తులను ఎదుర్కొనేటపుడు ఏ విభాగం కార్యక్రమాలు నిర్వహించాలని విషయంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఎస్పి భాస్కర్‌రెడ్డి, టిటిడి విజిఒ గిరిధర్, అగ్నిమాపకవిభాగం అధికారి సుబ్రమణ్యంరెడ్డి, ఏవిఎస్ఒలు సతీష్, గిరిధర్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సిఫార్సు టిక్కెట్లు బ్లాక్‌లో

### విఐపి బ్రేక్ రూ.36 వేలకు విక్రయం

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి సామాన్యభక్తులు ఎంతో ఉబలాటపడుతుంటారు. స్వామివారి దర్శనం మరింత దగ్గరగా చేసుకునే వీలు కలిగితే తమకు మరింత ఆనందం కలుగుతుందని భక్తులు భావిస్తారు. దీన్ని ఆసరాగా తీసుకుంటున్న కొందరు దళారులు సామాన్యభక్తులను పలు రకాలుగా నమ్మించి మోసం చేస్తున్నారు. తాజాగా ఏకంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సిఫార్సు లేఖపై 6విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేయించుకున్న దళారీ శంకర్ ఆ టిక్కెట్లను 6మందికి 36వేల రూపాయలకు హైదరాబాద్ భక్తులకు విక్రయించారు. దీనిపై టిటిడి విజిలెన్స్‌వింగ్‌కు అనుమానం రావడంతో ఆరా తీయగా భక్తులు అధికమొత్తం చెల్లించి బ్లాక్‌లో బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కొన్నట్లు తెలిపారు. దీనిపై భక్తుల నుంచి ఫిర్యాదు తీసుకున్న విజిలెన్స్‌అధికారలు తదుపరి చర్యలకు తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



## ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్టుకు విరాళం

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న అనేక పథకాలు,ట్రస్టులలో ఎస్వీవేదపరిరక్షణ ట్రస్టుకు 10,00,108లక్షల రూపాయలు విరాళంగా అందాయి. కర్నాటక బెంగుళూరుకు చెందిన ఎన్‌టి రంగరాజన్ ఈ విరాళాలను బుధవారం దాతలవిభాగం కార్యాలయంలో సూపరింటెండెంట్ ఈశ్వరయ్యకు చెక్కును అందజేశారు జాతీయ సంస్కృత వర్సిటీ ఆచార్యులు చక్రవర్తి రాఘవన్ పాల్గొన్నారు.

## ఏపిలో నంది నాటకోత్సవాలు

### ఏపిఎఫ్‌టివిడిసి చైర్మన్ పోసాని కృష్ణమురళీ




**విజయవాడ,జులై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నాటకరంగాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఏపీ ఫిల్మ్,టీవీ,డ్రామా డెవలప్‌మెంట్ సంస్థ(ఏపిఎఫ్‌టివి విడిసి) చైర్మన్ పోసాని కృష్ణ మురళీ తెలిపారు. నాటక కళాకారులను ప్రోత్సహించేందుకు నంది నాటక పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే ప్రదర్శనల్లో వినూత్న,ఆధునీక సామాజికంశాలతో కూడిన,చైతన్యపూరిత సామాజిక నాటికలకు మంచి ప్రోత్సహం ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి నోటిపికేషన్స్ ఈ రోజు (బుధవారం) జారీ చేసేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ పౌరాణిక, పద్యనాటకాలను, సామాజిక నాటికలకు ఊపిరిపోసింద న్నారు. తెలుగునాట అనే చైతన్య ఉద్యమాలకు స్పూర్తిగా నిలిచిన సాంఘిక నాటకాలు గతంలో ప్రదర్శితమయినట్లు తెలిపారు. పద్యనాటకాలకు పూర్వ వైభవం తీసుకుని రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పోసాని మీడియాతో మాట్లాడుతూ పద్య,సాంఘిక,నాటికలు,బాలల నాటికలు,యువత నాటికలకు సంబంధించి ఐదు విభాగాల్లో 73 అవార్డులు ఇస్తామన్నారు. నంది అవార్డులు కోసం పోటీ పడే వారు ఏఫీఎఫ్‌డీసీ వెబ్‌సైట్ ద్వారా నెల్లోపుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవ్వరైనా తమ దరఖాస్తును ఉప సంహరించుకోవడానికి వారం గడువు ఉంటుందన్నారు. నాటక సమాజాలు ఎక్కడ తమ నాటికలు,నాటకాలు ప్రదర్శించాలనుకుంటే అక్కడికే ఇందుకోసం నియమించిన జ్యూరీ వచి తిలకిస్తుందన్నారు. ప్రాథమిక పరిశీలనలో ఎంపికైన సమాజాలు వారం పాటు నాటికలను ప్రదర్శిస్తారన్నారు, విజేతలకు ఏడో రోజు అవార్డుల ప్రధానం ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల్లోని తెలుగు నాటక సమాజాలు ఈ పోటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు చిత్ర రంగాభివృద్ధికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా నిర్మాతలు ఉచితంగా సినిమాలను తీసుకోవడానికి వీలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో చిత్రీకరణ చేసే సినిమా వారికి అన్ని విధాలుగా ప్రభుత్వ సహకరిస్తుం దన్నారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే ఏపీ సీఎం జగన్,తెలంగాణా సీఎం కేసిఆర్‌ల నడుమ చర్చలు జరిపించి వాటిని పరిష్కరిస్తా మన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమీషనర్ తుమ్మా విజయ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి, భాష పరిరక్షణకు ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

### మెల్‌బోర్న్‌లో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

### విక్టోరియా రాష్ట్ర ప్రీమియర్ (సిఎం) ప్రత్యేక లేఖ విడుదల

**అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** మెల్‌బోర్న్‌లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. నందమూరి కటుంబ సభ్యుల సమక్షంలో విక్టోరియా పార్లమెంట్‌లో రాష్ట్రపార్లమెంట్ ప్రతినిధులు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.. దీనికి కొనసాగింపుగా బుధవారం రాష్ట్ర ప్రీమియర్ (ముఖ్యమంత్రి) డానియల్ ఆండ్ర్యూస్ ప్రత్యేకంగా తెలుగువారి గొప్పతనాన్ని, ఎన్టీఆర్ విస్తృత విజయాలను, గొప్పతనాన్నిప్రస్తావించారు. నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ వారసత్వపు విక్టోరియన్లకు ముఖ్యంగా మన రాష్ట్రాన్ని ఇల్లు అని పిలుచుకునే చాలా మంది తెలుగు మాట్లాడేవారికి శుభాకాంక్షలు అని తెలిపారు. భారతదేశ చరిత్రపై ఎన్టీఆర్ ప్రభావం చాలా ముఖ్యమైందని అన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు,భాషా పరిరక్షణకు ఆయన చేసిన అంకితభావం నేటికీ ప్రశంసనీయమని పేర్కొన్నారు. సినిమాతోపాటు రాజకీయాల్లోనూ కొత్త పుంతలు తొక్కారన్నారు.. జీవితంలో చాలా మంది పదవీ విరమణ వైపు ఆలోచనలు పడే సమయంలో ఎన్టీఆర్ అందుకు బదులుగా తెలుగు ప్రజల కోసం ప్రచారం చేస్తూ కొత్త మార్గంలో బయలుదేరారని అన్నారు.. ఆయన శాశ్వత వారసత్వం, సాధికారత, ఐక్యత, గర్వం నేడు తెలుగును ప్రపంచ వ్యాప్తంగా 96 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడుతున్నారని, ఇది ప్రపంచంలోనే అత్యధికంగా మాట్లాడే 14వ స్థానిక భాషగా నిలిచిందన్నారు. తెలుగు ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ, మరియు సేవ, న్యాయవాదం విశేషమైందని కొనియాడారు. అందుకే తాము ఎన్టీఆర్ జీవితం, అనేక విషయాలను ప్రతిబింభిస్తున్నపుడు, మా రాష్ట్రాన్ని మరింత బలమైన, సరసమైన, మెరుగైన ప్రదేశంగా మార్చటానికి మీరు చేసే ప్రతిదానికీ మేం విక్టోరియా భారతీయ సమాజానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

## ముస్లింల ఆత్మీయ సమావేశం

### పాల్గొన్న తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసీం బేగ్



మాట్లాడుతున్న తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు హసీం బేగ్

**విజయవాడ,జులై 5,ప్రభాతవార్త:** కృష్ణాజిల్లా, మచిలీపట్నం పార్లమెంట్ ముస్లింల ఆత్మీయ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్ పాల్గొని ప్రసంగించారు. రెవిన్యూ కళ్యాణమండపంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పొలిట్ బ్యూరో సభ్యులు,మండలి మాజీ చైర్మన్ అహ్మద్ షరీఫ్, టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మౌలాలి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర,టిడిపి నాయకులు కొనకళ్ళ బుల్లయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షరీఫ్‌ను మౌలాలీని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వానుపత్రి మాజీ డైరెక్టర్ అబ్దుల్ అజీం,బందరు నియోజక వర్గ మైనార్టీ అధ్యక్షులు ఫిరోజ్,మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గం ప్రచార కార్యదర్శి దాస్,పివి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**వాసీం ఇంటికి విచ్చేసిన శాసనమండలి మాజీ చైర్మన్**

మచిలీపట్నం, ఇంగ్లీష్‌పాలెంలోని గౌసియా మసీదులో ప్రార్థనల కోసం మసీదుకు వచ్చిన మాజీ శాసనమండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్ రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు హసీం ఇంటికి విచ్చేయగా ఆయనను సాదరంగా హసీం బేగ్ ఆహ్వానించారు.

## మహిళలను కించపరిస్తే కఠిన చర్యలు

### ఏపి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ




సెమినార్‌లో మాట్లాడుతున్న మహిళాకమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ

**విజయవాడ, జులై 5 , ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలను కించపరిచే రీతిలో సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టేవారిని ఇకపై వదిలిపెట్టేది లేదని మహిళా కమిషన్ చైర్మన్, సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి పద్మ స్పష్టం చేసారు. ప్రతి శుక్రవారం రాష్ట్రంలో మహిళా ఆత్మగౌరవ దినంగా అమలు చేస్తామన్నారు. విజయవాడలోని ఐలాపురం హోటల్ సమావేశ ప్రాంగణంలో ఎపి మహిళా కమీషన్ ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. ఈ సదస్సులో వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ సోషల్ మీడియాలో మహిళలపై అభ్యంతరకర పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సోషల్ మీడియా రాతి యుగం కంటే హీనంగా మారిందన్నారు. మహిళలే మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని, రాజకీయ కారణాలతో వారిని మరి కొందరు ప్రోత్సహించడం దారుణమన్నారు. మార్ఫింగ్ ఫోటోలు పెట్టి మహిళలను కించపరుస్తున్న వారి భరతం పట్టాలన్నారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక కేసు తీర్పును ఆధారంగా చేసుకొని సోషల్ మీడియాలో కొందరు రెచ్చిపోతున్నారన్నారు. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కొందరు ముసుగేసుకొని ఇష్టారీతిన మహిళలపై సైతం అసభ్యకరంగా పోస్ట్‌లు పెట్టడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,బాలల హక్కుల సంస్థ చైర్మన్ అప్పారావు, రేషిమున్నీసా బేగం. విజయవాడ డిసిపి అజిత, విజయవాడ నగర డిప్యూటీ మేయర్లు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గా. రిటైర్డ్ ఐఏఎస్ ఉషాకుమారి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కరుణ కీర్తి, రాజ్యలక్ష్మి, సెర్ప్ డైరెక్టర్ విజయకుమారి,డాక్టర్ శారద,ఐద్వా రమాదేవి,సుప్రజ తదితరులు ఈ పాల్గొన్నారు.

**సెమినార్‌కు అనుమతించాలంటూ తెలుగుమహిళా, వీర మహిళలు ఆందోళన**

విజయవాడ ఐలాపురం హోటల్‌లో జరుగుతున్న మహిళలపై వేధింపులపై సదస్సుకు తమను అనుమతించాలంటూ తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత,కార్యకర్తలు,జనసేన వీరమహిళా నేతలు బయట ఆందోళన చేసారు. వారు ఈ సందర్భంలో పోలీసులతోను వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో విషయం తెలిసిన మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆయా సంఘాలకు చెందిన నాయకులను లోపలిపిలిపించారు. మహిళలపై రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై చర్యలు తీసుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో అశ్లీల పోస్టుల విషయంలో అందరి విషయంలో ఒకే విధంగా స్పందించాలని కోరుతూ వంగలపూడి వనిత మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మకు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన తమ పట్ల పోలీసుల ప్రవర్తనా తీరుపై మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మకు ఫిర్యాదు చేసారు. సెమినార్ అశ్లీల పోస్టులపైన రాజకీయాలకతీతంగా నిర్ణయం తీసుకుందని మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆమెకు తెలిపారు. మహిళలంటే ఒకే రాజకీయ పక్షానికి చెంది ఉండరన్నారు. ఈ విషయంలో ఏ పార్టీ మహిళను కించపర్చినా స్పందిస్తామని మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు.

## పోలవరం ఇక పూర్తి కాదనే స్థితికి తీసుకొచ్చారు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



**విజయవాడ,జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఇక పూర్తి కాదనే స్థితికి ప్రజలను తీసుకొచ్చారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ ఏపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేసారు. పోలవరం నిర్మాణం చేస్తున్న వారే నష్టం జరిగిందని చెప్తున్నారన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలవరం నిర్మాణానికి కేంద్రం పూర్తి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. సంవత్సరానికి రూ.15వేల కోట్లు చొప్పున విడుదల చేసిఉంటే ఈ పాటికే పోలవరం పూర్తయ్యేదన్నారు. ఇప్పుడు కేంద్రమే పూర్తి బాధ్యత తీసుకుని, పోలవరం పూర్తి చేయాలని కోరారు. అమూల్ కంపెనీకి విజయ ఆస్తులు ఎందుకు దోచిపెడుతున్నారంటూ ఆరోపించారు. ఈ విషయంలో రైతు సంఘాల ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాను ఏయే అంశాలపై మాట్లాడింది ప్రజలకు స్పష్టతను ఇవ్వాలన్నారు. ప్రధాని, హోం మంత్రిలను కలిసి ఏం మాట్లాడారో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి సహకారం సక్రమంగా రావడం లేదన్నారు. సీఎంరమేష్,సత్యకుమార్ వంటి బిజెపి నేతలు రాష్ట్ర అధ్యక్ష పదవిని ఆశించి భంగపడ్డారన్నారు. వారిని కాదని దగ్గుబాటి పురంద్రేశ్వరికి ఇచ్చారన్నారు. ఎవ్వరు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులైనా ప్రజల్లో స్పందన ఉండదన్నారు. ఆ పార్టీకి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సోము వీర్రాజు బిజెపి అధ్యక్షుడిగా చేసి ప్రజల్లో నెగిటివిటీ తెచ్చుకున్నారన్నారు. చంద్రబాబు బిజెపితో పొత్తుకు తెగ ఆరాటపడుతున్నాడన్నారు. అలా చేస్తే చంద్రబాబు తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదన్నారు. వచ్చే ఎన్నికల్లో వామపక్ష పార్టీలు కలిసి పనిచేస్తాయన్నారు. బిజెపితో కలిసి సాగాలనేకునే వారితో తమ పొత్తు ఉండదని స్పష్టం చేసారు.

వార్త

ధనికులను నాశనం చేసి పేదలను బాగుచేయలేము.

- అబ్రహం లింకన్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. మొదటిది వంటబట్టడం లేదు. రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలక పెద్దలు అనుసరిస్తున్న వైఖరి. కల్తీవల్ల జరుగుతున్న కష్టనష్టాల గూర్చి పాలకులకు తెలియందికాదు. దేశవ్యాప్తంగా కేవలం ఈ కల్తీ కారణంగానే కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. యేడాదికి లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. మరికొందరు ఏళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా ఎందుకోఏమో కానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ,నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయస్థితి నుంచి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అదే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅదీ అనకుండా మొత్తం కల్తీమయమైపోతున్నది. మొన్న హైదరాబాద్ నేరెడ్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో పందుల మాంసం, కొవ్వుతో నూనె తయారుచేసి మార్కెట్లో విక్రయిస్తున్న ముఠా పట్టుబడింది. దాదాపు రెండుమూడేళ్లుగా ఆ ముఠా ఈ వ్యాపారం చేస్తూ కొన్ని హోటల్స్‌కు, మరికొన్ని దుకాణాలకు తక్కువ ధరకు అమ్ముతున్న విషయం వెలుగుచూసింది. అంతకుముందు పిల్లలు తినే చాక్లెట్లలో, తినుబండారాల్లో కల్తీ జరుగుతున్న విషయం కూడా వెలుగు చూసింది. నీళ్లలో జరుగుతున్న కల్తీ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. రానురాను ఈకల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. కల్తీని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, ఆ అధికారులు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నారు. దేశంలో విలయతాండవం చేస్తున్నా పాలకులు అవసరం మేరకు శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టలేకపోతున్నారు. జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తుచేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారే తప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మకమైన, పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదేమీలేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ అమ్మకాలు రహస్యంగా కూడా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అసలే లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. ఇక్కడా అక్కడా అనితేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ చివరకు కేంద్రమంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం ఈ కల్తీ నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. క్షయ, కేన్సర్, కిడ్నీ వ్యాధులు లాంటి రోగాలకు గురై కోలుకోలేక ఆర్థికంగా చితికిపోయి కృంగికృశిస్తున్నారు. కల్తీవ్యాపారులను పట్టుకుంటూనే ఉన్నారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయినా ఇది ఆగడం లేదు. అంతకంతకు పెరుగుతూనే ఉన్నది. నిరుపేదల నుండి కోటీశ్వరులు నిత్యం వాడే కాఫీ, టీ పొడుల్లో పెద్దఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. భారత్‌లో కాఫీ,టీపొడి దాదాపు నలభై, యాభైకోట్ల కిలోలకుపైగా వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడునాలుగు కోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అధికారవర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇందులో భారీఎత్తున కల్తీ జరుగుతున్నది. జీడిమామిడికాయల పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. జీడిమామిడితోటలు విస్తారంగా ఉండే ఉత్తరకోస్తా ప్రాంతాల్లో ఈ కల్తీ కార్య క్రమం ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. దీనికితోడు ఇష్టానుసారంగా తూకం బాగా పెరిగేందుకు ఏకంగా ఇనుపరజను కలుపుతున్నారు. అసోం తదితర ప్రాంతాల నుంచి వచ్చే టీ పొడుల్లో క్యాష్యూహస్క్ కలుపుతున్నారు. ఇంకొన్ని ప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన టీపొడిని సేకరించి అందులో నాలుగోవంతు కొత్తపొడిని కలిపి ఇనుపరజను జోడించి అమ్ముకుంటున్నారు.ఇవేవీ కొత్త విషయాలు కాదు. అప్పుడప్పుడు అధికారులు చేసినదాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి.ఇలాంటి పొడులు వాడితే తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గామారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసేప్రమాదం ఉందని డాక్టర్లే చెబుతున్నారు.కారం పొడిలో రంపంపొట్టు, కందిపొట్టు కలుపుతున్నారు.నూనెల్లో కల్తీ తారా స్థాయికి చేరింది. అసలు స్వచ్ఛమైన కల్తీలేని నూనెదొరకడం అసాధ్యంగా మారిపోయింది.రానురాను ఈ కల్తీ మానవజీవనానికి ప్రశ్నార్థకంగా పరిణమిస్తున్నది. పాలకులు రాజకీయాలకు అతీతంగా కల్తీని అరికట్టేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ బ్యారన్

ఇద్దరితోగాని, ముగ్గురితో గాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

## ప్రజావాక్కు



### ఎత్తులు పైఎత్తులు

**అధికార** రాజకీయాలు కూడా సినిమా డైలాగుల స్థాయిలో మాట్లాడటానికి అనువుగా తయారయ్యాయి. నిన్న మహారాష్ట్రలోఅజిత్‌పవార్,ఆయన చీల్చిన ఎన్సీపిపార్టీకి చెందిన తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 2019లో ప్రజలు తీర్పు ఇచ్చిన పిమ్మట నాలుగేళ్లలో మహారాష్ట్రలో ఏర్పడిన మూడు ప్రత్యర్థి ప్రభుత్వాలు మంత్రివర్గాల్లోనూ అజిత్ పవార్ డిప్యూటీ సిఎంగా మూడు ప్రమాణ స్వీకారాల ద్వారా కొనసాగడం ఆధునిక రాజకీయ స్థితికి దర్పణం. గోడ దూకుళ్లను పై లెవెల్‌కి తీసుకెళ్లిన ఘట్టం. మొదట స్నేహం చేసిన బిజెపిని దూరం పెట్టి అంతదాకా ప్రత్యర్థిగా ఉన్న ఎన్‌సిపితో శివసేన చేతులు కలిపింది. అప్పుడు ఎన్‌సిపి నుండి అజిత్ పవార్ బిజెపితో చేతులు కలిపి కొన్ని రోజుల ప్రభుత్వం ఏర్పడటానికి సహకరించాడు. తర్వాత శివసేన ప్రభుత్వంలోకి వచ్చినా డిప్యూటీ సిఎంగా కొనసాగాడు. ఈ చీల్చివేతలు ప్రజాస్వామ్యసంప్రదాయానికి కూల్చివేతలు. నేతల పార్టీల ఎత్తులూ పై ఎత్తులూ ఎలా ఉన్నా చిత్తయ్యేది ప్రజాభిప్రాయం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### పెండింగ్‌లో బిల్లులు

**ఉద్యోగ,** ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలలతరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అవగాహన అవసరం

**కేంద్ర** ప్రభుత్వఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక జారీ చేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకుమెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలనరోగులపై ఆర్థికభారం తగ్గుతుంది.

-మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### ఇంధన పొదుపు అవసరం

**సహజ** వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలి. ఇంధనాలు అమూల్యమైనవి. ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృధా చేసినందువల్ల అటు డబ్బుదండగ. ఇటు ఇంధనానికి కొరత వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిలసమస్య పొంచిఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలనుఅతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. నదీనదాలు ఎండిపోవడం, ఓజోన్‌పొరకు మరింత చిల్లులు పడటం లాంటి అనర్థాలతో కష్టాల ఊబిలో కూరుకుపోయినట్లవుతుంది మన పని.వాతావరణ కాలుష్యంఅతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, మితిమీరిన ఎండలు లాంటి ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ కారణమవుతుంది. కనుక ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యంగా భావించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### ఉపాధి కల్పించాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని కేజి టు పిజి విద్యాసంస్థలలో విద్యాబోధన చేయడానికిగాను అంధులైన నిరుద్యోగ పట్టభద్రులను, సబ్జెక్టులపై పట్టు కలిగిన వారిని, వివిధ రకాల బోధన శిక్షణ, బిఈడి పొందినవారిని ఉన్నత విద్యఅభ్యసించినవారిని, అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్ పరిశోధక విద్య, పిహెచ్‌డి పట్టభద్రులకు నిరుద్యోగ నిర్మూలనకోసం ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రతి విద్యాసంస్థలలో ప్రతి వంద నియామకాలలో వికలాంగులైన అంధబోధకులకు అవకాశాలు కల్పించాలి. వైకల్యం శరీరాలకి కానీ నైపుణ్యానికి కాదు అని గుర్తించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### తెలంగాణ ఏ ఒక్కరిదో కాదు

ఎన్నికల్లో గెలిచినా,గెలవకపోయినా అధికారంలోకి వచ్చినా రాకపోయినా వివిధపార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రచారం చేసుకుంటారు.అది వారి జన్మహక్కు. అయితే రాష్ట్ర నాయకులు కొందరు వీరి పర్యటనలను విమర్శిస్తున్నారు. జాతీయనేతలు రాష్ట్రంలో అడుగు పెట్టకూడదన్నట్టుగా మట్లాడుతున్నారు. కెసిఆర్ మహారాష్ట్రకు వెళుతూబిఆర్ఎస్‌కు ప్రచారం చేసుకుంటున్నట్టుగానే వివిధ పార్టీలకు చెందిన జాతీయ నేతలు కూడా తెలంగాణకు వస్తూ తమ పార్టీలకు ప్రచారం చేసుకుంటున్నారు.

-రాశి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నేతన్నలను పట్టించుకోని పాలకులు!

**ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలకు చేనేత కార్మికులు, చేనేత కులాలు గుర్తుకువస్తాయి. గెలిచిన తర్వాత పేరుకి మాత్రమే ఏదో ఒక పథకం ప్రవేశపెట్టి మమ అనిపిస్తారు. ఇన్ని కోట్లు ఇచ్చాం, అన్ని కోట్లుఇచ్చాం అనిలెక్కలు చెప్పేస్తారు. నిజంగా నేత నేసే కార్మికులకు ఆ పథకం అందినా అందకపోయినా పట్టించుకోరు. రాజకీయ పార్టీలకుగాని, ప్రభుత్వాలకుగాని చిత్తశుద్ధి ఉంటే ఒక్క నెలరోజుల స్పెషల్‌డ్రైవ్ ద్వారా చేనేత కార్మికులను శాస్త్రీయంగా లెక్కించవచ్చు. చేనేతసహకార వంటి సంబంధితశాఖల అధికారులు మండలాలవారీగా ప్రతి చేనేత కార్మికుని ఇంటికి, ప్రతి సొసైటీకి, ప్రతిచేనేత షెడ్డువద్దకు వెళ్లి మగ్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆ మగ్గాలను నేసే స్త్రీ, పురుష కార్మికులను గుర్తించాలి. అలాగే పడుగుల సాగుల వద్దకు, ఆసుల వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే కార్మికులను గుర్తించాలి. చేనేత కార్మికులుగా వారికి అధికారికంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆ కార్డులద్వారా వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం కల్పించాలి.**



శిరందాసు నాగార్జున
సీనియర్ జర్నలిస్టు

దేశంలో చేనేత రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యం కలిగి అత్యధిక మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగం. స్వాతంత్ర్యోద్యమంలో కూడా ఈ రంగం కీలకపాత్ర పోషించింది. భారతీయ చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. చేనేత అనేది ఎంతో కళాత్మకమైనది. మనదేశ ఆర్థిక వ్యవస్థ బలపడటంలో కీలకపాత్ర పోషిస్తోంది. అయితే ప్రభుత్వాలు మాత్రం ఈ రంగం అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్రంలో, రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు మారాయి.కానీ దేశంలో రాష్ట్రంలో ఎన్ని చేనేత మగ్గాలు ఉన్నాయో, ఎంతమంది చేనేత కళాకారులు లేక కార్మికులు ఉన్నారో లెక్కలు తేల్చలేకపోయాయి. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే అన్ని రాజకీయ పార్టీలకు చేనేత వర్గాలు గుర్తుకు వస్తాయి. ఆ సమయంలో ఎక్కడలేని ప్రేమ ఒలకపోస్తాయి. అవి చేస్తాం, ఇవి చేస్తాం అని హామీలపై హామీలు ఇస్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం చిత్తశుద్ధిని ప్రదర్శించవు. తూతూ మంత్రంగా ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో చేనేత మగ్గం చేసే కార్మికులు దాదాపు మూడు లక్షల మంది వరకు ఉన్నారు. దేశంలో అత్యధిక మంది చేనేత రంగంపై జీవిస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌లో చేనేత సహకార సంఘం సభ్యులు 2,00,310 మంది ఉన్నారు. సహకార సంఘాలలో లేని కార్మికులు 1,58,902 మంది ఉన్నారు. అంటే మొత్తం దాదాపు 3.60 లక్షల మంది ఉన్నారు. సహకార సంఘాల్లో ఓ లక్ష మంది బోగస్ సభ్యులు ఉన్నా 2.60 లక్షల మంది చేనేత కార్మికులు ఉంటారు. వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం కింద 81,700 మంది మాత్రమే లబ్ధిపొందుతున్నారు. లక్ష మందికిపైగా కార్మికులకు ఈ పథకం అందడం లేదు. ఈ పథకం వర్తించడానికి రూపొందించిన నిబంధనలు కూడా చాలా విచిత్రంగా ఉన్నాయి. సొంత ఇల్లు లేక అద్దెకు ఉండే ఇంట్లో మగ్గం ఉన్న కార్మికులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపచేశారు. ఇల్లు లేక మగ్గం పట్టేంత ఇంటికి అద్దె చెల్లించలేక మగ్గాల షెడ్లలో నేత నేసే నిజమైన చేనేత కార్మికులకు మాత్రం ఈ పథకం వర్తించడం లేదు. వారు ఈ పథకం కింద లబ్ధిపొందలేకపోతున్నారు. ప్రభుత్వం దృష్టిలో వారు చేనేత కార్మికులు కారు. చేనేత కార్మికులను శాస్త్రీయంగా గుర్తించే విధానాన్ని ఏ ప్రభుత్వం అనుసరించలేదు. ఆ ఆలోచన కూడా ఏప్రభుత్వం చేయలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలకు చేనేత కార్మికులు, చేనేత కులాలు గుర్తుకువస్తాయి. గెలిచిన తర్వాత పేరుకి మాత్రమే ఏదో



ఒక పథకం ప్రవేశపెట్టి మమ అనిపిస్తారు. ఇన్ని కోట్లు ఇచ్చాం, అన్ని కోట్లు ఇచ్చాం అని లెక్కలు చెప్పేస్తారు. నిజంగా నేత నేసే కార్మికులకు ఆ పథకం అందినా అందకపోయినా పట్టించుకోరు. రాజకీయ పార్టీలకు గాని, ప్రభుత్వాలకు గాని చిత్తశుద్ధి ఉంటే ఒక్క నెల రోజుల స్పెషల్‌డ్రైవ్ ద్వారా చేనేత కార్మికులను శాస్త్రీయంగా లెక్కించవచ్చు. చేనేత సహకార వంటి సంబంధిత శాఖల అధికారులు మండలాల వారీగా ప్రతి చేనేత కార్మికుని ఇంటికి, ప్రతి సొసైటీకి, ప్రతిచేనేత షెడ్డు వద్దకు వెళ్లి మగ్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆ మగ్గాలను నేసే స్త్రీ, పురుష కార్మికులను గుర్తించాలి. అలాగే పడుగుల సాగుల వద్దకు, ఆసుల వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే కార్మికులను గుర్తించాలి. చేనేత కార్మికులుగా వారికి అధికారికంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆ కార్డుల ద్వారా వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం కల్పించాలి. ఈ విధంగా లెక్క తేల్చి, వారికి గుర్తింపు కార్డులు ఇచ్చిన నాడే వారికి న్యాయం చేసినవారవుతారు. ఏ ప్రభుత్వం అయిన ఈ పద్ధతిని పక్కాగా అనుసరించవలసిన అవసరం ఉంది. గతంలో కేంద్ర ప్రభుత్వం కార్వే సంస్థ ద్వారా సర్వే చేయించి కొంతమందికి కార్డులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా హ్యాండ్‌లూమ్ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇచ్చింది. కానీ ఇప్పుడు వారికి పథకాలు వర్తించడం లేదు. అంటే ప్రభుత్వం కార్డులు ఇచ్చినా ప్రయోజనం లేకుండాపోయింది. ఇక పథకాల విషయానికివస్తే ప్రభుత్వం మారినప్పుడల్లా వారి పేర్లతో పథకాలు ప్రవేశపెడతారు. పాత పథకాలు రద్దు చేస్తారు. వారికి ఏ పథకాలు ఉపయోగపడతాయో ఆలోచన చేయరు. పాఠశాలలు పిల్లలకు చేనేత వస్త్రాలతో తయారు చేసిన యూనిఫాం ఇవ్వవలసిన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం 2014 తర్వాత నేషనల్ హ్యాండ్లూమ్ బోర్డు, హోంఫర్ వర్క్‌షెడ్, మార్కెటింగ్ ఇన్సెంటివ్, చేనేత కార్మికులకు ఎంతో ప్రయోజనకరమైన మహాత్మాగాంధీ బంకర్ బీమావంటి పథకాలను రద్దుచేసింది. దేశంలో నూలు ఉత్పత్తి చేసే స్పిన్నింగ్ మిల్లులు 40 శాతం చిలప నూలును గతంలో చేనేత అవసరాల కోసం సరఫరా చేసేవారు. ఇప్పుడు దాన్ని 15 శాతానికి తగ్గించారు. దీంతో నూలు ధరలు పెరిగాయి. ముడిసరుకు అందుబాటులో లేకపోవడంతో చేనేత వృత్తికి తీరని అన్యాయం జరుగుతోంది. లక్షలాది మంది జీవిస్తున్న చేతివృత్తి ద్వారా తయారయ్యే చేనేత వస్త్రాలపై కేంద్రం ఐదు శాతం జీఎస్టీ విధించడం అత్యంత దారుణం. అంతేకాకుండా చేనేతకు ఉపయోగించే నూలుకు వేసే రంగులు, రసాయనాలపై 18 శాతం జీఎస్టీ విధించారు. చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని, రద్దు చేసిన చేనేతకు సంబంధించిన పథకాలను పునరుద్ధరించాలని, చేనేత వృత్తి చేస్తూ 80 సంవత్సరాలుపైబడి మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు కేంద్ర మత్స్యకారులకు ఇచ్చే విధంగానే ఐదు లక్షల రూపాయల బీమా వర్తింపచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చేనేతను జౌళి రంగం నుంచి విడగొట్టాలని చేనేతకు బడ్జెట్‌లో యేటా కేంద్రం రూ.ఐదువేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల కోట్లు కేటాయించాలని, స్పిన్నింగ్ మిల్లులు చేనేతకు ఉపయోగించే నూలుని 50 శాతం ఉత్పత్తి చేయాలని, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని వారు కోరుతున్నారు. చేనేత సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లి,వాటి పరిష్కారంకోసం చీరాలలో భారీప్రదర్శన,బహిరంగసభ నిర్వహించాలని చేనేత ఐక్యకార్యాచరణ కమిటీ నిర్ణయించింది.●

# చికిత్సకాదు నివారణే ప్రధానం

ఎస్.కిష్టయ్య

పశువుల, జంతువుల నుండి మానవాళికి వ్యాప్తి చెందే వ్యాధులను 'జునోటిక్ వ్యాధులు' అంటారు. ఈవ్యాధి కారకాలు సూక్ష్మజీవి, సూక్ష్మాతి సూక్ష్మజీవులు (వైరస్), పరాన్న జీవులు( ప్యారసైట్స్ )లు ఏమైనా కావచ్చు.ఈ వ్యాధుల గురించి మానవాళి తెలుసుకునేందుకు, తీసుకునే జాగ్రత్తల గురించి అప్రమత్తంగా ఉండేందుకు 1885 జులై 6న 'లూయిపాశ్చర్' అనే శాస్త్రవేత్త మొట్టమొదటిసారిగా పిచ్చికుక్క కాటుకు గురైన బాలునికి, వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకా మందును, విజయవంతంగా ఇచ్చిన నేపథ్యంలో జులై 6న జూనోసిస్ డేగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. జంతు సాంక్రమిత వ్యాధులలో బ్రుసెల్లో సిస్, జపనీస్ ఎన్సిపిలైటిస్, రేబిస్, దొమ్మరోగం, హైడాటిడోదిస్, అనే వ్యాధులు ముఖ్యమైనవి. బ్రూసెల్లోసిస్ వ్యాధిని పశువుల్లో అకాల ప్రసవం అని, మనుషుల్లో మాల్టా ఫీవర్ అని పిలుస్తారు. ఇది అంటువ్యాధి. ఇది అన్ని పశువులను, పశువుల నుండి మనుషులకు వస్తుంది. బ్రుసెల్ల అనేది సూక్ష్మజీవి. ఇవి పశువుల్లో గర్భాశయంలో పెరిగి కోడెల ద్వారా, ఇతర పశువులకు సంక్రమిస్తుంది. మనుషులకు పాలు, వెన్న, మాంసపు ఉత్పత్తుల ద్వారా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా పశువులతో సమేతంగా ఉండే పశువుల కాపరులకు, పశువైద్యులకు, సిబ్బందికి గర్భస్రావ పదార్థాల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో గర్భస్రావం జరుగుతుంది. ఈ వ్యాధి వలన మనుషులలో జ్వరం వస్తుంది. కీళ్లనొప్పులు, వృషణాల వాపు, వంధ్యత్వము ఉంటాయి. రేబిస్ వ్యాధిని 'పిచ్చి కుక్క కాటువ్యాధి' అని పిలుస్తారు. పిచ్చికుక్క మనుషులను, పశువులను కరవడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వ్యాధి 'రాబ్డో జాతి'కి చెందిన వైరస్ వలన వస్తుంది. ఈ వైరస్ గబ్బిలాలలో వృద్ధిచెంది వాటి ద్వారా అడవి జంతువుల నుండి నక్కలకు, కుక్కలకు సంక్రమించి అవి పిచ్చిగా మారి వాటికి ఎదురు వచ్చిన పశువులు, మనుషులను కరచినప్పుడు మాత్రమే వారికి సోకుతుంది. ఈ వ్యాధి సోకిన కుక్కల నోటి నుండి చొంగ కారడం, నాలుక బయట పెట్టడం, మతిలేక తిరగడం, కనబడిన వస్తువులను మనుషలను, పశువులను కరవడం, అరవడం మొదలగు లక్షణాలు లేదా కొన్ని కుక్కలు తిండిలేక



నిశ్శబ్దంగా పడుకొని ఉంటాయి. ఈ వ్యాధి సోకిన కుక్కలు వారం రోజుల్లో చనిపోతాయి. వ్యాధి లక్షణాలు 10 రోజుల నుండి 10 సంవత్సరాలలో ఎప్పుడైనా కనబడవచ్చు. వ్యాధి సోకిన మనుషులు నీరును చూసి భయపడడం, గొంతు కండరాలు బిగుసుకుపోవడం, శరీర కండరముల విపరీతంగా నొప్పి కలగడం, అరవడం ఇలాంటి లక్షణాలు కాకుండా, మరణించడం జరుగుతుంది. ఈ వ్యాధికి చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. జపనీస్ ఎన్‌సెపలైటిస్ ఈవ్యాధిని 'మెదడువాపు' అని కూడా అంటారు. ఇది దోమకాటు ద్వారా మనుషులకు సంక్రమిస్తుంది. పందులలో, కొంగలలో ఈ వ్యాధి కారకం అభివృద్ధి చెందుతుంది. ఇది 'ఆర్బోజాతి'కి చెందిన వైరస్ వల్ల వస్తుంది. ఈ వైరస్ పందులలో, కొంగలలో వృద్ధిచెంది వీటిని దోమలు కుట్టినప్పుడు, వాటి రక్తంతోపాటు వైరస్ దోమలోకి ప్రవేశించి తర్వాత మనుషులకు కుట్టినప్పుడు సోకుతుంది. సాధారణంగా మూడు నుండి 12 సంవత్సరాల మధ్య గల పిల్లలు వ్యాధికి గురి అవుతారు. ఇది ఎక్కువగా దోమలు వృద్ధి చెందే కాలంలో సంభవిస్తుంది. వ్యాధి సోకినప్పుడు మనుషులలో వారి ప్రవర్తన ప్రవృత్తిలో తీవ్ర మార్పులు సంభవిస్తాయి. తీవ్ర జ్వరం, తల నొప్పి ఉంటుంది. వాంతులు, మెడనొప్పి, మెలికలు తిరగడం, మగత వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వ్యాధికి చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. ఆంత్రాక్స్ ఈ వ్యాధిని 'దోమరోగం' అంటారు. ఇది పశువుల వ్యర్థ పదార్థాల నుండి పశువు ఉత్పత్తుల నుండి వస్తుంది. ఇది ఎక్కువగా పశువుల కాపరులు, గొర్రెల కాపరులు, పశువుల తోలుపరిశ్రమలలో పనిచేసే వారిలో కనబడుతుంది. ఇవి బేసిల్లస్ ఆంత్రాసిస్ వల్ల వస్తుంది. గాలి ద్వారా తొందరగా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులలో జ్వరం తీవ్రత పెరిగి నోటి నుండి, మలద్వారం నుండి రక్తం స్రవించి 24గంటల్లో చనిపోవడం జరుగుతుంది. హైడాటిడోసిస్ ఈ వ్యాధి ఏకైనోకోకస్ అను వైరస్‌వల్ల వస్తుంది. ఇది కుక్కల్లోని చిన్న ప్రేవులలో ఉండి, వాటి గుడ్లు మలవిసర్జన ద్వారా బయటకు వస్తుంది. కుక్కల ద్వారా ఈ వ్యాధి మనుషులు సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధిసోకితే మెదడు, కాలేయం, ఊపిరితిత్తులలో కాయల రూపంలో పెరుగుతాయి. ఈ వ్యాధి మనిషి శరీర ప్రక్రియలకు అడ్డుగాఉండి మనిషి పెరుగుదలను క్షీణింపచేస్తుంది. ఇది కుక్కల మలం ద్వారా వ్యాపి చెందుతుంది. కనుక పరిశుభ్రతను పాటించాలి. పెంపుడు కుక్కలకు పరీక్ష చేసి క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి.●

# ఆర్టీఐ చట్టం అమలు పటిష్టం చేయాలి

డాక్టర్ పి.ఎస్.చారి

సమాచార హక్కు అనేది 2005లో చేసిన భారత పార్లమెంటు చట్టం. ఇది పౌరుల సమాచార హక్కుకు సంబంధించిన నియమాలు, విధానాలను నిర్దేశిస్తుంది. ఇది పూర్వపు సమాచారస్వేచ్ఛ చట్టం 2002 స్థానంలో తెచ్చారు. ఆర్‌టిఐచట్టం నిబంధనల ప్రకారం భారతదేశంలోని ఏ పౌరుడైనా పబ్లిక్ ఆథారిటీ నుండి సమాచారాన్ని అభ్యర్థించవచ్చు. దీనికి త్వరితగతిన లేదా ముప్ఫైరోజులలోపు సమాధానం ఇవ్వాలి. దరఖాస్తుదారు స్వేచ్ఛకు సంబంధించిన అంశం విషయంలో 48 గంటల్లో సమాచారాన్ని అందించాలి. పౌరుల అధికారికంగా సమాచారం కోసం అభ్యర్థించడానికి అవసరమయ్యేలా ప్రతి పబ్లిక్ ఆథారిటీ విస్తృత వ్యాప్తి కోసం వారి రికార్డులను కంప్యూటరీకరించాలని, నిర్దిష్ట వర్గాల సమాచారాన్ని ముందస్తుగా ప్రచురించాలని చట్టం పేర్కొంటుంది. సెప్టెంబర్ 20, 2020న అశ్వినీ కె.సింగ్ కేసులో సమాచార హక్కు ప్రాథమిక హక్కు అని నిర్ధారించబడింది. సమాచార హక్కు చట్టం 2005 లక్ష్యాలు ప్రతి పబ్లిక్ ఆథారిటీ పనిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం. ఈచట్టం మొత్తం భారత దేశానికి వర్తిస్తుంది. ఇది కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థతో సహా అన్ని రాజ్యాంగ అధికారాలను కవర్ చేస్తుంది. పార్లమెంటులో లేదా రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా స్థాపించబడిన ఏదైనా సంస్థ, ప్రైవేట్ సంస్థలు ఈ చట్టం పరిధిలోకి రావు. సర్బజిత్ రాయ్ వర్సెస్ ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయంలో ప్రైవేటీకరించబడిన ప్రజాప్రయోజనం కలిగిన కంపెనీలు ఆర్‌టిఐ పరిధిలోకి వస్తాయని కేంద్ర సమాచార కమిషన్ కూడా పునరుద్ఘాటించింది. రాజకీయ పార్టీలు ప్రజా అధికారాలనీ, సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులకు జవాబుదారీగా ఉంటాయని కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) పేర్కొంది. 2013 ఆగస్టులో ప్రభుత్వం సమాచార హక్కు (సవరణ)బిల్లును ప్రవేశపెట్టింది. ఇది చట్టం పరిధి నుండి రాజకీయ పార్టీలను తొలగిస్తుంది. ప్రస్తుతం ఏ పార్టీలు ఆర్టీఐ చట్టం కింద లేవు. అన్ని రాజకీయ పార్టీలను దాని పరిధిలోకి తీసుకురావడానికి కేసునమోదు చేయబడింది. సమాచార హక్కు చట్టం 2019జులై 25, 2019న ఆమోదించబడింది. కేంద్రం, రాష్ట్రాల్లోని సమాచార కమిషనర్ల సేవా నిబంధనలు షరతులను సవరించింది.సమాచార కమిషనర్లస్వతంత్ర ప్రతిపత్తిని నీరుగార్చడమేనని విమర్శించారు. భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయాన్ని సమాచార హక్కుచట్టం పరిధిలోకి తెస్తూ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని 13 నవంబర్ 2019న భారత సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ చట్టం ప్రయోజనాలు చూస్తే దేశంలోని సామాన్యులు చొరవ ద్వారా ఏదైనా సమాచారం గురించి తెలియచేయడానికి పూర్తి హక్కులనుపొందడం. సమయ పరిరక్షణ, సమాచార రక్షణ, బాధ్యతాయుతమైన అధికారి ద్వారా సమాచారాన్ని పొందడం, అవినీతికి అవకాశాలు తగ్గడం లాంటివి చెప్పుకోవచ్చు. ఆర్‌టిఐ ప్రతికూలతలు చూస్తే తప్పుడు సమాచారాన్ని పొందడం, వివిధ స్థాయిల్లోని వివిధ అధికారుల నుండి



ఆకస్మిక సమాచారం ఆడగడంపై కేసులు నమోదు చేయడం, ప్రక్రియను నిర్వహించడం అధికారులకు అదనపు భారం, మినహాయించబడిన సంస్థలు ఆర్‌టిఐ రూపంలో ఎక్కువగా ఉండడం మొదలైనవి. చట్టం పనితీరు చూస్తే ఆర్‌టిఐ అభ్యర్థనలు తిరస్కరించబడటమే కాక అధికార వ్యవస్థలు లక్షలాది అభ్యర్థలనతో కూరుకుపోవడంతో ప్రభుత్వాన్ని పారదర్శకంగా జవాబుదారీగా చేయాలనే సమాచార హక్కుచట్టం అసలు ఉద్దేశం కుంటుపడుతుందని మేధావులు వాదిస్తున్నారు. ఢిల్లీలోని సమాచార కమిషనర్‌లకు చేసిన ఆర్‌టిఐ అప్పీళ్లలో 60శాతం అప్పీళ్లు టైప్ చేయకపోవడం లేదా ఇంగ్లీషులో రాయకపోవడం లేదా జతచేసిన పేపర్ల లేక తేదీల జాబితా లేకపోవడం వంటి వివిధ కారణాలతో తిరస్కరించబడ్డాయి. చాలామంది పౌరులు తమ ఆర్‌టిఐలను ఫైల్ చేయడానికి ఎన్‌జిఓలు, ఆర్‌టిఐ కార్యకర్తలు లేదా న్యాయవాదులను సంప్రదించవలసి వస్తుంది. బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, సమాచార హక్కు చట్టం 2005 కింద సంవత్సరానికి గరిష్ట సగటు దరఖాస్తులను స్వీకరించిన మొదటి ఐదు భారతీయ రాష్ట్రాలు. బీహార్ రాష్ట్ర సమాచార కమిషన్ దాని పనితీరును గణనీయంగా మెరుగుపరిచింది. 2022లో కోరిన సమాచారంలో 67 శాతం అందించినది. మహారాష్ట్రలో అత్యధికంగా ఒక లక్ష సమాచార హక్కు అప్పీళ్లు,ఫిర్యాదులు బ్యాక్‌లాగ్ ఉంది. గుజరాత్ సమాచార కమిషన్ గత రెండేళ్లలో ఆర్‌టిఐ చట్టం కింద దరఖాస్తులను దాఖలు చేయకుండా తొమ్మిది మంది దరఖాస్తుదారులను బ్లాక్‌లిస్ట్ చేసి నిషేధించింది. అలాగే 44 శాతం సమాచార కమిషనర్ల కొరత, అవగాహన లేకపోవడం, దేశంలోని అత్యధిక జనాభాలో పేదల అక్షరాస్యత అవగాహన లేకపోవడం వల్ల ప్రజాప్రయోజనాలను నిర్ధారించడం కోసం వచ్చిన ఆర్‌టిఐ పేలవమైన నిర్వాహనతో ఉంది. ఇటీవల సత్కార్ నాగ్రిక్ సంగతన్(ఎస్ఎన్ఎస్) ఆర్‌టిఐ చట్టం 2021-22 కింద ప్రతిస్పందన నివేదికను విడుదల చేసింది. ఇది తమిళనాడు ఆర్‌టిఐ ప్రతిస్పందనలో అత్యంత అధ్వాన్నంగా ఉందని, కోరిన సమాచారంలో 14 శాతం మాత్రమే అందించిందని చూపిస్తుంది. అడిగిన సమాచారంలో 23శాతం షేర్ చేసుకుంటూ మహారాష్ట్ర రెండోస్థానంలో ఉంది. ఈ మదింపులో భాగంగా దాఖలైన ఆర్టీఐ దరఖాస్తులకు 10రాష్ట్రాలు మాత్రమే పూర్తి సమాచారాన్ని అందించాయి.వీటిలో ఆంధ్రప్రదేశ్, హర్యానా,జార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాలు సిక్కిం, నాగాలాండ్, త్రిపుర ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తమకు అందిన అప్పీళ్ల లేదా ఫిర్యాదులలో దాదాపు 40శాతం తిరిగి వచ్చాయి. 18 మంది సమాచార కమిషనర్లలో 11 మంది ఎటువంటి ఉత్తర్వులు జారీచేయకుండానే అప్పీళ్లు లేదా ఫిర్యాదులను తిరిగి ఇచ్చినట్లు అంచనా. ఈ చట్టం సమర్థవంతమైన అమలు కోసం ప్రభుత్వ సంస్థలు తమ వెబ్‌సైట్లలో బహిర్గతం చేయదగిన మొత్తం సమాచారాన్ని ఉంచాలి. నకిలీ కేసులను తొలగించడానికి ఒక వ్యవస్థను ఏర్పాటుచేయాలి. పిటిషన్ దాఖలు చేయడానికి కారణాన్ని తెలుసుకునే నిబంధనను ప్రవేశపెట్టడం ద్వారా ఆర్‌టిఐ దుర్వినియోగాన్ని నిరోధించవచ్చు. సమాచార కమిషన్ విలువైన సమయాన్ని వృధా చేసినందుకు జరిమానా విధించే నిబంధన ఉండాలి. సమాచార హక్కుచట్టం పరిధిలోని గోప్యత హక్కుతో సమతుల్యత కలిగిఉండాలి. సంబంధిత స్థానిక ప్రాంతాల్లో ప్రాంతీయ భాషల్లో రేడియో, టెలివిజన్, ప్రింట్ మీడియా ద్వారా అవ గాహన ప్రచారాలను ప్రారంభించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం సాధ్యమవుతుంది. ●

# వైట్‌హౌస్‌లో కొకైన్ కలకలం!




**వాషింగ్టన్, జులై 5:** అమెరికాలోని వైట్‌హౌస్‌లో అధికారులు కొకైన్ (మాదకద్రవ్యం)ను గుర్తించారు. ఓ తెల్లటి పదార్థాన్ని అధికారులు గుర్తించారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లకు ఆ పౌడర్ లభ్యమయిందని సమాచారం. వైట్‌హౌస్‌లోని వెస్ట్ వింగ్ ప్రాంతంలో దీనిని సీజ్ చేశారు. అనంతరం ఆ కాంప్లెక్స్‌లో ఉన్న వారిని మరో ప్రదేశానికి తరలించారు. అయితే కొకైన్‌ను గుర్తించిన సమయంలో వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ లేరు. ప్రస్తుతం ఆయన తన వీకెండ్‌ను క్యాంప్ డేవిడ్‌లో ఎంజాయ్ చేస్తున్నారు. ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసు సిబ్బంది ఆ తెల్లటి పౌడర్‌ను పలు విధాలుగా పరీక్షించారు. ప్రాథమిక పరీక్షల్లో అది పౌడర్ కొకైన్ అని గుర్తించారు. ఆ తెల్లటి పౌడర్ ప్యాకెట్ గురించి మరింతగా తెలుసుకునేందుకు టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపించారు. మరోవైపు ఆ పౌడర్ వైట్‌హౌస్‌లోకి ఎలా చేరిందనే దానిపై సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు దర్యాప్తు మొదలు పెట్టారు. వైట్‌హౌస్ వెస్ట్ వింగ్ అనేది అధ్యక్ష భవనానికి సమీపంలో ఉంటుంది. కేబినెట్ రూమ్, ఓవల్ ఆఫీస్, ప్రెస్ రూమ్‌లు కూడా అక్కడే ఉంటాయి. వెస్ట్‌వింగ్ వద్దకు రోజూ ప్రభుత్వ పనుల కోసం వందల సంఖ్యలో జనం వస్తుంటారు.

## ఇడి అధికారాలను అదుపు చేయకపోతే

### సుప్రీంకోర్టులో హరీశ్ సాల్వే కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జులై 5:** మనీలాండరింగ్ కేసుల్లో దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులకు అసాధారణ అధికారాలు కట్టబెట్టారని సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే అన్నారు. వాటిని అదుపుచేయకపోతే దేశంలో ఎవరికీ భద్రత ఉండదని వాదించారు. గురుగావ్‌కు చెందిన ఎం3ఎం కంపెనీ మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కంపెనీ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది సాల్వే, ఈడీ అధికారాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'మనదేశంలో ఈడీకి అసాధారణమైన అధికారాలను ఇచ్చారు. కోర్టు వాటిని అదుపుచేయలేకపోతే, దేశంలో ఎవరూ భద్రంగా ఉండలేరు. ఈ కేసులో ఎలా అరెస్టు చేశారో చూడండి. విచారణకు సహకరించినా అధికారులు అరెస్టు చేశారు. ఇది పూర్తిగా హక్కుల ఉల్లంఘన. ముందస్తు బెయిల్ షరతులను ఉల్లంఘించినట్లు ఎక్కడా ఆధారాల్లేవ్. అయినా ఈడీ ఇలా దారుణంగా వ్యవహరించి అరెస్టుకు పాల్పడింది' అని సాల్వే కోర్టుకు విన్నవించారు. ఓ అవినీతి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సాల్, పంకజ్ బన్సాల్‌పై ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే జూన్ 1న తేదీన ఈడీ అధికారులు ఎం3ఎం గ్రూప్, బన్సాల్ సోదరుల ఇళ్ల, కార్యాలయాల్లో సోదాలు జరిపారు. దీంతో బన్సాల్ సోదరులు జూన్ 9న పంజాబ్, హరియాణా హైకోర్టును ఆశ్రయించగా, జులై 5 వరకు వారికి అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పించింది. అయితే జూన్ 14న వారిని ఈడీ అరెస్టు చేసి పంచకులలోని పిఎంఎల్ఎ కోర్టులో హాజరుపర్చింది. దీంతో న్యాయస్థానం వారికి ఐదు రోజుల కస్టడీ విధించింది. ఈ కస్టడీని సవాల్ చేస్తూ వారు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, ఇందులో జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. దీంతో బన్సాల్ సోదరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. బన్సాల్ సోదరుల తరఫున హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. వీరి వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం, బన్సాల్ సోదరులు ముందస్తు బెయిల్ కోసం పంజాబ్, హరియాణా హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతులు ఇచ్చింది. అనంతరం వీరి పిటిషన్లను కోర్టు కొట్టేసింది.



## ఆదివాసి యువకుడిపై మూత్ర విసర్జన ఘటన

### నిందితుడిపై ఎన్ఎస్ఎ కింద కేసు నమోదు

**భోపాల్, జులై 5:** ఆదివాసి యువకుడిపై ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేసిన ఘటన మధ్యప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన వివాదాస్పదం కావడంతో శరవేగంగా గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు, బుధవారం తెల్లవారుజామున నిందితుడిని అరెస్టు చేశారు. జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ) కింద అతడిపై కేసు నమోదు చేశారు. మధ్యప్రదేశ్‌లోని సీధీ జిల్లాలో మూడు నెలల కిందట ఈ ఘటన చోటు చేసుకుంది. కారణమేంటో తెలియదు గానీ, ఓ వ్యక్తి ఆదివాసి యువకుడిపై మూత్ర విసర్జనకు పాల్పడ్డారు. ఇటీవల ఈ విడియో వైరల్ కావడంతో రాష్ట్రంలో రాజకీయ వివాదం నెలకొంది. దీనిపై మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందిస్తూ, నిందితుడిని అరెస్టు చేసి జాతీయ భద్రతా చట్టం కింద కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసిన పోలీసులు విడియోలో ఉన్న నిందితుడిని ప్రవేశ్ శుక్లాగా గుర్తించారు. అతడు పరారీలో ఉండగా, శుక్లా పట్టుకునేందుకు బృందాలను ఏర్పాటు చేశారు.

## యోగి సిఎం అయినా సోదరి గరీబే!

### ఉత్తరాఖండ్‌లో చిన్న టీదుకాణంతో నివసిస్తున్న శశిపాయల్



**డెహ్రాడూన్, జులై 5:** తన సోదరుడు ఉత్తరప్రదేశ్‌రాష్ట్రానికిముఖ్యమంత్రి అయినా కూడా తాను మాత్రం నిరాడంబర జీవితం గడుపుతోంది యుపిసిఎం సోదరి శశిపాయల్. ఉత్తరాఖండ్‌లోని ఒక దేవాలయం సమీపంలో చిన్న టీకొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తోంది. ప్రతి ఏటా రాఖీ పండుగరోజున మాత్రం తన సోదరుడికి రాఖీని పంపిస్తానని చెపుతోంది. శశిసింగ్‌పాయల్ అత్యంత సాదాజీవితం గడుపుతున్న వైనాన్ని ఒకరు నెట్‌లో వైరల్‌చేసారు. ఆదిత్యనాథ్ సొంతరాష్ట్రం ఉత్తరాఖండ్‌లోని ఘోరీ గర్వాల్‌లోని మాతా భువనేశ్వరి ఆలయ సమీపంలో శశిపాయల్ టీ దుకాణం నడుపుకుంటున్నది. ఈ ఆలయానికి వెళ్లేందుకు రెండుకిలోమీటర్లముందే వాహనాలునిలిపి కాలినడకన చేరుకోవాలి. ఆలాంటిప్రాంతంలో ఆమె ఒక చిన్న టీ దుకాణం నడుపుతోంది. యుపి మాజీ ఎమ్మెల్యే దినేశ్‌చౌదరి శశిపాయల్ వీడియోను తన ట్విట్టర్‌ఖాతాలో షేర్‌చేసారు. తమ్ముడు సిఎం అయినా ఆమెలో ఎంతమాత్రం గర్వంలేదన్నారు. చాలామంది యాత్రీకులకు ఆమె సీఎం సోదరి అన్న సంగతి కూడా తెలియదన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ తల్లితండ్రులకు ఏడుగురు సంతానం. వీరిలో శశిపాయల్ అందరికంటే పెద్ద. యోగి ఐదో సంతానం. యోగి సన్యాసం తీసుకునేవరకూ కుటుంబంతోనే ఉన్నారు. 1994లో సన్యసించిన ఆయన అప్పటినుంచి కుటుంబానికి దూరంగా ఉన్నారు. కొఠార్‌గ్రామానికి చెందిన పురాన్‌సింగ్‌ను శశివివాహం చేసుకుని అక్కడే స్థిరపడ్డారు. రక్షాబంధన్‌రోజున ప్రతి ఏటా తన సోదరుడికి రాఖీ పంపిస్తానని శశి తెలిపారు.



## కాంగ్రెస్‌లో చేరిన ఆదిపురుష్ హనుమాన్

**ముంబయి, జులై 5:** వివాదాలకు కేంద్రబిందువుగా మారిన బాలివుడ్‌సినిమా ఆదిపురుష్‌లో హనుమాన్‌పాత్రలో నటించిన విక్రమ్ మస్తాల్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లో అరంగేట్రంచేసారు. ఈసినిమాలో విక్రమ్‌పేరు భజరంగ్. ఆయన స్వస్థలం మధ్యప్రదేశ్. మద్యప్రదేశ్ బాడీ బిల్డర్‌గా మస్తాల్‌పేరుపొందాడు. అందుకే పాన్ ఇండియా సినిమా ఆదిపురుష్‌లో శక్తివంతమైన అహనుమాన్‌పాత్రకు ఎంపికచేసారు. ఏడాదిచివరిలో మధ్యప్రదేశ్‌లోఎన్నికలు జరగనున్నాయి. అక్కడ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ వైపు విక్రమ్‌మస్తాల్ మొగ్గుచూపించాడు. మాజీ సిఎం ప్రస్తుత పిసిసిచీఫ్ కమల్‌నాథ్ సమక్షంలో హస్తం పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ విధానాలు, సిద్ధాంతాలునచ్చి తాను ఆపార్టీలోచేరినట్లు వెల్లడించారు. కమల్‌నాథ్ అభివృద్ధి తనను రాజకీయాల్లోకిప్రోత్స హించిందన్నారు. దేశాన్ని అభివృద్ధిచేసేది కాంగ్రెస్ పార్టీయేనని బలంగా నమ్మి ఆపార్టీలోచేరినట్లు తెలిపారు. ఏడాది చివరిలో జరిగే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, తనతోపాటు రాష్ట్రంలో అనేకమంది హస్తంవైపు చూస్తున్నారని విక్రమ్‌మస్తాల్ వెల్లడించారు.



# నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉంది

## 83 యేళ్ల మీరు ఎందుకు సెలవు తీసుకోరు?

### తన వర్గ ఎమ్మెల్యేల భేటీలో ప్రశ్నించిన అజిత్

**ముంబయి,జులై 5:** మహారాజకీయాల్లో రోజుకో పరిణామం చొప్పున శరవేగంగా మారుతున్న సంఘటనలు తీవ్ర ఉత్కంఠకు దారితీస్తున్నాయి. అగ్రనేతలు ఇరువురూ కూడా వేరువేరు సమావేశాలునిర్వహించి ఎవ్వరూ భయపడాల్సి న పనిలేదని చెప్పుకుంటున్నారు. ఇందులోభాగంగా ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటుచేసి డిప్యూటిసిఎం పోస్టు సాధించిన అజిత్‌పవార్‌తనకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉందని ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి అజిత్‌ఫవార్‌నిర్వహించిన సమావేశానికి 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అలాగే శరద్‌పవార్ నిర్వహించిన సమావేశానికి 14 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు హాజరుకావడం గమనార్హం. అందువల్ల బలం బలగం మాకే ఉందని చెపుతూ పార్టీపేరు, గుర్తు తమకే కేటాయించాలని, శరద్‌పవార్‌ను ఎన్సీపీ అధ్యక్షపదవినుంచి తొలగించినట్లు కూడా అజిత్‌ఫవార్‌పేర్కొంటూ లేఖలురాయడం సంచలనం కలిగించింది. సభ లో అజిత్ పవార్ మాట్లాడుతూ శరద్‌పవార్ మానేత, గురువు, మాదేవుడు, అందులో మరో ప్రశ్నేలేదని, ఆయన ఆశీర్వాదలు కోరుకుంటున్నామని, కానీ ప్రస్తుతం దేశంలో జరుగుతున్న రాజకీయాలన్నీ మీరుచూస్తూనే ఉన్నారని ఎమ్మెల్యేలకు వివరించారు. ఎస్సీ,ఎస్టీ ఒబిసి మైనార్టీలకోసం పని చేయాలని లక్ష్యం నిర్దేశించామని, 2004లో కాంగ్రెస్‌కంటే ఎక్కువ సీట్లు వచ్చాయని, సిఎం పదవి ఇచ్చే అవకాశం ఎ న్సీపికి వచ్చినా అప్పుడు వదిలేసామని, రాష్ట్ర సంక్షేమం కోసం కొన్ని ప్రణాళికలు నాకు ఉన్నాయని అజిత్ వివరించారు. నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉందని, బిజెపిలో నేతలు 75 ఏళ్లకే రాజకీయాలనుంచి నిష్క్రమిస్తున్నారని, 83 ఏళ్ల ఉన్న శరద్ పవార్ ను ఉద్దేశిస్తూ పరోక్ష వ్యా ఖ్యలు చేసారు. రాష్ట్రప్రయోజనాలకోసం పార్టీ స్థాపించామని, రాష్ట్రానికి ఒక బలమైన నాయకుడు కావాలని, శరద్‌పవారే మాకు స్ఫూర్తి అని అజిత్ అన్నారు. అంతకుముందు ఎన్సీపీ ఎంపి కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌మాట్లాడుతూ మేం చేస్తున్న పనికి మమ్మల్ని ఆశీర్వదించాలనికోరారు. శివసేనతో పొత్తులకు ముందు బిజెపితో ఎన్సీపీ ఐదుసార్లు సమావేశాలు జరిపిందని అజిత్ పవార్ అన్నారు. 2019 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత శివసేన, బిజెపి విడిపోయాయని, ఆసమయంలో బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు శరద్‌పవార్ నాయకత్వంలోని మా ఎన్సీపీ బిజెపి నేతలతో ఐదుసార్లు సమావేశాలు నిర్వహించిందని, తర్వాతేమయిందో తెలియదు కానీ బిజెపితో పొత్తులేదని, శివసేనతో కలిసి వెళుతున్నామని నాకు చెప్పారని శరద్‌పవార్‌పై కుమారుడు అజిత్ ధ్వమజెత్తారు. గత ఏడాదిశివసేనలో ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుచేసినపుడు కూడా బిజెపితో చేతులు కలపాలని ఎన్సీపీలోని ఎమ్మెల్యేంతా కోరారని,అందరి సంతకాలుకూడా సేకరించామని, తమ అభిప్రాయానికి మద్దతు తెలపాలని శరద్‌పవార్‌ను కోరామని, ఇందుకోసం ఒక కమిటీని కూడా ఏర్పాటుచేసామని అప్పుడు కూడా శరద్‌పవార్ అంగీకరించినట్లే కనిపించి బిజెపితో ఫోన్‌లో మాట్లాడమని చెప్పారు. మళ్లీ వెనుకంజవేసారని అన్నారు. ఇదంతా నిజంకాదని శరద్‌పవార్ చెప్పగలరా ఆనాడు సంతకాలుచేసిన కాపీలు నావద్దే ఉన్నాయని అజిత్‌వెల్లడించారు. అయితే ఇపుడు జరిగిన రాజకీయాల్లో తనను విలన్‌గా చూపిస్తున్నారన్నారు. ఇక తాజాగా బలప్రదర్శనల పరంగా చూస్తే ఎంఇటి బాంద్రాలో అజిత్‌పవార్ వర్గం ప్రత్యేకంగా భేటీ అయింది. ఎన్సీపీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్రనాయకులు హాజరయ్యారు. 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు వచ్చారు. మరోవైపు ముంబయిలోని వైబిచవాన్ ఆడిటోరియంలో శరద్‌పవార్ వర్గం ఏర్పాటుచేసిన సమావేశానికి 14 మంది పార్టీ ఎమ్మెల్యేలతోపాటు స్వతంత్ర ఎమ్మెల్యే ఇద్దరు ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపిలు హాజరై తమ మద్దతు తెలిపారు. మరో పదిమంది ఎమ్మెల్యేలు మాత్రం ఉభయుల సమావేశాలకు దూరంగా ఉన్నారు. ఎన్సీపీకి మొత్తం 53 మంది ఎమ్మెల్యేలుంటే రెండుగా చీలిపోయారు. ఇక పార్టీగుర్తు, పేరును తమకే కేటాయిం చాలంటూ ఎన్సీపీ అజిత్‌వర్గం ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసింది. తమకు మద్దతుగా 40 మంది ఎమ్మెల్యే లున్నారని, ఎంపిల అఫిడవిట్లను ఈసీకి సమర్పించింది. పార్టీపేరుతోపాటు ఎన్నికల గుర్తును తమ వర్గానికి కేటాయించాలని అజిత్‌వర్గం ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించింది.



## పెచ్చుమీరుతున్న తుపాకీ సంస్కృతి రూపుమాపాల్సిందే

### స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్,జులై 5:** అమెరికా దేశవ్యాప్తంగా జులై4న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాషింగ్టన్‌లోజరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు జోబైడెన్ మాట్లాడుతూ అమెరికాలో పెచ్చుమీరుతున్న గన్ సంస్కృతిని అరికట్టాల్సి న అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్స వం వేడుకలు ఒక పక్క జరుగుతుంటే మరోపక్క ఫిల డెల్ఫియాలో కాల్పులుజరిగి ఐదుగురు చని పోయారు. అలాగే మరోచోట టెక్సాస్‌లోని ఫోర్ట్‌వర్త్‌లో కూడా ముగ్గురు చనిపోయారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. స్వాతంత్ర్య దినోత్స వం రోజునే దేశంలో అనేక చోట్ల గన్‌పేలుళ్లు సంభవించాయి. మిచిగాన్‌లోని లాన్సింగ్‌లో ఐదుగురు గాయపడ్డారు. ఛార్లెట్టీలో నలుగురు తీవ్ర గాయాల పాలయ్యారని పోలీసులు వెల్లడించారు. ఓహియోలోని అక్రాన్‌లో కూడా మరోచోట కాల్పులుజరిగాయి. దేశం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో గన్‌కల్చర్‌కు చరమగీతం పాడాలని అధ్యక్షుడు జో బైడెన్ పిలుపునిచ్చారు. ఎంతోపవిత్రమైన స్వాతంత్ర్య దినోత్సవం రోజున అమెరికాలో ఇలా కాల్పుల ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. గత ఏడాది అమెరికా మొత్తంగాచూస్తే 44 వేల మంది ఇలా తూటాలకు బలయ్యారు. 24వేలమంది వీరిలో కేవలం ఆత్మహత్యల వల్లనే చనిపోయినట్లు అధికారులు చెపుతున్నారు. మహమ్మారి తరహాలో ఈ గన్ సంస్కృతి విస్తరిస్తోందని, ఖచ్చితంగా కట్టడి చేయాల్సి న అవసరం ఎంతో ఉందన్నారు.

## 83 యేళ్ల 'యుద్ధ వీరుడి' కి అండగా ఉందాం రండి

## ఎన్సీపి నేతలకు సుప్రియ పిలుపు

**ముంబయి, జులై5:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజకీయ కురువృద్ధుడు, 83 ఏళ్ల యుద్ధ వీరుడు శరద్‌పవార్‌కు అండగా నిలిచేందుకు తరలిరావాలంటూ పార్టీ నేతలు, శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలె పిలుపునిచ్చారు. పార్టీలో తిరుగుబాటు నేపథ్యంలో శరద్‌పవార్‌కు మద్దతుగా నిలబడి పార్టీ బలాన్ని చాటే సమయం వచ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి, కార్యకర్తలకు సరైన దిశానిర్దేశం చేయడానికే శరద్ పవార్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. ఆఫీస్ బేరర్లు, పార్టీ వర్కర్లు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరు కావాలని సుప్రియ అభ్యర్థించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులను ఉద్దేశించి సుప్రియా సూలె ఓ వీడియో సందేశాన్ని ట్విటర్‌లో విడుదల చేశారు.



ఎన్సీపి సీనియర్ నేత, శరద్‌పవార్ అన్న కుమారుడు అజిత్ పవార్ పార్టీపై తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో అజిత్ షిండేబిజెపి ప్రభుత్వానికి మద్దతు పలికారు. వెనువెంటనే మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం కూడా చేశారు. ఈ క్రమంలో పార్టీపై పట్టు కోసం మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు రెండు వర్గాలు లేఖలు రాశాయి. తాజాగా పార్టీ నేతలంతా తమ వెంటే ఉన్నారని నిరూపించుకునేందుకు రెండు వర్గాల నేతలు పార్టీ సమావేశానికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే శరద్‌పవార్‌కు అండగా ఉందాం రమ్మంటూ పార్టీ శ్రేణులను సుప్రియా సూలె అభ్యర్థించారు. బిజెపిలో నేతలు 75 ఏళ్లకే పదవీ విరమణ తీసుకుంటారని, మీకు 83 ఏళ్లున్నాయి. మీరు రిటైర్ అవుతున్నారా? లేదా? చెప్పాలని ఎన్సీపి అధినేత శరద్‌పవార్‌ను అజిత్ పవార్ ప్రశ్నించారు. అజిత్ వ్యాఖ్యలపై ఎంపి సుప్రియా సూలే ఘాటుగా స్పందించారు. సైరస్ పూనావాలా వయసు 84 అని, ఇప్పటికి ఆయన పనిచేస్తున్నారని, అమితాబ్ బచ్చన్ 82 ఏళ్ల వయసులోను నడటిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇక శరద్‌పవార్ తనకు మాత్రమే తండ్రి కాదని, ఎన్సీపి కార్యకర్తలందరికీ తండ్రిలాంటివాడు అని అన్నారు. నీకు కావాల్సి న వారి మీద మాటల దాడి చేసుకో, కానీ నా తండ్రిపై కాదని మండిపడ్డారు. ఎన్సీపీని అవినీతి పార్టీ అంటూ బిజెపి విమర్శలు చేసిందని, ఇప్పుడు తమ పార్టీలోని ఓ వర్గంతో ఎలా జత కట్టిందని ప్రశ్నించారు. తన మద్దతుదారులతో భేటీ సందర్భంగా శరద్‌పవార్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ఓపెన్ కమ్యూనికేషన్ లేదని సామాన్యుడి మనోభావాలను అర్థం చేసుకోవాలంటే మైదానంలోకి వెళ్లాలని మండిపడ్డారు. ప్రధాని అంటే దేశానికి ప్రాతినిథ్యం వహించాలని, కానీ ఒక పార్టీకి కాదని విమర్శించారు. ఎన్సీపీ నేతలపై కేసులు ఉంటే ప్రభుత్వంలో ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. పివి నరిసింహారావు, మన్మోహన్ హాయంలో ఎంపిలు తమ నియోజకవర్గ సమస్యలపై సమావేశాల్లో మాట్లాడేవారని ఇప్పుడు అలాంటిదేమీ లేదన్నారు. సంప్రదింపులు లేకుండానే నిర్ణయాలు జరిగిపోతున్నాయని, ఇది అప్రజాస్వామికమన్నారు. పార్టీ గుర్తును ఎవరూ లాక్కోలేరని, నాయకులు, కార్యకర్తలు దాని గురించి ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. మీరు నన్ను గురువు అంటున్నారు. నేనే మీకు స్ఫూర్తి అంటున్నారు. అలాంటప్పుడు తనను ఎలా నిర్లక్ష్యం చేశారని నిలదీశారు.

## అమెరికాలో పోలీసు దాష్టీకం - మహిళను కిందపడేసి కాలితో అదిమిపట్టి దాడి చేసిన పోలీస్

**వాషింగ్టన్, జులై 5:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి జార్జ్ ఫ్లాయిడ్ తరహా ఘటన చోటుచేసుకుంది. భర్త అరెస్టును వీడియో తీసిన ఓ మహిళపై పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారు. ఆమె ఫోన్ లాక్కుని నేలపైకి తోసి, మోకాలితో అదిమిపట్టి దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఆమె కళ్లలో పెప్పర్‌స్ప్రే కొట్టారు. ఈ దిగ్భ్రాంతికర ఘటన కాలిఫోర్నియాలో చోటుచేసుకుంది. లాస్‌ఏంజిల్స్‌లోని లాంకాస్టర్ ప్రాంతంలో వింకో గ్రాసరీ స్టోర్ బయట జూన్ 24న ఘటన చోటుచేసుకుంది. ఈ స్టోర్‌లో దొంగతనం చేశారన్న ఆరోపణలతో ఓ నల్లజాతి దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే తమను తప్పుడు కేసులో ఇరికించారని ఆ జంట ఆరోపించింది. ఈ క్రమంలోనే భర్త చేతికి పోలీసులు సంకెళ్లు వేస్తుండగా ఆ తతంగాన్ని ఆయన భార్య తన ఫోన్లో రికార్డ్ చేసింది. ఇది చూసిన ఓ పోలీస్ అధికారి వెంటనే ఆమె వద్దకు దూసుకెళ్లి ఆమె చేతిలోని ఫోన్‌ను లాక్కుని ఆమెను లాక్కెళ్లి నేలపైకి తోసేశాడు. ఆమె ఎక్కడికీ వెళ్లకుండా మోకాలితో అదిమిపట్టి దారుణంగా ప్రవర్తించాడు. ఆ తర్వాత తన వద్ద ఉన్న పెప్పర్ స్ప్రేను ఆమె కళ్లల్లో కొట్టారు. దీంతో తీవ్ర మంటతో ఆమె విల విలలాడింది. కళ్లముందే తన భార్యను హింసించడం చూసి ఆవేదనకు గురై ఆమె భర్త ఆమెను ఏం చేయొద్దు ఆమె క్యాన్సర్‌తో బాధపడుతుంది అంటూ పోలీసులను ప్రాధేయపడ్డాడు. ఈ ఘటనను స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది కాస్త వైరల్ అయింది. దీనిపై లాస్‌ఏంజిల్స్ కౌంటీ షెరిఫ్ విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది. ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని, అందువల్ల దీనిపై ఇప్పుడు ఎలాంటి స్పష్టతనివ్వలేమని తెలిపింది. పోలీసులు ప్రజలను ఎప్పుడూ గౌరవించాలి. వారితో మర్యాదగా వ్యవహరించాలి. ఈ నిబంధనలను పాటించని సిబ్బందిపై మేం తప్పక చర్యలు తీసుకుంటాం. ఈ ఘటనలో పారదర్శకంగాఉండేందుకు సదరు పోలీస్ అధికారి బాడీక్యామ్ వీడియోను కూడా విడుదల చేశాం అని కౌంటీ షెరిఫ్ విభాగం వెల్లడించింది. కొన్ని కారణాల దృష్ట్యా ఘటనకు పాల్పడిన పోలీసు అధికారుల వివరాలను బయటపెట్టలేదు. అయితే వారిని ప్రస్తుతానికి ఫీల్డ్ విధుల నుంచి తప్పించి దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా 2020లో మినియాపోలీస్ నగరంలో పోలీసుల కర్కశత్వానికి ఆఫ్రో, అమెరికన్ జార్జ్ ఫ్లాయిడ్ మరణించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉన్న అతడిపై ఓ పోలీసు దాడి చేసిన అతడి మెడను మోకాలితో అదిమిపట్టాడు. దీంతో ఊపిరాడక జార్జ్ మృతిచెందాడు. ఈ ఘటన అప్పట్లో సంచనం సృష్టించింది. ఫ్లాయిడ్ మరణానికి జాతి వివక్షే కారణమని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి.




# తీస్ హాజారి కోర్టులో న్యాయవాది కాల్పులు

**న్యూఢిల్లీ,జులై 5:** దేశరాజధానిలోని తీస్‌హాజారి కోర్టు పశ్చిమ విభాగంలో న్యాయవాదులే కాల్పులకు తెగబడ్డారు. పార్కింగ్ ఛాంబర్లపరంగా చెలరేగిన వివాదం చివరకు కాల్పులకు దారితీసింది. ఈ సంఘటనతో న్యాయవాదులమధ్య రెండు చీలికలు ఏర్పడ్డాయి. మనిష్‌శర్మ అనే న్యాయవాది తనవద్ద ఉన్న పిస్టల్‌తో కాల్పులు జరిపినట్లు తేలింది. ఈ న్యాయవాది తీస్‌హాజారి కోర్టులోని న్యాయవాదుల సంఘానికి సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఉన్నారు. తనతో ఉన్న కార్యదర్శి అతుల్‌శర్మతో తనకు కేటాయించిన ఛాంబర్, పార్కింగ్ అంశాలపై వివాదం చెలరేగి ఆతర్వాత కాల్పులకు దారితీసింది. బార్‌కౌన్సిల్ ఢిల్లీఛైర్మన్ కెకె మనన్ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. సమగ్ర విచారణ జరుపుతామని, ఆయుధాలకు లైసెన్స్ ఉన్నదీ లేనిదీ కూడా విచారణచేస్తామని తెలిపారు. లైసెన్సు లు ఉన్న ఆయుధాలే అయినా కూడా ఏ ఒక్క న్యాయవాది లేదా ఏ ఒక్కరు కూడా కోర్టు ప్రాంగణంలోనికి తుపాకులతో ప్రవేశించకూడదని నిబంధనలున్నాయన్నారు. అలాగే మనిష్‌శర్మ లైసెన్సు ను సస్పెండ్‌చేస్తున్నట్లు ఢిల్లీ బార్‌కౌన్సి ల్ వెల్లడించింది. ఢిల్లీ జాయింట్ సిపి సెంట్రల్ రేంజ్ పర్మసిత్యా మాట్లాడుతూ అన్నికోణాల్లోను దర్యాప్తుచేస్తామని, ఎవ్వరినీ ఇప్పటివరకూ అదుపులోకి తీసుకోలేదని తెలిపారు. కోర్టు ఆవరణలోనికి ఆయుధాలు ఎలా వచ్చాయన్న అంశంపై ముందు ఆరాతీస్తున్నట్లు తెలిపారు. గతంలోజరిగిన సంఘటనల్లో కనీసం ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. వీరిలో ఒక మహిళ కూడా ఉంది. ఢిల్లీలోని సాకేత్ కోర్టులో ఈసంఘటన చోటుచేసుకుంది. ఢిల్లీపోలీస్, క్రైమ్‌బ్రాంచ్ ఇందుకు సంబంధించి కాల్పులు జరిపిన నిందితుడిని సాకేత్ కోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. అయితే తీవ్రంగా గాయపడిన మహిళ అనేక మోసం చేసిన కేసులు ఉన్నాయని, కాల్పులుజరిపిన రాజేంద్రఝా సాకేత్‌కోర్టులో న్యాయవాది అనికాల్పులుజరిపిన సమయంలో న్యాయవాది యూనిఫాంలోనే ఉన్నాడని పోలీసులు



## జపొరిజియా అణువిద్యుత్ కేంద్రంలో పేలుళ్లకు రష్యా కుట్ర!

**కీవ్, జులై5:** ఐరోపాలోనే అతిపెద్ద అణువిద్యుత్ కేంద్రమైన జపొరిజియాలో పేలుళ్లను జరిపేందుకు రష్యా దళాలు ప్రయత్నిస్తున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆరోపించారు. అణు రియాక్టర్లకు అత్యంత సమీపంలోనే పేలుడు పదార్థాలను అమర్చాయని వెల్లడించారు. నీపర్ నది ఒడ్డున ఉన్న ఈ నగరం ప్రస్తుతం రష్యా దళాల ఆధీనంలో ఉన్న విషయం తెలిసిందే. ఇక్కడి అణుకేంద్రంలో పేలుడు పదార్థాలను పోలిన వస్తువులను ప్లాంట్ పైకప్పునకు అమర్చినట్లు ఓ ఆంగ్లపత్రిక కథనాన్ని ఉటంకిస్తూ జెలెన్స్కీ పేర్కొన్నారు. వీటిని పవర్ యూనిట్లకు అత్యంత సమీపంలోనే అమర్చారన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా తాను ఈ విషయం చెబుతున్నట్లు వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో భేటీ అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ ప్లాంట్‌కు పొంచి ఉన్న అతిపెద్ద ముప్పు రష్యానే అని జెలెన్స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అణుకేంద్రం నుంచి రేడియేషన్‌ను లీక్ చేసే ముప్పు కూడా పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



మరోవైపు ఉక్రెయిన్ సైన్యం కూడా ఇటువంటి ప్రకటనే చేసింది. అణుప్లాంట్‌లోని మూడు, నాలుగు రియాక్టర్ల లోని పైభాగంలో పేలుడు పదార్థాలు అమర్చినట్లు వెల్లడించింది. భవిష్యత్తు ఈ పరిణామాలను ఎదుర్కోనడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. ఈ అణు రియాక్టర్లను వారే ధ్వంసం చేస్తారు.

# రైతుల సొమ్ము స్వాహాచేస్తున్న వైఎస్సార్సీ నేతలు

## రైతుబీమా పరిహారం పంపిణీలో చిన్నచూపు

## కడప, కర్నూలు జిల్లాలకు ఎక్కువ పరిహారం, మిగిలిన జిల్లాల రైతులకు అన్యాయం

## ప్రభుత్వం సమాధానం చెప్పాలి: మాజీ మంత్రి ఆలపాటి డిమాండ్

**అమరావతి, జూలై5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలకు ముందు రైతుని రాజుని చేస్తానని, రైతు భరోసా కేంద్రాలతో వ్యవసాయాన్ని పండగలా మారుస్తానని గొప్పలు చెప్పిన జగన్‌రెడ్డి, నాలుగేళ్ల పాలనలో కేంద్రప్రభుత్వం ఇచ్చే రైతుభరోసా సొమ్ముపంపిణీకి బటన్ నొక్కటానికే పరిమితమయ్యారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. .గతంలో పంటల బీమా కింద చంద్రబాబు ప్రభుత్వం రైతులకు రూ.4,700 కోట్లు చెల్లించిందని అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో 9 పర్యాయాలు రైతులు పంటలను నష్టపోయినా , 50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా, రైతులకు అందిన సాయం అరకొరే అని అన్నారు. ప్రకాశంజిల్లా ముండ్లమూరు మండలం, పసుపుగల్లు గ్రామంలో భానుమొక్కల లక్ష్మిరెడ్డి అనే రైతు ఎకరా 15 సెంట్లలో వరిసాగు చేసి నష్టపోయాడని,



ఆ రైతుకి జగన్ ప్రభుత్వమిచ్చిన పంటనష్ట పరిహారం కేవలం రూ.36.50 పైసలు అని అన్నారు. అదే గ్రామానికి చెందిన పిచ్చయ్య అనే రైతుకి 2 ఎకరాలకు రూ.64 పరిహారం ఇచ్చారన్నారు.. జగన్ ఆయన ప్రభుత్వం ఎకరా వరిపైరుకి ఇచ్చిన పరిహారంతో కేజీ బియనం కూడ రావటం లేదన్నారు. ఈ విషయం జగన్‌రెడ్డికి తెలియదా ? అని ప్రశ్నించారు. అయ్యోలక్ష్మణా అని రాష్ట్ర రైతాంగం ప్రకృతి విపత్తులకు గురై అలమటిస్తుంటే, జగన్‌రెడ్డి ఎంతమంది రైతులకు న్యాయం చేశారని అన్నారు.. రాష్ట్రంలో 21 జిల్లాల్లో అరకొరగానే పంటల బీమా పరిహారం అందించారని అన్నారు.. 9 జిల్లాల్లో రూ.కోటి లోపు మాత్రమే ఈప్రభుత్వం చెల్లించిందని అన్నారు. కడప, కర్నూలు జిల్లాలకు మాత్రమే సిఎం పంటల బీమా సాయం అందించి, మిగతా జిల్లాల రైతాంగాన్ని చిన్నచూపు చూడటం ఎంతవరకు సబబు అని అన్నారు. ఏవిధమైన అంచనాలు, లెక్కలతో ఆ రెండు జిల్లాలకు వాతా వరణ అధారిత, దిగుబడి ఆధారిత పంటల బీమా పరిహారం సిఎం అందించారని అన్నారు. ఈ-క్రాప్ వివరాల్లో అధికారులు చూపుతున్న పంటలు ఒకలా ఉంటే, క్షేత్రస్థాయిలో రైతులు సాగుచేస్తున్న పంటలు మరోలా ఉంటున్నాయని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో సంబంధం లేకుండా ఎవరు ఈక్రాప్ నమోదు చేస్తున్నారు? రాష్ట్రంలో లేని రైతుల పేర్లు ఈ క్రాప్‌లో నమోదుచేస్తూ న్యాయంగా రైతులకు దక్కాల్సిన సొమ్మును ఎవరు దిగమింగుతున్నారో సిఎంకు తెలియదా? అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం అప్పుల్లో కూరుకుపోతూ, నాలుగేళ్లలో 98శాతం రైతు కుటుంబాలను అప్పుల ఊబిలో పడేసిందన్నారు. ఒక్కో రైతు తలసరి అప్పు రూ.2.45 లక్షలకు చేర్చిందని అన్నారు. రోజు రోజుకీ రైతు పరిస్థితి దిగజారి పోవటానికి జగన్‌రెడ్డి చేతగానితనంకారణమన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు పెరిగిపోయి, రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటే సాయం ఏ మూలకన్నారు.

## చంద్రబాబు మూసివేసిన చిత్తూరు డెయిరీని జగన్ పునరుద్ధరించారు

### - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త** ప్రయోజనాలు కోసం తెలుగుదేశం పాలకులు నిర్లక్ష్యం చేసి మూసివేసిన వాటిని తిరిగి ప్రాణం పోసీ సీఎం జగన్ పునరుద్ధరిస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. ప్రజలకు ఆరోగ్యపరంగా ఎంతగానో ప్రయోజనం చేకుర్చే 108అంబులెన్స్ లు చిత్తూరు డెయిరీని చంద్రబాబు మూసివేస్తే వాటిని జగన్మోహన్‌రెడ్డి తిరిగి పునరుద్ధరించారని అన్నారు. కొంతమంది రైతు వ్యతిరేకులు 2003లో టీడీపీ హయాంలో హెరిటేజ్ డెయిరీ ప్లాంట్ యాజమాన్యానికి లబ్ధిచేకూర్చేందుకు మూసివేసిన చిత్తూరు డెయిరీ పరిశ్రమను పునరుద్ధరించడం వల్ల ప్రయోజనం ఏయిటని అవగాహన లేమితో అడుగుతున్నారని అన్నారు. అక్కడ అమూల్ సంస్థ 380కోట్లు పెట్టుబడితో భారతదేశంలోనే అతిపెద్ద ఐస్‌క్రీం తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోందని 5వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు 2లక్షల మందికి పరోక్ష ఉపాధి 25లక్షల మంది పాల ఉత్పత్తి దారులకు మెరుగైన ఆదాయం అందు తుందని అన్నారు. దీంతో చిత్తూరులో పాడిపరిశ్రమ తిరిగి పుంజుకుంటుందని అన్నారు. చిత్తూరు జిల్లా తిరుగు ప్రయాణంలో సమస్యలు చెప్పుకున్న బాధితులకు సత్వరమే ప్రభుత్వం సాయం చేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారులకు ఆదేశించారని అన్నారు.

## రాష్ట్ర బిజెపి పగ్గాలు మహిళా నాయకురాలికి ఇవ్వటం అభినందనీయం

### మీడియా ప్రతినిధి కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి,జూలై 5 ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి పార్టీని వి జ య ం వ ధ ం లో నడుపుటకు, సమర్థవంతులైన, 9 సంవత్సరాలు పార్టీలో జవాబుదారి తనంతో పనిచేసిన మహిళా నాయకురాలికి మొదటి సారి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, అమిత్‌షాలు ప్రధానిని ఒప్పించి పగ్గాలు అప్పగించటం శుభపరిణామని రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ అన్నారు. బుధవారం శ్రీకాళహస్తిలో కొత్తగా నియమించబడిన అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి దేవి ప్లెక్సీలు కళ కళ లాడాయి. ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ కోలా ఆనంద్‌కుమార్ భారీ ఎత్తున ప్లెక్సీలు ఏర్పాటు చేసారు.రాష్ట్ర పార్టీలోనూ, అలాగే కేంద్ర మంత్రిగా పురంధరేశ్వరి దేవి సమర్థవంతంగా పని చేసారన్నారు. పట్టుదల, జవాబుదారి తనంతో వ్యవహారించే పురంధరేశ్వరి దేవికి రాష్ట్ర పగ్గాలు అప్పగించటం రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండాను ఎగురవేయటానికి ప్రయత్నిస్తున్నారని వివరించారు.రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకమైన అధ్యక్ష పగ్గాలను మొట్టమొదటి సారి ఓ మహిళలకు అందించటం అభినందనీయం అన్నారు.రాష్ట్రంలో రానున్న రోజుల్లో పార్టీ బలమైనదిగా ఎదగగలదన్నారు. నేడు రాష్ట్రంలో సత్యకుమార్,సిఎం రమేష్, వెంకటేష్,సుజనా చౌదరి లాంటి మహామహులున్నారన్నారు. అందరి నాయకత్వంలో రాబోవు రోజులో రాష్ట్రంలో బి జె పి జ ె ం డా న ు ఎగురవేయటానికి బిజెపి కేంద్ర నాయకత్వం పకడ్బందీగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.



దేశంలో బిజెపి హవా సాగుతుంది: భారత దేశంలో ప్రధాని నరేంద్ర మోది చరిష్మా పెరుగుతుందని అమిత్‌షా, జెపినడ్డాల సారధ్యంలో పార్టీ విజయపథంలో నడుపుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్ర ప్రదేశ్‌తో బోణి కొట్టడానికి పార్టీ బాధ్యతలను దగ్గుపాటి పురంధరేశ్వరి దేవికి అప్పగించారని కోలా ఆనంద్ వివరించారు.నియమనిబద్దతో పని చేసే జవాబుదారి తనం పురందరేశ్వరి దేవికి ఉందన్నారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమ, నియోజకవర్గ కో కన్వినర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి పట్టణాధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు, మండలాల అధ్యక్షులు నాగరాజు, వేదాం కృష్ణయ్య వివిధ స్థాయిలో నాయకులు పాల్గొన్నారు.

# దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

### - శ్రీనివాస చతుర్వేద హవనం ముగింపులో టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా వారంరోజులపాటు నిర్వహించిన శ్రీనివాస చతుర్వేద హవనం దేశం,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకుంటూ జరిపించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు చెప్పారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో వారంరోజులపాటు 32మంది రుత్వికులతో ప్రతిరోజూ ఉదయం నాలుగు వేదాలను పారాయణం చేశారని తెలిపారు. సాయంత్రం ప్రముఖ పండితులతో ధార్మిక ప్రవచనాలు,ఎస్వీ సంగీత కళాశాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారన్నారు. వారంరోజుల సదస్సు బుధవారం మధ్యాహ్నం మహాపూర్ణాహుతితో శాస్త్రోక్తంగా ముగిసింది. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ లోకకల్యాణం కోసం నిర్వహించిన ఈ హవనంలో తిరుపతివాసులు విశేషంగా పాల్గొన్నారని ,చతుర్వేద హవనాన్ని చక్కగా నిర్వహించిన అధికారులు, పండితులు, రుత్వికులకు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మప్రచారంలో భాగంగా శ్రీవేంకటేశ్వర ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలో చతుర్వేద హవనం నిర్వహించడం, భక్తులు వీక్షించి పునీతులయ్యారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి హవనాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, చతుర్వేద హవనం మార్గదర్శకుడు చిర్రావూరి శ్రీరామశర్మ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రోగ్రామింగ్ అధికారి ప్రశాంతి, వేదాధ్యయనసంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్‌ఆకెళ్ళవిభీషణశర్మ ,భక్తులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో వైద్య సేవలు అందించండి

### - రైల్వే ప్రిన్సిపాల్ సిఎండి డాక్టర్ సికె.వెంకటేశ్వర్లు

**గుంతకల్లు రైల్వే, జులై 5 ప్రభాతవార్త** రాయలసీమలోని ఏకైక డివిజనల్ రైల్వే ఆసుపత్రి అయిన, గుంతకల్లు రైల్వే డివిజనల్ ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది రైల్వే కార్మికుల, కార్మిక కుటుంబాల ఆరోగ్యమే ధ్యేయంగా సమన్వయంతో, నిబద్ధతతో కలిసి వైద్య సేవలు అందించాలని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సికె.వెంకటేశ్వర్లు కోరారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన గుంతకల్లుకు విచ్చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఎం కె.వెంకటరమణరెడ్డి, అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్‌లను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక రైల్వే ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ ఐసియు, వివిధ విభాగాలకు చెందిన వార్డులను, ఓపిడి బ్లాక్‌లను తనిఖీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశాన్ని ఆయన మాట్లాడుతూ.. గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రి తిరుపతిలోని సబ్ డివిజన్ ఆసుపత్రితోపాటు డివిజన్‌లోని ఆరోగ్య కేంద్రాల పనితీరును, రోగులకు సంబంధించిన గణాంకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైల్వే ఆసుపత్రిలో ఇటీవల కాలంలో చోటుచేసుకున్న వైఫల్యాలకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. వైద్యులు, పారామెడికల్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న సమయంలో, ఆలస్యం వహించకుండా నిత్యం అప్రమత్తంగా ఉంటూ మానవ స్ఫృహతో, బాధ్యతాయుతంగా ఎలాంటి ఇగోలకు, పట్టింపులకు తావివ్వకుండా ఎవరి విధులను వారు సవ్యంగా, సక్రమంగా నిర్వర్తిస్తూ రైల్వే ఆసుపత్రికి వచ్చే కార్మికుల, కార్మిక కుటుంబాలను కించపరిచే విధంగా, దురుసుగా విసుగించుకోకుండా, హర్ట్ అయ్యే విధంగా మాట్లాడకుండా, సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిఎంఎస్ ప్రభావతి గజలక్ష్మి, రైల్వే ఆసుపత్రి వైద్యులు డిఎంఓ మురళీమోహన్, శశికాంత్‌రెడ్డి, మధు కుమార్, పలువురు వైద్యులు, ఎఎన్ఓ ఈశ్వరమ్మ, చీఫ్ మ్యాట్రన్‌లు సుదర్శణమ్మ, సబిత, విజయలక్ష్మి, పద్మావతి, జిజి.థామస్, సిఎంఎస్ కార్యాలయ చీఫ్ ఆఫీసు సూపరింటెండెంట్ జహాంగీర్ బాషా, కార్యాలయం సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దాదాపు ఐదు వేలమంది రైల్వే కార్మికులు గల గుంతకల్లు డివిజన్ ప్రధాన కేంద్రంలోని, స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో గత కొన్ని నెలలుగా అత్యంత కీలకమైన జనరల్ సర్జన్, గైనకాలజిస్ట్ వంటి వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల కార్మికులు, కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని పేర్కొంటూ ఇటీవల కాలంలో చోటుచేసుకున్న వైఫల్యాలను దక్షణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రతినిధి బృందం పిసిఎండి డాక్టర్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లింది. రైల్వే కాలనీలకు సంబంధించి సిహెచ్ఐ కార్యాలయంలో 120 మంది సఫాయి కార్మికుల అవసరం ఉండగా 80 శాతం పోస్టులను భర్తీ చేయకుండా రద్దు చేయడంతో ప్రభుత్వం కేవలం 22 మంది సఫాయి సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారని, కాంట్రాక్టు నిర్ణీతకాల వ్యవధి దాటిపోవడం, రెన్యూవల్ చేయకపోవడం వల్ల రైల్వే కాలనీలలో చెత్త, చెదారం పేరుకుపోవడంతో అపరిశుభ్రత పరిస్థితుల్లో రైల్వే కార్మిక కుటుంబాలు దుర్గంధంల మధ్య జీవనం సాగిస్తున్నారన్నారు.



**ఇంద్రకీలాద్రి, జులై 5, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు, ఆషాడ మాసం పవిత్ర సారె సమర్పించుటకు బుధవారం విజయవాడ, ఆర్యవైశ్య బృందం 200 మంది, కృష్ణలంక నుండి శ్రీ సాయితీ డ్రస్సెస్ బృందం 150 మంది, విజయవాడ దుర్గ బృందం 100 మంది, ఇతర బృందాలు మొత్తం 1900 మందికి పైగా భక్తులు రాగా ఇంద్రకీలాద్రి ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, సభ్యులు బుద్దా రాంబాబు,

# దుర్గమ్మకు సారె సమర్పణలో భక్తుల సందడి

కట్టా సత్తయ్య, కేసరి నాగమణి మరియు అధికారులు, ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, వైదిక సిబ్బంది, అర్చకులు మరియు దేవస్థాన సిబ్బంది వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి పవిత్ర సారె సమర్పణ అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి దర్శనానంతరం, ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిరంతర అన్నదాన సేవకు విరాళముగా విజయవాడ, రామవరప్పాడు బడేవారి వీధికి చెందిన ఎ.కళ్యాణ్ సాయి సంతోష్ రూ.1,11,116/-లు విరాళమును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ'లకు అందచేయగా, దాతలకు అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం అందచేశారు.

# కర్ణాటకలో సమాంతర కాలువకు అనుమతి ఇవ్వాలి

### - సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

**అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో** ఎపి రైతుల ఆయకట్టుకు నిర్దేశించిన సాగునీరు సక్రమంగా రాకపోవడం కేంద్ర ప్రభుత్వం తప్పిదమని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ విమర్శించారు. తుంగభద్ర నుంచి ప్రతి ఏటా సముద్రంలోకి వదులుతున్న వరద నీటిని ఆయకట్టు ప్రాంతాలకు తరలించేందుకు కర్ణాటక నుంచి ఎపికి సమాంతర కాలువ నిర్మాణానికి ఆ ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, కర్ణాటకలో అక్రమంగా చేపట్టిన అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టు నిర్మాణం ఆపాలని సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలోబుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీఓ హోంలో ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, కడప జిల్లా సీపీఐ కార్యదర్శి గాలి చంద్ర, బళ్లారి జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి, సీపీఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి, సీపీఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ. తుంగభద్రా జలాశయం నుంచి బళ్లారి, రాయచూర్, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ఆయకట్టును నిర్దేశించిందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తప్పిదాలతో అందుకు కేటాయించిన నిఖర జలాలు ఏనాడూ సక్రమంగా రావడం లేదని ఏకరువు పెట్టారు. హెచ్ఎల్‌సి కెనాల్‌ను ఆధునీకరించక పోవడం, పూడికతీత లోపంతోపాటు కెనాల్‌కు ఇరువైపులా భారీగా గండ్లు ఏర్పడటంతోనే నీరు సక్రమంగా రావడం లేదన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం జరిగతే తుంగభద్ర జలాశయంలోకి చుక్క నీరు చేరదని దీంతో రాయచూరు, బళ్లారి, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల ఆయకట్టు ప్రాంతాలు ఎడారిగా మారుతాయని ఆవేదన వెలిబుచ్చారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఏటా సముద్రంలోకి పదులుతున్న నీరు ఆయకట్టు ప్రాంతాలకు తరలించేందుకు సమాంతర కాలువ అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 60 సంవత్సరాలుగా తుంగభద్రా నుంచి ప్రతి ఏటా వందల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలోకి వదులుతున్నారని స్పష్టం చేశారు. గత ఏడాది 513 టీఎంసీల వరద నీరు సముద్రంలోకి వృథాగా వదలడమే ఇందుకు నిదర్శనమని ఏకరువు పెట్టారు. తుంగభద్ర నుంచి వరద నీరు వృథాగా సముద్రంలోకి వదలకుండా ఆయకట్టు ప్రాంతాలకు తరలించేందుకు తుంగభద్ర వరద సమాంతర కాలువ నిర్మాణం జరగాల్సి ందేనని జగదీష్ పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాశయంపై అప్పర్ భద్రా నిర్మిస్తే బళ్లారి జిల్లాతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలకు తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. నీటి కేటాయింపుల్లో భాగంగా తుంగభద్ర నుంచి ఏపికి కేటాయించిన 32 టీఎంసీల నీరు ఏనాడూ సక్రమంగా వచ్చిన దాఖలాలు లేవని అసహనం వ్యక్తం చేశారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సాగుత్రాగునీటి కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బళ్లారి, రాయచూర్, కర్నూలు, కడప జిల్లాలో అన్ని వామపక్ష, ప్రతిపక్ష, ప్రతిపక్ష పార్టీలు, రైతు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిం చాలని, సీఎం జగన్ ఈ నెల 8న కళ్యాణదుర్గం రానున్న నేపథ్యంలో ఆయనను కలసి సమాంతర కాలువ ఉప యోగాన్ని వివరిం చేందుకు సమావేశంలో సిపిఐ జాఫర్ తీర్మాణాన్ని ప్రవేశ పెట్టారు. దీంతో జాఫర్ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, కార్యనిర్వహక కార్యదర్శి వన్నారెడ్డి, సీపీఎం అనుబంధం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణరాజారెడ్డి, నాగరాజు, రాజేష్‌గౌడ్, నాయకులు మనోహర్, రవీంద్ర, రమేష , శ్రీకాంత్, రాము, నీళ్లపాల రామకృష్ణ, అల్లిపిర, టిడిపి నాయకులు నాయుడు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రౌండ్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

## అడుగడుగునా గేట్లు - భక్తులకు తప్పని ఇక్కట్లు

### - ఇదీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో పరిస్థితి

**శ్రీకాళహస్తి,జూలై 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్యూలైన్ల రూపు రేఖలు మారాలి. అడుగడుగునా గేట్ల సంప్రదాయానికి స్వస్తి పలకాలి. సుదర్శనానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. అధికారుల ఆనాలోచిత నిర్ణయాలతో భక్తులు తిప్పలు పడుతున్నారు. అనాలోచిత విధానాలతో అధికారులు తీసుకున్న నిర్ణయాలతో ఏదైనా జరిగితే చిరుద్యోగుల్ని బాధ్యుల్ని చేస్తున్నారు. తిరుమలు, షిరిడి సాయి మందిర్‌కు రోజూ వేలాది మంది భక్తులు వస్తున్నా ఎక్కడా ఇబ్బంది లేకుండా దర్శనాలు చేసుకుంటున్నారు. కానీ



శ్రీకాళహస్తీశ్వరాలయంలో పారదర్శకత, జవాబుదారి తనం,క్రమశిక్షణ పేరుతో ఇఓలు అడుగడుగునా గేట్లు ఏర్పాటు చేస్తున్నారు.కానీ దళారుల దందా మాత్రం రోజు రోజుకు పెచ్చుపెరిగి పోతుంది. దాంతో భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో దళారుల కట్టడికి అడుగడుగునా గేట్లు ఏర్పాటు చేసారు.అధికారులు ఒక దారి కట్టడి చేస్తే దళారులు వంద దారుల్లో తమ దందాను సాగిస్తున్నారు. అధికారుల నిర్ణయాలు చిరుద్యోగులకు ఇబ్బందిగా మారింది. గతంలో ఒకే గేటు ఉండేది.కానీ నేడు అడుగడుగునా గేట్లు ఏర్పాటు చేసారు.దక్షిణ గోపురం నుంచి అద్దాల మండపం, కంచుగడప,దక్షిణామూర్తి,అలంకార మండపం,ధ్వజస్థభం, నటరాజస్వామి ఆలయం,అమ్మవారి ఆలయం వద్ద ఇలా రక రకాల గేట్లు ఏర్పాటు చేసారు.అద్దాల మండపం వద్ద గేట్ల వద్ద ప్రతి రోజూ విధి నిర్వహించే సిబ్బందికి దిన దినగండంగా మారింది. అక్కడ పని చేసే సిబ్బందిపై దళారులు దాడులకు పాల్పడుతున్నారు.ఇక కంచుగడప వద్ద గేటు వద్ద సెక్యూరిటి హోంగార్డులున్నా వారిపై కూడా దళారులదాడులు,హెచ్చరికలు తప్పటం లేదు. ఇక గురుదక్షిణామూర్తి గేటు వద్ద ఓ వైపు అతిధులు, మరో వైపు దొడ్డిదారిన వెళ్ళటానికి గేట్ల వద్ద దళారులు పొగు చేసిన వారితో గందరగోళంగా ఉంటుంది. స్వామికి నైవేద్యం తీసుకెళ్ళటానికి కూడా ఇబ్బందులు తప్పటం లేదు.ఇక సామాన్య భక్తులను ధ్వజస్థంభం వద్ద నుంచి అడ్డంగా క్యూలైన్ ఏర్పాటు చేసారు.దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఈ గేట్ల వల్ల సిబ్బందికి ఎక్కడేలని తలనొప్పి చోటు చేసుకుంది.స్వామి అమ్మవార్ల ఉత్స వర్లను ఊరేగింపుకు తీసుకువచ్చే సమయంలో,నైవేద్యం సమయంలో తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది.అతిధులను తీసుకెళ్ళాలన్నా ఇబ్బందులు తప్పటం లేదు. గతంలో ఆలయంలో ఒకే గేటు,ఓవర్‌బ్రిడ్డి ఉ ండేది.అది కంచుగడప నుంచి భక్తులు ప్రవేశిస్తే అభయవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తూర్పునకు ఓవర్ బ్రిడ్డిని ఏర్పాటు చేసారు.అప్పటిలో సజావుగా సాగేది. అప్పటిలో ఆలయంలో దళారుల దందా లేదు.మధ్యవర్తుల బాధ లేదు.కానీ నేడు దళారులే రెగ్యూలర్ సిబ్బందిని శాసించే పరిస్థితి చోటు చేసుకుంది. దాంతో పనిచేసే ఉద్యోగులు కూడా భయభ్రాంతులౌతున్నారు.ఇప్పటికైనా ఆలయాధికారులు ఇంజనీరింగ్ అదికారులు క్షుణ్ణంగా పరిశీలించి అడుగడుగునా గేట్ల సంప్రదాయానికి స్వస్తి చెప్పకుంటే భవిష్యత్తులో అధికారులే ఇబ్బందులు ఎదుర్కొక తప్పదనే వాస్తవాన్ని గ్రహించాలి.



## బస్సుయాత్ర విజయవంతం చేయండి

### మాజీ మంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూలై 5, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చివరి రోజులు దగ్గరపడ్డాయని, రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు పార్టీ శ్రేణులు కంకణధారులవ్వాలని, ఈనెల 7, 8, 9 తేదీల్లో జరుపతలబెట్టిన బస్సు యాత్రను విజయవంతం చెయ్యాలని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి బస్సు యాత్ర షెడ్యూల్‌ను వెల్లడించారు. 7వ తేదీన తిరువూరు నియోజకవర్గంలోని గంపలగూడెం మండలం తోటమూలలో బస్సుయాత్రకు శ్రీకారం చుడతామని అదే రోజు రాత్రికి విసన్నపేటకు చేరుకోవటంతో ఆరోజు యాత్ర ముగుస్తుందన్నారు. 8వ తేదీన చింతలపూడిలో యాత్ర ప్రారంభమై సాయంత్రానికి జి కొండూరు మీదుగా జక్కంపూడి వరకు కొనసాగుతుందన్నారు. 9వ తేదీన విజయవాడలోని చుట్టుకుంట వద్ద ప్రారంభం అవుతుందన్నారు. చివరి రోజు విజయవాడ తూర్పు నియోజకవర్గం కొత్తూరులోకి ప్రవేశించి చుట్టగుంట సెంటర్‌లో అదే రోజు బహిరంగ సభతో ఈజిల్లాలో బస్సుయాత్ర ముగుస్తుందన్నారు. మే 28వ తేదీన రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో అంశాలను, అలాగే ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఈయాత్రలో ప్రజలకు వివరిస్తామన్నారు. అలాగే మిగిలిన పథకాలన్నీ సక్రమంగా అమలుచేయటం సాధ్యం కాక స్వలాభంపైవున్న దృష్టితో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నోరు తెరిస్తే అబద్ధం చెప్పే సిఎం తన పరిపాలన నైజం ఎలా ఉంటుందో రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతి భద్రతలను గమనిస్తే అర్ధమవుతుందన్నారు. వాలంటీర్ల పేరుతో కార్యకర్తలను పెట్టుకుని ప్రజల సొమ్ము వారికి నెలకు రూ.5 వేల వంతున చెల్లిస్తూ తమ పార్టీ పనులు చేయించుకుంటున్న తీరు తెన్నులను ప్రతిచోట గమనించవచ్చునన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి వ్యవస్థలను ఏవిధంగా నాశనం చేశారో సుస్పష్టం అవుతుందని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తిరిగి జగన్మోహనరెడ్డికి అధికారం ఇవ్వకూడదన్నారు. అదే జరిగితే ఇక ఆంధ్రప్రదేశ్‌ను ఎవ్వరూ రక్షించలేరని ఆందోళన వ్యక్తంచేశారు. బస్సుయాత్రను దిగ్విజయం చేసేందుకు ఆయాప్రాంతాల పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని విజ్ఞప్తిచేశారు.

## సంక్షేమ పథకాలే సర్కారు పనితీరుకి కొలమానం

### డిప్యూటీ సిఎంతో అవురువాడ గ్రామస్తులు

**విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త** మాడుగుల మండలంలోని జాలంపల్లి సచివాలయం పరిధిలో గల శివారు గ్రామాలైన ఎల్. కొత్తపల్లి, గొప్పులపాలెం, మాడవీడు, సిరిపురం, గొప్పూరు, కుమ్మందాని పేట, కొర్ర మామిడిపాలెం, రావిపాలెం, పెద్ద పిట్టగడ్డ, చిన్న పిట్టగడ్డ, జారంపాలెం జూలంపల్లి, పాతూరు, కామకుంటం, కొండవీధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపలో తిరుగుతూ అన్ని గ్రామల్లో 12 రకాలైన పథకాల ద్వారా 3001 మందికి 16,79,42,00 కోట్ల రూపాయల సంక్షేమ లబ్ధిని చేకూర్చమని తెలిపారు. ప్రతి ఇంటికి మంచి నీరు అందించే దిశగా 2.3 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాలకు మంచినీరు అందిస్తున్నామని, అదేవిధంగా 69 మంది లబ్ధిదారులకు 1.24 కోట్ల రూపాయలతో జగనన్న ఇల్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. అనంతరం నలబై లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన సచిమాలయ భవనాన్ని ప్రారంభించారు.



జంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 20.9 లక్షల రూపాయలతోను, గొప్పుల పాలెంలో 12.75 లక్షల రూపాయలతో ఆధునికరించిన నాడు-నేడు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి మెరుగైన ప్రతిభ కనబరిచిన అంగన్వాడి కేంద్ర నిర్వాహకులను మంత్రి సన్మానించారు. నూతన అంగన్వాడి కేంద్రాలకు ప్రతిపాదన సిద్ధం చేయమని అధికారులను సూచన చేశారు. కొండ వీధి నుండి కామ కుంధం గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.



# కనివిని ఎరుగని రీతిలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు : మంత్రి రోజా

**తిరుపతి (క్రీడ), జూలై 5 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, యువత ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, దేశ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు గాంధీ జయంతి అక్టోబర్ 2న ప్రారంభించనున్నామని రాష్ట్ర యువజన అభ్యుదయ, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ఆర్కె రోజా అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక గ్రాండ్‌రిడ్జ్ హోటల్ నందు యూత్ సర్వీసెస్ అండ్ స్పోర్ట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి మోహన్, ఎండి హర్షవర్ధన్, సెట్విన్ సిఇఓ మురళీకృష్ణ, చీఫ్ కోచ్‌లతో పర్యాటక శాఖ మంత్రి ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రమంతా ప్రతి సచివాలయ స్థాయిలో 17 సంవత్సరాల వయస్సుపై బడిన యువతకు క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో అవకాశం కల్పించి అక్కడి నుండి మండల, అసెంబ్లీ, జిల్లా రాష్ట్ర స్థాయిల్లో ఎంపిక జరిగి ప్రతిభ కనబరిచిన వారికి రూ. 12 కోట్లతో నగదు బహుమతులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన క్రీడా కారులకు అందించనున్నామని ఆ మేరకు జిల్లా స్థాయి కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు కావాలని అన్నారు. 46 రోజులు పాటు జరిగే ఈ క్రీడా పోటీలు 2,99,000 జరగనున్నాయని అన్నారు. మరో రూ. 42 కోట్లతో క్రీడాకారులకు క్రీడా కిట్స్ అందించాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనదానికి యువ కోసం ప్రత్యేక యాప్ తయారు చేసి నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. క్రీడల్లో మాజీ క్రీడాకారులు, ప్రతిభావంతులు, అంబాసిడర్లు పాల్గొనేలా చూడాలని అన్నారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వ పాఠశాలలు క్రీడామైదానాలు సిద్ధం చేయాలని, ప్రభుత్వం పాఠశాల ఫిసికల్ డైరెక్టర్లు, భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహణ వుండాలని అన్నారు. చెన్నై ఐపిఎల్ లాగా ఆంధ్రా ఐపిఎల్‌క్రీడాకారులను తయారు చేయడానికి, విశాఖ, తిరుపతి, మంగళగిరి, రాజమంత్రి ప్రాంతాల్లో 20 ఎకరాలలో క్రికెట్ స్టేడియంలను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమీక్షలో క్రీడల చీఫ్ కోచ్‌లు బాలాజీ, సయ్యద్ సాహెబ్, వివిధ క్రీడల కోచ్‌లు, ఆర్కియాలజీ ఎడి శివకుమార్ పాల్గొన్నారు.

# జగన్‌మోహాన్‌రెడ్డిని ఏ విషయంలో ఆదర్శంగా తీసుకోవాలి?

## -మంత్రి రోజాకు జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్ ప్రశ్న

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 5 ప్రభాతవార్త:** నిన్నటి రోజున చిత్తూరులో ' అమూల్' డైరీ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె.రోజా మాట్లాడుతూ సిఎం జగన్ ఇన్స్పిరేషన్ స్టార్ అని,జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇమిటేషన్ స్టారని వ్యాఖ్యానించడాన్ని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్ తప్పుపట్టారు.ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన జనసైనికులతో కలిసి జగన్ దేనికి ఇన్స్పిరేషన్,అమూల్ బేబీ జగన్ అనే ప్లకార్డులను మీడియా ముందు ప్రదర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి సప్లై చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినందుకా,భార్య కోసం బాబాయిని లేపేసినందుకా,మద్యపాన నిషేధం చేస్తానని చేయకుండా లక్షల కోట్లు దోచుకున్నందుకా,కోడి కత్తి డ్రామా ఆడినందుకా,మూడు వేల మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా,మహిళలపై జరుగుతున్న హత్యలు,అత్యాచారాలు అరికట్టనందుకా,రాష్ట్రంలో ల్యాండ్, శాండ్,వైన్,మైన్, ఎర్రచందనం అక్రమ రవాణాలో లక్షల కోట్లు దోచుకున్నందుకా,విద్యుత్ ఛార్జీలు,బస్ ఛార్జీలు పెంచినందుకా? దేనిని చూసి పవన్‌కళ్యాణ్ జగన్‌ను చూసి ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి రోజాను సూటిగా ప్రశ్నించారు.జగన్ పాలనంతా అవినీతి,అరాచకం,అక్రమ కేసులు,భూకబ్జాలు ఇవే కదా.ఆయన పాలన చూసి ఇతర రాష్ట్రాల ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఎన్ని కోట్లు లంచంగా తీసుకుని అమూల్ సంస్థకు విజయా డైరీని లీజుకు ఇచ్చారో రోజా చెప్పాలన్నారు.చంద్రబాబునాయుడి పాల డైరీని ముట్టడిస్తామని చెప్పే నువ్వు..మంత్రి పెద్దిరెడ్డికి చెందిన శివశక్తి డైరీపై ముట్టడి చేసే దమ్ముందా అంటూ ఛాలెంజ్ విసిరారు.మీకు దమ్ముంటే 175 నియోజకవర్గాల్లో రోడ్లు వేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా మద్యపాన నిషేధం అమలు చేయాలని అప్పుడే మీది దమ్మున్న ప్రభుత్వమని మేము అంగీకరిస్తామన్నారు.జగన్‌కు చాక్లెట్లు ఇచ్చిన నీకు నగరి ప్రజలు బిస్కట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.6 నెలల తరువాత జబర్దస్త్ షోకు రెడీగా ఉండు అని రోజాకు సలహా ఇచ్చారు.ఇకనైనా మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని,లేకుంటే మా అధినేత చెప్పినట్లు మీ బతుకుల గురించి మేము మాట్లాడితే..మీ చెవల్లో నుండి రక్తాలు కారుతాయని హెచ్చరించారు.సమావేశంలో జనసైనికులు రాజారెడ్డి,ముక్కు సత్యవంతుడు,హేమకుమార్,కొండా రాజమోహన్,మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అక్రమ బంగారం, విదేశీ సిగరెట్లు పట్టివేత

**శంషాబాద్ జులై5,ప్రభాతవార్త:**రాజీవ్‌గాంధీ అంతర్జాతీయవిమానాశ్రయంలో బుధ వారం కోటి 37లక్షల విలువైన రెండు కిలోల 279 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్‌చేశారు.ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని గుర్తిం చిన కస్టమ్స్ అధికారులు దానిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితులుచాకచాక్యంగా అండర్ వేర్‌లో బంగారం దాచి తరలిస్తు న్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు.మరో కేసులో విదేశీ సిగరెట్లను అక్రమంగా తరలిస్తున్న ముఠాను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టుచేసి వారివద్ద లక్షకుపైగా విదేశీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. కాంబోడి యాకు చెందిన స్మగ్లర్లు విదేశీ సిగరేట్లను హైదరాబాద్‌కు తరలిస్తూ పట్టుబడ్డారు.



బిక్షగాడిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసులతో పాటు ఎపిపి ని సన్మానిస్తున్న కొత్వాల్ ఆనంద్

# బండి సంజయ్ మార్పు ఎందుకు?

## కెసిఆర్‌తో సౌమ్యంగా ఉండి సఖ్యత నెరపడానికా?

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జూలై 5 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సం జయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమి టని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి అధ్యక్షుడిగా నియమించి కెసిఆర్‌తో సౌమ్యంగా ఉండి సఖ్యత నెరవేర్చడానికా అంటూప్రశ్నించారు. డబ్బు వసూళ్ల కూడా బండి సంజయ్ మార్చడానికా అన్నారు. పుస్తులు అమ్మె నామినేషన్ వేసిన బండిసంజయ్ వందల కోట్లరూపాయల ప్రకట నలుఎలా ఇచ్చారని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు స్వయంగా ప్రశ్నించడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో రూ.500 కోట్ల రూపాయలు వసూలు చేశారని వార్తలు వస్తున్నాయని, ఈ వసూళ్ల బిజెపి అధిష్టాంన కనుసన్నలలో జరిగాయా అన్నది తేలాలి అన్నారు. తెలంగాణలో బిజెపి వ్యవహారాలు నడిపంఇంచిన మోడి, అమిత్ షా, నడ్డాల వైఫల్యానికి బండి సం జయ్ మార్పు నిదర్శనం అన్నారు. బిజెపి ప్రచార బాధ్యుడిగా నియమించిన ఈటల రాజేందర్‌తో బిజెపికి ఒరిగేది ఏమీ లేదన్నారు.

# పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలి : ఏఐటీయూసీ

**నగరి, జూలై 5 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పని చేసే గ్రీన్ అంబాసిడర్(క్లాప్ మిత్ర) కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సుమారు 20 నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.680 ప్రకారం పది వేల రూపాయలు జీతం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి సమావేశం బుధవారం నగరి ఏఐటీయూసీ కార్యాలయంలో యూనియన్ కార్యదర్శి గోవిందస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తూ గ్రామ ప్రజలను అనారోగ్యానికి గురి కాకుండా కాపాడుతూ చెత్తవాహనం పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు 20 నెలల పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు ఎస్సీ, ఎస్టీ కార్మికులు పని చేస్తున్నారని, దుమ్ము ధూళిలో పని చేస్తూ కార్మికులకు జీతాలు రాకపోయినా గ్రామ ప్రజలు ఆరోగ్యం కోసం నిరంతరం పని చేస్తున్నారు. కావున వెంటనే పెండింగ్‌లోఉన్న 20 నెలల జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగరి పట్టణ నాయకులు వేలన్, శేఖర్, బాషా, గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందస్వామి, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్ర, ఉపాధ్యక్షులు ఏసుపాదం, కృష్ణయ్య, గిరి, మురళి, దేశప్ప, జిల్లానాయకులు, అన్ని మండలాల నుంచి పాల్గొన్నారు.

# ఐదవ షెడ్యూల్‌లోకి ములుగు జిల్లాలోని 23 గ్రామాలు:హైకోర్టు

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** ఆదివాసీ గ్రామాలను ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తాయని హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. దీంతో ఆదివాసీల 75 ఏళ్ళ పాటు నిర్వహించిన పోరాటానికి ఫలితం దక్కినట్లయింది. రాష్ట్రంలోని ములుగు జిల్లా మంగపేట్ మండలంలోని 23 గ్రామాలు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తాయని ధర్మాసనం స్పష్టం చేసింది. చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బుధవారం దీనిపై తీర్పునిచ్చారు. ఆదివాసీల పోరాటానికి అనుకూలంగా హైకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించింది.రాజ్యాంగ పరిధిలోని ఐదవ షెడ్యూల్ పరిధి లోకి మంగపేట్ మండలంలోని 23గ్రామాలురావని ఆదివాసీయేతర రాజకీయ నేత లు హైకోర్టును ఆశ్రయించగా ఆదివాసీలకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

# నిబంధనలు అతిక్రమించిన.. 8 బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ షాక్

## మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు రూ.65 లక్షల పెనాల్టీ

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ దేశంలోని 8 బ్యాంకులకు ఒకేసారి భారీ షాక్ ఇచ్చింది. నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించి వాటికి భారీగా పెనాల్టీలు వేసింది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలకు సేవలు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌తో పాటు, టెక్‌టైల్స్ ట్రేడర్స్ కోపరేటివ్ బ్యాంక్, ఉజ్జైన్ నాగరిక్ సహకారి బ్యాంక్, పానిహటి కోపరేటివ్ బ్యాంక్, బెర్హాంపూర్ కోపరేటివ్ బ్యాంక్, సోలాపూర్ సిద్దేశ్వర కోపరేటివ్ బ్యాంక్, ఉత్తరప్రదేవ్ కోపరేటివ్ బ్యాంక్, ఉత్తరపర కోపరేటివ్ బ్యాంక్ ఉన్నాయి. సైబర్ సెక్యూరిటీ నిబంధనలను అతిక్రమించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు 65 లక్షల రూపాయల మేర పెనాల్టీ విధించింది. 2022 జనవరి నెలో హ్యాకర్లు బ్యాంక్ నుండి 12.48 కోట్ల రూపాయలను కొట్టేసిన విషయం తెలిసిందే. బ్యాంకు తప్పిదం వల్లే ఈ దోపిడీ జరిగినట్లు సైబర్ సెక్యూరిటీ పోలీసులు గుర్తించారు. దీంతో బ్యాంకుపై భారీ పెనాల్టీ వేసింది. అలాగే డిపాజిట్లపై వడ్డీ రేటు నిబంధ నలను ఉల్లంఘించినందున టెక్స్‌టైల్ ట్రేడర్స్ కోపరేటివ్ బ్యాంక్‌కు 4.5 లక్ష రూపాయలు, ఉత్తరపర కోపరేటివ్ బ్యాంక్‌కు 2.5 లక్షల రూపాయలు, కెవైసీ నిబంధనలు అతిక్రమణ నేపథ్యంలో సోలాపూర్ సిద్దేశ్వర్ సహకారి బ్యాంకుకు 1.5 లక్షల రూపాయలు, బెర్హాంపూర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకుకు 1లక్ష రూపాయలు, యూసీబీలు, కేవైసీ సంబంధిత నిబంధనలను అతిక్రమించినందున పనిహటి కోపరేటివ్ బ్యాంకుకు 2.5 లక్షల రూపాయలు, ఉత్తరప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు 26 లక్షల రూపాయలు జరిమానాను విధించింది.

# మేడారం జాతరకు రూ.75 కోట్లతో ప్రతిపాదనలు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. భక్తులకు తాగు నీరు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల వాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపా యలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50లక్షల రూపాయలు, పర్యాటకశాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీశాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

# సమాచార చట్టం కమిషనర్ల నియామకంపై హైకోర్టు అసంతృప్తి

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:**సమాచార కమిషనర్ల నియామకాల్లో జరుగు తున్న జాప్యంపై హైకోర్టు ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. సమాచార హక్కు చట్టం కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్ వంటివాటిని ఖాళీగా ఎందుకు పెడుతు న్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టింది. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణను చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ప్రసాద్ సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామ కానికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఈ నోటిఫికేషన్‌కు అగస్టు 4వ తేదీ వరకూ గడువు ఉందని తెలిపారు. దీనిపై ధర్మా సనం స్పందిస్తూ ఆర్టీఐ, హెచ్‌ఆర్సీ తదితర వాటికి సంబంధించిన నియామకాల విషయంలో జాప్యం సరికాదని వ్యాఖ్యానించింది. సమాచార కమిషనర్లు లేని పరిస్థితి తలెత్తవద్దని స్పష్టం చేసింది. ఈ నియామకంపై విచారణను అగస్టు 23కు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది.

# సిఆర్పీఎఫ్ భూమిలో నివాసితులకు అంతరాయం కలిగించొద్దు: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై5:** మియాపూర్ సీఆర్పీఎఫ్‌కు కేటాయించిన భూమిలో నివాసితులకు అంతరాయం కలిగించొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. మియాపూర్‌లో 40 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇటీవల సిఆర్పీఎఫ్‌కు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఈ భూమిలో 40 ఏళ్లుగా నివసి స్తున్న పేదలను ఖాళీ చేయించవద్దని పిల్ దాఖలైంది. వాదనలు విన్న ధర్మా సనం ఆగస్టు 23లోగా కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అప్పటి దాకా నివాసితులకు అంతరాయం కలిగించొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసులకు సన్మానం

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** నాంపల్లి, హబీబ్‌నగర్, బంజారాహిల్స్‌లలో నాలుగేళ్ల క్రితం రోడ్డుపై నిద్రపోతున్న ముగ్గురు బిక్షగాళ్లను తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన కేసులో మహమ్మద్ ఖాదర్ (46) అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు అతనికి కోర్టులో జీవిత ఖైదు శిక్ష పడే లా చేసిన అప్పటి నాంపల్లి ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా బంజారాహిల్స్, హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్లు నరేందర్, సైదాబాబులతో పాటు కానిస్టేబుళ్లు మహమ్మద్ హసీబ్ అహ్మద్, శివాజి, షేక్ ఖధీర్, గణేష్, సాయిప్రసాద్, భానుచందర్, నాలుగవ ఎంఎస్‌జె కోర్టులో అసి స్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవాణిలను కొత్వాల్ ఆనంద్ బుధవారం బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌రూంలో తన ఛాంబర్‌లో ఘనంగా సత్కరించారు. 2019 డిసెంబర్, జనవరి నెలల్లో ఈ మూడు హత్యలు జరిగాయి. ఈ హత్యలు అప్పట్లో సంచలనాలు రేపాయి. ఈ హత్యలను ఒకే వ్యక్తి చేయగా అతను సైకోగా తేలింది. చివరకు అతన్ని అరెస్టు చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయగా దీనిని విచారించిన నాంపల్లి నాలుగవ ఎంఎస్‌జె కోర్టు ఐదురోజుల క్రితం నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో పోలీ సులతో పాటు ఎపిపిని కొత్వాల్ ఆనంద్ సన్మానించడంతో పాటు అందరిని అభినందించారు.

# నరేంద్ర మోడీ బిసిలకు ఇప్పటి వరకు ఏం చేయలేదు

## కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** ప్రధానిమోడడి బిసిలకు ఇప్పటి వరకు ఏం చేయలేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు పేర్కొన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ పేదలకు ఇచ్చిన భూములను బిఆర్‌ఎస్ ప్రభుత్వం లాక్కుంటుందన్నాడు. బిసి జనగణన చేపడామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామి ఇచ్చారన్నారు. కెసిఆర్ విఆర్‌ఓ వ్యవస్థను రద్దు చేసి తహశీల్దార్‌కు పని లేకుండా చేశారన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 8న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సీఎం టూర్ కోఆర్డినేటర్ తలశీల రఘురామ్, మంత్రి ఉషాశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు.

# నేడు-రేపు తెలుగు రాష్ట్రాల్లో తిరిగే మరికొన్ని రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌లో జరుగుతున్న రైల్వే మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా ఈ నెల 06, 07 తేదీల్లో గురు, శుక్రవారాల్లో రెండు రోజులపాటు మరికొన్ని రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261ను, మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 డెమోఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 6న రద్దు చేశారు. అలాగే ఈ నెల 07న, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216 కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 07న దక్షిణ మ ధ్య రైల్వే రద్దు చేసింది.

# అర్యణ్యారోదనలేనా!

>> తాయా? అని కూడ ప్రశ్నించిందన్నారు. జాతిగర్వపడే ప్రాజెక్టు నిలిచిపోవటం మంచిదికాదని పిపిఏ నెత్తినోరు కొట్టుకుని చెప్పిందన్నారు.. కానీ సిఎంగా ఉన్న జగన్ మూర్ఖత్వంతో తాను అనుకున్నదే చేశారన్నారు..పోలవంలోని పవర్ ప్రాజెక్టును కొట్టేయాలన్న దుర్మార్గపు ఆలోచనతో స్పిల్‌వే పనులు, ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ పనులు చేస్తున్న సంస్థలను వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ప్రీక్లోజర్‌లోపెట్టిందన్నారు.. కేంద్ర మాజీ మంత్రి అల్లుడు, ఒక ఐఎఎస్ అధికారి సమక్షంలో జగన్‌రెడ్డి పోలవరం ప్రాజక్టు నిర్మాణంలో ఉన్న సంస్థను వెయ్యికోట్లు డిమాండ్ చేశారన్నారు.. తన తండ్రి చనిపోయిన తరుణంలోనే జగన్‌రెడ్డి ఇలా అడగటంపై చాలా మంది నివ్వెర పోయారన్నారు. తర్వాత కిరణ్ కుమార్‌రెడ్డి సిఎం అయ్యాక ప్రాజెక్టు వ్యయం రూ.2వేల కోట్లు పెంచి, మరలా టెండర్లు పిలిచారని అన్నారు. జగన్‌రెడ్డి పవర్‌ప్రాజెక్టును కొట్టేయాలని చూసి నిర్మాణ సంస్థలను భయపెట్టి, పనులు ఆగిపోయేలా చేయటం వల్లే ప్రాజెక్టు వ్యయం రూ.2వేల కోట్లు పెరిగిందన్నారు.

**రివర్స్ టెండరింగ్ డ్రామా:**

జగన్‌రెడ్డి ఆడిన రివర్స్ టెండరింగ్ డ్రామాతో, ఆయన అనుకున్న సంస్థకు రూ,3,500 కోట్లు ఎక్కువకు పనులు కట్టబెట్టారన్నారు. 2020 ఆగస్టులో వరదలకు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోతే, సెంట్రల్ వాటర్ కమిషన్, పీపీఏ చెప్పేవరకు జగన్‌రెడ్డి నిద్రపోయారని విమర్శించారు.. జగన్ ఆడిని రివర్స్ టెండరింగ్ డ్రామాలతో ఒకే ఏజన్సీకి ఒకే టెండర్‌ను కట్టబెట్టారని అన్నారు. రూ.2వేల కోట్లు ఆదాచేస్తున్నామని చెప్పి. రూ.3,500 కోట్లు ఎక్కువ కోట్ చేసిన సంస్థకు పనులు కట్టబెట్టారని దుయ్యబట్టారు. ఆ సంస్థకు ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అనుభవం లేదని, అనుభవంలేని సంస్థ నిర్వాకంతో పోలవరం ప్రాజెక్టులో టిడిపి ప్రభుత్వం నిర్మించిన డయాఫ్రమ్‌వాల్ 2029 ఆగస్టులో గోదావరిలో వచ్చిన వరదలకు కొట్టుకుపోయిందన్నారు.. సెంట్రల్ వాటర్ కమిషన్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ గుర్తించేవరక జగన్‌రెడ్డిగానీ, బుల్లెట్లు దింపుతానని వీరంగం వేసి అప్పటి రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఎవరూ గుర్తించేలేదని అన్నారు.. కమీషన్ల కోసం కక్కుర్తితో పోలవరం ప్రాజెక్టును, దానిలోని జలవిద్యుత్ ప్రాజెక్టును పూర్తిగా నాశనంచేశారన్నారు. పీపీఏ, కేంద్రప్రభుత్వం చెప్పినా వినకుండా జగన్‌రెడ్డి మూర్ఖంగా ముందుకెళ్లి కొత్తగా పనులు అప్పగించిన సంస్థ 15 నెలల వరకు ప్రాజెక్టు ప్రాంతంలో ఎలాంటి పనులు మొదలుపెట్టలేదన్నారు..అసలు రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి ఎక్కడున్నారని అన్నారు. పులిచింతల డ్యామ్ కొట్టుకుపోతే, ఏడాదిన్నర నుంచి దాన్ని బిగించలేని అసమర్థుడు అంబటి అని విమర్శించారు.. పులిచింతల డ్యామ్‌కు గేట్ పెట్టకపోవటానికి కారణం ఇసుక తవ్వకాల కోసమే అన్నారు. గుండ్లకమ్మప్రాజెక్టుకు కూడ అందుకే గేట్ పెట్టలేదని దుయ్యబట్టారు. అన్నమయ్య ప్రాజెక్టు డ్యామ్ కొట్టుకుపోతే సిఎం ఏం చేశారని, కడపజిల్లాలోని ప్రజలకే న్యాయం చేయలేని సిఎం రాష్ట్రానికి ఏం చేస్తారని అన్నారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయినదు కేంద్ర మంత్రి షెకావత్ ఎపి ప్రభుత్వానికి చీవాట్లు పెట్టారని దేవినేని గుర్తుచేశారు. జగన్ నిర్వాకంతో ఇపుడు పోలవరంలో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మించాలని కేంద్ర ఆలోచిస్తోందని అన్నారు. పోలవరం ద్రోహులుగా జగన్‌రెడ్డి, ఆయన పార్టీనేతలు చరిత్రలో నిలిచిపోతారన్నారు.

ఎపి అంటే 'అమరావతి', 'పోలవరం'..అని భావించి చంద్రబాబు ఈ రెండు నిర్మాణాలను శరవేగంగా జరిగేలా చూశారన్నారు.. రాజధాని అమరావతిని, పోలవరంను ఆయన రెండు కళ్లుగా భావించి వాటినిర్మాణాలు పూర్తయితే రాష్ట్రరూపురేఖలు మారిపోతాయని శ్రమించారని, కానీ జగన్ ప్రభుత్వం ఆ ఆశల్ని అడియాశలుగా మార్చి, రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. జగన్‌పాలనలో పోలవరం నిర్వాసితుల ఆర్తనాదాలు అరణ్య రోదనగానే మిగిలిపోయాయని అన్నారు.

# శరద్ పవార్ తొలగింపు

>> గుర్తించి ధృవీకరణ ఇవ్వాలని కోరారు. తమకు మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతున్నదని, 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురుఎమ్మెల్సీలు తమవైపే ఉన్నందున తమదే అసలు సిసలైన ఎన్సీపీ అని అజిత్ వెల్లడించారు. పార్టీని స్థాపించిన ఆద్యుడు శరద్‌పవార్‌ను పార్టీనుంచి తొలగించడం ఇపుడు మహారాజకీయాల్లో సంచలనం కలిగించింది. అయితే శరద్‌పవార్ మాత్రం ఇవేమీ తాను లెక్కచేయనని, పార్టీ ఎన్నికల గుర్తులు కూడా తమకే చెందుతాయన్నారు. తన మద్దతుదారులతో మాట్లాడుతూ ఎన్నికల గుర్తు పోతుందన్న ఆందోళన వద్దని భరోసా ఇచ్చారు. ఇపుడు ఎంతమంది ఎమ్మెల్యేలు తమతో ఉన్నారన్నదే చర్చనడుస్తోందని, అయితే తానేమీ ఈ విషయాలపైశ్రద్ధపెట్టలేదని, గతంలో మాకు 68 మంది ఎమ్మెల్యేలున్నారని, తాను కొంతకాలం బయటకు వెళ్లడంతో 62 మంది తమను వీడివెళ్లిపోయారని ఆసమయంలో నావద్ద కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని శరద్‌పవార్ గుర్తుచేసారు. ఎన్నికల్లో 62 మంది ఫిరాయింపుదారుల్లో కేవలం నలుగురు మాత్రమే వెనక్కిరాగలిగారని, మేం ఎన్నికల్లో కొత్తముఖాలతో గెలిచామని శరద్‌పవార్‌పేర్కొన్నారు. ఎవరైనాసరే రెబెల్ వర్గం తమ గుర్తును లాగేసుకుంటుందని భావిస్తుంటే నేను ఒక్కటే చెపుతున్నానని, పార్టీ గుర్తు మాతోనే ఉంటుందని, ఎక్కడికీ పోదని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని, నేనుసైతం గతంలో అనేక గుర్తులపై వేరువేరు ఎన్నికల్లో పోటీచేసిన అంశాన్ని శరద్‌పవార్ గుర్తుచేసారు.

# 4 రాష్ట్రాల పర్యటన

>> ప్రారంభిస్తారు.6760 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టునిర్మించారు. వారణాసి బిహెచ్‌యు క్యాంపస్‌లో పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ వృత్తిశిక్షన కేంద్రాన్ని సందరిశస్తారు. కర్సారా గ్రామంలో సింధౌరా పోలీస్‌స్టేషన్ క్వార్టర్లు, ఇతర వసతుల కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఇక 8వ తేదీ ప్రధానిమోడీ తెలంగాణలోని వరంగల్‌కు చేరుకుంటారు. అక్కడ జరిగే బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని వివిధప్రాజెక్టులకు శంకుస్థాసపనచేస్తారు. తెలంగాణలో 6100 విలువైన ప్రాజెక్టులకు భూమిపూజచేస్తారు. హైవే ప్రాజెక్టులే 5550కోట్లవరకూ ఉన్నాయి. కరీంనగర్ వరంగల్‌సెక్షన్ ఆధునీకరణ, రెండునుంచి నాలుగులేన్ల రహదారిగా మార్పునిర్మాణపనులను ప్రార:బిస్తారు. ఖాజీపేట్‌లో రైల్వే ఉత్పత్తియూనిట్‌కు శంకుస్థాపనచేస్తారు. సాయంత్రం 4.15 గంటలకు ప్రధానిమోడీ రాజస్థాన్‌లోని బికనీర్‌కు చేరుకుని 24,300 కోట్లతో రూపొందించిన అభివృద్ధిప్రాజెక్టులను ప్రారంభిస్తారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది.

## నాంపల్లి నియోజకవర్గం బోగస్ ఓట్లపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే నాంపల్లి నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. బుధవారం నాంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, టిపిసిసి ఉపాధ్యక్షులు నిరంజన్,కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ బృందం వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. నాంపల్లి నియోజక వర్గంలో నమోదైన బోగస్ ఓట్లపై వెంటనే విచారణ చేసి తొలగించాలని డిమాండ్ చేశారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# స్పెషల్ రివిజన్ పక్కగా నిర్వహించాలి


భీమవరం జూలై 5 ప్రభాతవార్త : స్పెషల్ సమ్మరీ రివిజన్, 2024 ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ స్పెషల్ సమ్మరీ రివిజన్, 2024 లో భాగంగా జిల్లా లోని ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ లతో సమీక్ష మరియు ఎన్నికల చట్టాల పైన, రివిజన్లో చేపట్టవలసిన కార్యక్రమాలపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసినటువంటి ఎస్ ఎస్ ఆర్ 2024 షెడ్యూల్ ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు ఫార్మ్ 6, 7, 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన విచారించి ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని సంబంధిత అధికారులను తెలిపారు. ఓటుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాల నుండి 21 సంవత్సరంల వయసు కలిగిన వారికి వయసు ధ్రువీకరణ పత్రాన్ని కూడా పరిశీలించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో బిఎల్ఓ లకు ఈఆర్ఓ లు జులై 20 లోపల శిక్షణ ఇవ్వాలన్నారు. బిఎల్వోలు హౌస్ టు హౌస్ వెరిఫికేషన్ జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు సమగ్రంగా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను సెప్టెంబర్ 29 లోపల పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అక్టోబర్ 28, 29 మరియు నవంబర్18,19 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంను జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మరియు ముఖ్యమైన కూడలిలో నిర్వహించాలన్నారు. 2024 జనవరి 5వ తేదీ నాటికి ఓటర్ల తుది జాబితాను ప్రచరణ చేయాలన్నారు. ఇ ఆర్ ఓ లు క్షేత్రస్థాయిలో బిఎల్ఓ లకు ఫారం 6,7,8, లపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఒకే ఇంటిలో పది ఓట్లకు మించి ఉన్న ఇండ్లను క్షేత్రస్థాయిలో త్వరితగతిన పర్యవేక్షించాలని ఆదేశించారు. రాబోయే నెలల్లో వచ్చే పర్వదినాలకు సంబంధించిన కార్యక్రమాల్లో ను, ఒక ప్రాంతానికి సంబంధించి జరిగే ఉత్సవాల్లోనూ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని




9వ పేజీలో

# గోదావరిని తోడేస్తున్న ఇసుక తోడేళ్లు

## రెచ్చిపోతున్న ఇసుక మాఫియా
## రాత్రింబవళ్లు అక్రమ రవాణా-పట్టించుకోని అధికారులు



ప్రభాతవార్త-కుక్కునూరు : ఏజెన్సీ మండల లో ఇసుక అక్రమరవాణా యదేచ్ఛగా సాగుతోంది. ఈ అక్రమ రవాణా ముడూవ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. రాత్రి పగలు తేడా లేకుండా తెలంగాణకు ఇక్కడ నుండి ఇసుకను తరలిస్తున్నారు. కుక్కునూరు మండలంలో ఇబ్రహీం పేట, వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామాల సమీపంలో గోదావరి నదిపై ఇసుకసురులు పడి అక్రమ రవాణా చేసి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఇక్కడి ఇసుకను .ఎలాంటి అనుమతులు లేకుండానే తెలంగాణకు యథేచ్ఛగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి తోడు గోదావరి నదిలో రాత్రికి రాత్రే కిలోమీటర్ మేరా అప్రోచ్ రోడ్ నిర్మించి సహజ వనరులను హద్దులు దాటించి తెలంగాణకు తరలించుకు పోతున్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో గిరిజన సోసెయిటీలు ద్వారా జెపీ కంపెనీ పేరుతో ఇసుక తవ్వకాలు చేపట్టారు. ఈ తవ్వకాలు వల్ల స్థానికులకు గాని, గిరిజనులకు గాని ఎలాంటి మేలు జరగడం లేదని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. ఇక్కడ వనరులను తెలాంగాణ ప్రాంతానికి చెందిన గిరిజనేతరులు అడ్డు ఏడుపు లేకుండా దోచుకు పోతుంటే సంబంధిత అధికారులు ఈ ర్యాపుల నిర్వాహన పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు, గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉంటే వేలేరుపాడు మండలం రుద్రంకోట ఇసుక ర్యాంప్ నుండి లారీలు ద్వారా ఇసుకను తరలిస్తుంటే వసంత వాడ గ్రామస్థులు లారీలను అడ్డుకొని "ఇసుక లారీలు తిరగడం వల్ల రహదార్లు పాడై పోయి మండల ప్రజలు ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులకు పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రావణా పై చర్యలు తీసుకొని ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని" మండలాల ప్రజలు కోరుతున్నారు.



# జగనన్న సురక్షతో ప్రతి సమస్యకు పరిష్కారం
# జడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ



పెదపాడు, జులై, 4 : ప్రభాతవార్త సంక్షేమ పథకాలను నూరుశాతం అర్హులకు అందించడమే 'జగనన్న సురక్ష' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం సత్యవోలు గ్రామంలోని ఘంటా వెంకట కనకం పార్వతమ్మ కల్యాణ మండపంలో మంగళవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ధ్రువీకరణ పత్రాలను చైర్ పర్సన్ అందించారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి, రైతుభరోసా, పెన్షన్లు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఆసరా, వంటి ఎన్నో సంక్షేమ పథకాలను పేదవారి సంక్షేమానికి అమలు చేస్తున్నదన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పథకాలు పేదవారిని గుర్తించి పథకాలు మంజూరు కాకపోవడానికి గల కారణం తెలుసుకుని, వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందించి సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుల, మత , ప్రాంతాలకు, పార్టీల కతీతంగా సంక్షేమ ఫలాలను అర్హులైన పేదలందరికీ అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పెదపాడు మండలంలో ఇల్లు లేని ప్రతీ నిరుపేదకు పక్కా గృహం అందించామన్నారు. వై ఎస్ ఆర్ సి పి బి.సి. సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని రీతిలో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సత్యవోలు గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సత్యవోలు గ్రామంలో అమ్మఒడి, రైతు భరోసా, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ కార్యాక్రమం ద్వారా 3. 33 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా కోటి రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు బత్తుల రత్నకుమారి, సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ళ సతీష్ చౌదరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అప్పన్న ప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ గోపి, ప్రభృతులు ప్రసంగించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమార్ రాజు, ఎంపిడిఓ ఎస్. నిర్మల జ్యోతి, సొసైటీ అధ్యక్షులు అక్కినేని రాజశేఖర్,

**ఉత్తమ విద్యార్థులకు బాసట**

'జగనన్న ఆణిముత్యాలు' అవార్డు సాధించడంలో ప్రతీ విద్యార్థీ పోటీ పడాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం సత్యవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించి అక్కడి విద్యార్థినులతో వారి విద్యా ప్రగతిని గురించి పద్మశ్రీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ పేదరికాన్ని పారద్రోలేది విద్య మాత్రమేనని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వేలాది కోట్ల రూపాయలు విద్యాభివృద్ధి ఖర్చు చేస్తున్నారన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన జగనన్న విద్యా కానుక, విదేశీ విద్యా దీవెన వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని, అంతేకాక నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రూపుదిద్దుతున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఎటువంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యా ప్రమాణాల స్థాయి పెరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత ప్రతిభ కనపరచిన విద్యాధినీ విద్యార్థులను గుర్తించి 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమం ద్వారా నగదు బహుమతిని అందించి, సత్కరిస్తున్నామన్నారు. ఈ అవార్డు సాదించేందుకు ప్రతీ విద్యార్థిని, విద్యార్థులు పోటీ పడాలన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి బి.సి. సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, తహసీల్దార్ విజయకుమార్ రాజు, ఎంపిడిఓ ఎస్. నిర్మల జ్యోతి, సొసైటీ అధ్యక్షులు అక్కినేని రాజశేఖర్, మండలాధ్యక్షురాలు బత్తుల రత్నకుమారి, సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ళ సతీష్ చౌదరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అప్పన్న ప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ గోపి, ప్రభృతులు పాల్గొన్నారు.



# బలుసులమ్మ అమ్మవారికి నేడు ఆషాడం సారె సమర్పణ

తాడేపల్లిగూడెం,జూలై05,ప్రభాతవార్త : ఆషాడ మాసం అమ్మవార్లకు ప్రీతిపాత్రం. ఈ మాసంలో అమ్మవార్లకు సారె సమర్పిస్తుంటారు. ఈ ఏడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవదాయ,ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అమ్మ వార్లకు ఆషాడం సారె సమర్పించే కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ ఇటీవల శ్రీశైలం భ్రమరాంబిక అమ్మ వారికి ఆషాడ మాసం సారె సమర్పించారు. ఈ నెల 6వ తేదీ గురువారం తాడేపల్లిగూడెం గ్రామ దేవత శ్రీ బలుసులమ్మ అమ్మ వారికి ఆషాడ మాసం సారె సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ తో పాటు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గంటారు. ఉదయం 10 గంటలకు మంత్రి కొట్టు సత్యనారాయణ నివాసం నుంచి మేళతాళాలు, వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా సాంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా వెళ్లి శ్రీ బలుసులమ్మ అమ్మ వారికి ఆషాడం సారె సమర్పించడం జరుగుతుంది. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు, అన్న సమారాధన ఉంటాయి.

**జగనన్న సురక్ష శిబిరానికి హాజరు కానున్న కలెక్టర్**

తాడేపల్లిగూడెం గ్రామ దేవత శ్రీ బలుసులమ్మ అమ్మ వారికి ఆషాడం సారె సమర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గననున్నారు. స్థానిక శ్రీ బలుసులమ్మ అమ్మ వారి కళ్యాణ మండపంలో జరిగే 7,8,9 వార్డుల జగనన్న సురక్ష శిబిరానికి హాజరవుతారు. శిబిరం జరుగుతున్న తీరును పరిశీలిస్తారు. అనంతరం అక్కడ నుంచి బయలుదేరి కొండ్రుప్రోలు మెట్ట మీద ఆర్-4 లే అవుట్ తదితర లే అవుట్లలో థర్డ్ ఆప్షన్ క్రింద నిర్మించనున్న సుమారు 150 జగనన్న ఇళ్లకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత కె.ఎస్.ఎన్. కాలనీ ముఖద్వారం, టిడ్కో గృహాలు ఎదురుగా జగనన్న ఇళ్ల కాలనీ ముఖద్వారాలకు శంఖుస్థాపనలు చేస్తారు. అక్కడ నుంచి కడకట్లలో నిర్మాణంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ పనులను పరిశీస్తారు.



# శ్రీనివాసపురానికి త్వరలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** గత నాలుగేళ్ళల్లో ప్రజల సమస్యలు పరిష్కరించామని,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ తెలిపారు. మండలంలో జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమం బుధవారం సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ బాబ్జీ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని అర్హులందరికీ అందిస్తున్నామని తెలిపారు. శ్రీనివాసపురంలో సచివాలయం, ఆర్బీకే, వెల్నెస్ సెంటర్ మూడు ఉన్న ఏ గ్రామమైనా ఉందేమో చూడాలన్నారు. తాటియాకుల పాలెంలో ట్యాంకర్ కట్టాం... బోరు వేయించి నీటి సౌకర్యం కల్పించామన్నారు. హైస్కూలులో నాలుగు భవనాలు నిర్మిస్తున్నామని, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. గ్రామ అభివృద్ధి జరగడానికి కారణం తానే అని ధీమగా తెలిపారు. సర్పంచ్గా,ఎమ్పీటీసీగా ఇప్పుడు జెడ్పీటీసీగా అభివృద్ధి చేసింది తానేనని పేర్కొన్నారు. శ్రీనివాసపురానికి త్వరలో జూనియర్ కళాశాల రానుందన్నారు. శ్రీనివాసపురం హైస్కూలులోనే మండలం మొత్తమ్మీద 10వ తరగతి 55 శాతం ఉత్తీర్ణులై ప్రతిభను కనబర్చిందన్నారు. అనంతరం సర్టిఫికెట్లు అందజేశారు. సభలో మండల ప్రత్యేకాధికారి రాము, ఎంపీపీ కొదమ జ్యోతి, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, ఎంపీడీవోకిరణ్కుమార్, ఎమ్పీటీసీ జుజ్జవరపు తాతారావు, డీటీ రమేష్,ఎంఈవో రాములు, అగ్రికల్చరల్ ఏవో పోశారావు, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారధి, పలువురు ఎమ్పీటీసీలు, సర్పంచ్లు పాల్గొన్నారు.

# నవ భారత నిర్మాణం యువతతో సాధ్యం

## సబ్ కలెక్టర్ సూర్య తేజ - వై. ఎన్ .కాలేజీ లో ఘనంగా ముగిసిన వేడుక





నరసాపురం ప్రభాతవార్త : నవ భారతం యువతతోనే సాధ్యం అని నరసాపురం సబ్ కలెక్టర్ యమ్. సూర్య తేజ అన్నారు. భారత ప్రభుత్వం క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర పశ్చిమగోదావరి మరియు నరసాపురం వై. ఎన్.కాలేజి వారి సంయుక్త అద్వర్యం లో యువ ఉత్సవ్ 2023 స్థానిక నరసాపురం వై. ఎన్ కాలేజి లో ఘనంగా జరిగింది. ఈ సందర్భముగా యువతకు అమ్రిత్ కాల్ యొక్క పంచ్ ప్రాణ్ అనే థీమ్ పెయింటింగ్, రైటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాస మరియు సాంస్కృతిక కార్యక్రమాలు లో పోటీలు నిర్వహించారు. అతిధులు ఈ కార్యక్రమమును జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద పటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిధిగా హాజరైన యమ్. సూర్య తేజ మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిత అని వారి శక్తిని మనం సరైన దారిలో ఉపయోగించడం ద్వారా భారతదేశాన్ని అగ్రగామిగా నిలపవచ్చున్నారు. యువత వారి నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుని, వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి యూత్ ఉత్సవాలు చక్కటి వేదికలు అని తెలియజేశారు. అలాగే నరసాపురం చైర్ పర్సన్ బి వెంకటరమణ జయరాజ్ మాట్లాడుతూ యువతలోని ప్రతిభను వెలికి తీసి వారిలో ఉత్తేజం నింపటానికి యువ ఉత్సవాలు వంటి వివిధ కార్యక్రమాలలో యువతను నిమగ్నం చేయడం ద్వారా జాతీయ స్థాయి వరకు తమ తమ ప్రతిభతో ప్రదర్శించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే ఈ యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని నెహ్రూయువ కేంద్ర సహకారం తో నిర్వహించడం ఎంతో సంతోషాన్నిస్తుంది అని, అలాగే విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు మానసికోల్లోసాన్ని ఇస్తాయని అన్నారు. ఈ యువ ఉత్సవ్ లో పాల్గొన్న యువతను ఆమె ప్రత్యేకముగా అభినందించారు. వై ఎన్. కళాశాలసెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా యువ కేంద్ర అధికారి దూలం కిషోర్, కళాశాల గవర్నమెంట్ బాడీ మెంబర్స్, శ్రీ చక్రవధానుల రెడ్డప్ప ద వేజీ,శ్రీ ఆర్ వి సుబ్బారావు,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏపీ, వి. అప్పారావు,కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ,వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ కనకారావు. కమ్యూనిటీ సెంటర్ కోఆర్డినేటర్ బి ఎన్ ఎస్ వి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ యస్ యాకోబు మరియు ఎన్సిసి షేక్ అలీషా నెహ్రయోకేంద్ర వాలంటీర్స్ ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది, మరియు కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# వాకర్స్ ట్రాక్ ప్రారంభం



అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి డిగ్రీ కళాశాల ఆటస్థలంలో కొత్తగా ఏర్పాటుచేసిన వాకర్స్ ట్రాక్ ను అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు ప్రారంభించారు .కళాశాల యాజమాన్యం సహకారంతో 2 లక్షలతో ట్రాక్ అభివృద్ధి చేయగా మండల పరిషత్ నిధులు నుండి లక్ష రూపాయలు ట్రాక్ అభివృద్ధికి ఇవ్వనున్నట్లు ఎంపిపి మక్కా తెలిపారు. .మనిషి జీవితంలో వ్యాయామం తప్పని సరిఅని అన్నారు. వాకర్స్ మేట్స్ సంఘ అధ్యక్షుడు సింగంశెట్టి హరిశ్చంద్ర ప్రసాద్ నడక ప్రాధాన్యతను వివరించారు .విద్యాశాఖ రిటైర్డ్ ఆర్జేడీ బెందుకూరి ప్రవీణ్ రాయ్ వ్యాయామం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందన్నారు. కందుల గాబ్రియేల్ తదితరులు మాట్లాడారు .

# సుబ్బారాయుడికి విశేష పూజలు





.అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవాలయంలో ఆడి కృత్తిక కావడి ఉత్సవంలో భాగంగా దీక్ష చేపట్టిన భక్తులచే స్వామివారికి విశేష పూజలు జరిపారు .ఆలయ అర్చకులు ఐలూరి రామం , కృష్ణ మూర్తి ఆధ్వరంలో అర్చనలు అనంతరం ఆలయ ప్రాంగణంలో నృత్యాలు చేసారు .ఈ నెల 13 న దీక్ష విరమణ కార్యక్రమం లో భాగంగా ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహిస్తారు .విశేష పూజా కార్యక్రమాలు జరుపుతారు .

# క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు

అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి మండలం అత్తిలి గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్రికెట్ టోర్నమెంట్ 2023 యంగ్ పవర్ స్టార్ టీం ఆధ్వర్యంలో జరిగిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో మొదటి స్థానం పొందిన సా వీరవాసరం టీంకు 50వేల నగదు , 2వ స్థానం పొందిన తణుకు టీముకు 20 వేలు 3వ స్థానం పొందిన కుంచనపల్లి టీం కు 10 వేలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు , అత్తిలి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్ , జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ దిరిశాల వెంకట్ ,తణుకు టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ , జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీటీల పేరుతో చీట్ చేసిన ఇరింకి గంగారత్నంపై కేసు నమోదు చేస్తాం

ఉండి. జులై 5.ప్రభాతవార్త : మాయ మాటలతో ,మోసపూరిత వాగ్దానాలతో చీటీల పేరుతో మహిళలను చీట్ చేసిన ఇరింకి గంగారత్నంపై విచారణ చేసి కేసు నమోదు చేస్తామని ఉండి ఎస్సై గంగాధర్ రావు తెలిపారు.పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి . మండల కేంద్రమైన ఉండి సీతారాంపేటకు చెందిన ఇరుంకి గంగారత్నం స్థానిక గ్రామంలోని మహిళలను చిట్టీల పేరుతో మాయ మాటలు చెప్పి చిట్టీలను కట్టించుకుంది .అధిక వడ్డీలు బోనసలుఆశచూపి మహిళలను సీట్ చేసింది .గంగారత్నం మోసపూరిత మాటలకు మోసపోయిన మహిళలు సుమారు రూ పది లక్షల నుండి 15 లక్షలు వరకు చిట్టీలు కట్టారు.కట్టిన చిట్టీలకు గంగారత్నం సొమ్ములు చెల్లించకపోవడంతో మోసపోయామని గ్రహించిన మహిళలు లబోదిబోమంటూ కన్నీరు మున్నీరయ్యారు .చిట్టీలు కట్టిన మహిళలు ఎన్నిసార్లు అడిగినా గంగారత్నం వేగ వేత ధోరణి లో పొగరుగా సమాధానం చెప్పటంతో ఇక లాభం లేదని గ్రహించిన నడిపూడి దుర్గాభవాని స్థానిక ఎస్సై గంగాధర కు గంగారత్నంపై బుధవారం ఫిర్యాదు చేశారు .ఫిర్యాదు పై స్పందించిన ఎస్ఐ గంగాధర్ తగు విచారణ చేసి కేసు నమోదు చేస్తామని ఫిర్యాదుదారునికి హామీ ఇచ్చారు .

# లాస్కర్ పోస్టులను వెంటనే భర్తీచేయాలి



భీమవరం జూలై 5 ప్రభాతవార్త : గ్రామాల్లో రైతులకు అనుసంధానంగా ఉన్న లస్కర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈరోజు స్థానిక సిఐటియు కార్యాలయంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తిగా నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన జిల్లా సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ మాట్లాడుతూ సాగునీటి కాలువలు మురుగు కాలువలు ఆధునీకరణ పనులు చేపట్టకపోవడంతో సాగునీరు అందగా ఇంకా నారుమళ్లు వేసే పరిస్థితిలో రైతాంగం ఉన్నారని విమర్శించారు. జిల్లాలో 350 పోస్టులకు గాను 47 పోస్టులు మాత్రమే మిగతా వాటిలో 197మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నప్పటికీ వాళ్లకు కేవలం 10,500 రూపాయలు జీతం ఇవ్వటంతో వాళ్ళందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న 300 పోస్టులు భక్తితో పాటు వాళ్లకి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వ గాని రైతులకు అవసరమయ్యే ఇరిగేషన్ విషయంలో డ్రైనేజీ విషయంలో డిపార్ట్మెంట్లో ఉన్న పోస్టుల విషయంలో ప్రభుత్వం వెనకబడి ఉన్నదని అన్నారు. సహకార సంఘాన్ని నిర్వీర్యం చేయడం కోసం తీసుకు వచ్చిన జీవో 254 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాలను బలోపేతం చేసి ఎరువులు పురుగుమందులు ఇవ్వాలని గత పంట తాలూకు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వెంటనే చెల్లించాలని కోరారు. రైతాంగ సమస్యలపై జిల్లాలో ఉన్న అన్ని రైతు సంఘాల సమన్వయంతో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీలకతీతంగా రైతులందరూ కలిసి రావాలని గిట్టుబాటు ధరలు పంట నష్ట పరిహారాలు కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు, చిర్లా పుల్లారెడ్డి, సహాయ కార్యదర్శి కిలారి తవిటి నాయుడు, చె ల్లబోయిన వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

# ప్రతిభావంతులకు ప్రతిభ పురస్కారాలు



భీమవరం జులై 5 ప్రభాతవార్త : ప్రతిభను ప్రోత్సహిస్తే మిగిలిన వారికి స్ఫూర్తి అని, ప్రతిభ పాటవాలకు విద్య ప్రగతికి విద్యార్థి పాటుపడిన నాడే విలువైన జీవితాన్ని పొందుతాడని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నందమూరి రాజేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేజీఅర్ఎల్ డిగ్రీ కళాశాలలోని ప్రతిభావంతులకు ప్రతిభ పురస్కారాలను అందించారు. కేజీఅర్ఎల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మెంటే హరినాథ్ బాబు, ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ ఐ శ్రీరామచంద్రమూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ మాట్లాడుతూ ఆస్తులను పంచుకోగలము గానీ ప్రతిభను పంచుకోలేమని, ప్రాంతీయ బేధం లేకుండా ప్రతి విద్యాలయంలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు ఈ విధంగా ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ క్రమశిక్షణ చిత్తశుద్ధి విద్యార్థులు కలిగి ఉండాలని, డిగ్రీలో ప్రతిభ కనబరిచిన 24 మందికి మెడల్స్, ప్రశంసా పత్రాలను అందించామని తెలిపారు. తెలుగు హెచ్ వొడి నాచు శ్రీవల్లీ, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ జ్యోతి, సుధాకర్, మట్లపూడి ఆంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు..

## అఖిలభారత యువజన సమైక్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ల కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలి



లింగపాలెం (చింతలపూడి )ప్రభాతవార్త జూలై 5....ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకై జులై ఆరో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తుర్లపాటి రాజు పిలుపునిచ్చారు ధర్నా వాల్పోస్టర్ను ఈరోజు చింతలపూడిలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పోస్టు భర్తీ చేయాలని మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 55 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని గ్రూప్ 2 పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిలిమ్స్లో అర్హత పొందిన అభ్యర్థులతో ఫిజికల్ ఈవెంట్ నిర్వహించాలని ఎంప్లాయిమెంట్ ఆఫీసులో నిరుద్యోగుల పేర్లు నమోదు ప్రారంభించి నెలకు పదివేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ మెటీరియల్స్ అందించాలని ఈ డిమాండ్లతో రేపు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు పోస్టర్ ఆవిష్కరణలో ఏఐవైఎఫ్ నాయకులు వడ్డే రామారావు పండగ శేఖర్ నక్క వంశీ ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు తో ర్లపాటి బాబు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ రాష్ట్ర అధ్యరాలిగా పురందేశ్వరి నియామకం పట్ల హర్షం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి నియామకం కావడం పట్ల బీజేపీ ఏలూరు జిల్లా ధార్మిక కన్వీనర్ కొప్పాక శ్రీనివాసరావు బుధవారం హర్షం ప్రకటించారు. జంగారెడ్డిగూడెంలో ఆయన విలేఖ‌ర్లతో మాట్లాడారు. పశ్చిమగోదావరి జిల్లా బీజేపీ ధార్మిక సెల్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొనే సత్తా ఒక్క పార్టీ బీజేపీ అని, అలా ఎదుర్కొనే సత్తా ఉన్న నాయకురాలు పురందేశ్వరి అని పేర్కొన్నారు. ప్రస్తుతం వైసీపీకి ప్రత్యామ్నాయం బీజేపీనే అని, బీజేపీ ఆలోచించి తీసుకున్న కేంద్ర నాయకత్వం నిర్ణక్ష్మం రాబోయే రోజుల్లో సత్ఫలితాలు ఇస్తుందని అనడంలో సందేహం లేదన్నారు. అటు ఎన్టీఆర్ ఇటు బీజేపీ ఆశయాలు రెండూ కలబోసి ప్రజల్లోకి తీసుకొని వెళ్ళగలిగే సామర్థ్యం ఉన్న నాయకురాలు పురందేశ్వరియే అని కొప్పాక శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు.

## రైతులకు వ్యతిరేక మూడు చట్టాలను కేంద్రం రద్దు చేయాలి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా రైతులకు వ్యతిరేకమైన మూడు చట్టాలు రద్దుపై నిర్ణయం తీసుకోని కారణంగా ఎలక్ట్రిసిటీ బిల్లు 2020, రైతు పొలాల మోటార్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మోటార్లను బిగించే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ఉన్న 500లకు పైగా రైతు సంఘాల కూటమి సంయుక్తంగా కిసాన్ మోర్చా ఈ నెల 30వ తేదిన రైతు సంఘాలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టాలని నిర్ణయించినట్లు రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు బుధవారం తెలిపారు. విజయవాడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ కమిటి అత్యవసర సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర, జాతీయ రైతు సంఘాల సమన్నవయ కమిటీల ఆధ్వర్యంలో ఈ సమావేశంలో చర్చలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు వడ్డీ శోభనాద్రీశ్వరరావు, వివిధ కమ్యూనిస్టు పార్టీల రైతు సంఘాల నేతలు, అబ్దుల్ గఫూనెర్, వెంకటరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారని ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు జంగారెడ్డిగూడెంలో మీడియాకు తెలిపారు.

## శ్రీనివాసపురానికి త్వరలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** గత నాలుగేళ్ళల్లో ప్రజల సమస్యలు పరిష్కరించామని,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ తెలిపారు. మండలంలో జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమం బుధవారం సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ బాబ్జీ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని అర్హులందరికీ అందిస్తున్నామని తెలిపారు. శ్రీనివాసపురంలో సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్ మూడు ఉన్న ఏ గ్రామమైనా ఉందేమో చూడాలన్నారు. తాటియాకుల పాలెంలో ట్యాంకర్ కట్టాం... బోరు వేయించి నీటి సౌకర్యం కల్పించామన్నారు. హైస్కూలులో నాలుగు భవనాలు నిర్మిస్తున్నామని, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. గ్రామ అభివృద్ధి జరగడానికి కారణం తానే అని ధీమగా తెలిపారు. సర్పంచ్‌గా,ఎమ్పీటీసీగా ఇప్పుడు జెడ్పీటీసీగా అభివృద్ధి చేసింది తానేనని పేర్కొన్నారు. శ్రీనివాసపురానికి త్వరలో జూనియర్ కళాశాల రానుందన్నారు. శ్రీనివాసపురం హైస్కూలులోనే మండలం మొత్తమ్మీద 10వ తరగతి 55 శాతం ఉత్తీర్ణులై ప్రతిభను కనబర్చిందన్నారు. అనంతరం సర్టిఫికెట్లు అందజేశారు. సభలో మండల ప్రత్యేకాధికారి రాము, ఎంపీపీ కొదమ జ్యోతి, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, ఎంపీడీవోకిరణ్‌కుమార్, ఎమ్పీటీసీ జుజ్జవరపు తాతారావు, డీటీ రమేష్,ఎంఈవో రాములు, అగ్రికల్చరల్ ఏవో పోశారావు, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారధి, పలువురు ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యలపై మంత్రి రాంబాబుతో సమావేశం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పోలవరం మహాపాదయాత్ర ఫలితంగా బుధవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును అమరావతిలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నాయకత్వంలో రాష్ట్ర, జిల్లా నాయకులు కలిసి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై వినతి పత్రం అందజేశామని సీపీఎం జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం విలేఖర్లకు తెలిపారు. రాష్ట్ర మంత్రితో, రాష్ట్ర ఉన్నతాధికారుల బృందంతో సీపీఎం నాయకులు నిర్వాసితుల సమస్యలపై చర్చలు జరిపామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి తదితరులు పాల్గొన్నారన్నారు.


# గోపన్నపాలెం వ్యాయామ కళాశాలకు రూ.5 లక్షలు విరాళం ప్రకటించిన తపన చౌదరి





ప్రభాతవార్త-ఏలూరు : గోపన్నపాలెం శ్రీ సీతారామ వ్యాయామ విద్యా కళాశాల అభివృద్ధికి తపన ఫౌండేషన్ తరపున రూ.5 లక్షల రూపాయలు అందజేయనున్నట్లు తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ప్రకటించారు. దెందులూరు మండలం గోపన్నపాలెంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ప్రాజెక్ట్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాజెక్ట్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేతుల మీదుగా వివిధ క్రీడ పోటీలను ప్రారంభించారు. రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ తదితర పోటీల్లో విజేతలకు బహుమతులను గారపాటి చౌదరి, రేణుక దంపతుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గారపాటి చౌదరి మాట్లాడుతూ వ్యాయామం చేస్తే ఆరోగ్యవంతులుగా ఉండి ఎంచుకున్న రంగంలో ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన గోపన్నపాలెం వ్యాయామ విద్య కళాశాల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తపన ఫౌండేషన్ తరపున 5 లక్షల రూపాయలు విరాళం అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గోపన్నపాలెం సర్పంచ్ నాగమల్లేశ్వరి, గోపన్నపాలెం వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ నతానియేల్, ఏలూరు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గిరిబాబు, గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నిర్మల కుమారి, బుట్టాయిగూడెం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ మహేందర్ రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, ప్రాజెక్ట్ సెక్రటరీ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



పెనుమంట్ర, జులై-05, ప్రభాతవార్త: పెనుమంట్ర మండల మానవత నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మార్టేరు శ్రీ వేణుగోపాలస్వామి ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగింది. మానవత మండల అధ్యక్షులుగా బాణాల శ్రీనివాసరావు, కార్యదర్శిగా బండి ప్రసాద్, ట్రెజరేర్ శ్రీనివాసులు మురళీకృష్ణ నియమితులయ్యారు. గత సంవత్సరం అధ్యక్షులుగా పనిచేసిన చిర్ల శ్రీనివాస రెడ్డి ని ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడిగా ఆయన చేసిన పలుసేవ కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు. ముఖ్య అతిథిగా వరి పరిశోధన కేంద్రం సహా సంచాలకులు భరత లక్ష్మీ, జడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి, పెనుగొండ రామ చంద్ర రాజు, రత్నస్ డెంటల్ డాక్టర్ డా. మేడపాటి మురళి జోగిరెడ్డి, మానవత తణుకు అధ్యక్షులు గమిని రాంబాబు, మానవత జిల్లా నెంబర్ కొత్త సత్యనారాయణ మూర్తి, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల అధ్యక్షులను ఒకేసారి మార్చడం బాధాకరం : కాపుసంక్షేమసేన

ప్రభాతవార్త-ఏలూరు : కాపు సామాజిక వర్గానికి చెందిన తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షులను ఇద్దరినీ మార్చడం పట్ల కాపు సంక్షేమసేన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల వెల్ఫేర్ వింగ్ కమిటీ సభ్యులు పులి శ్రీరాములు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో కాపులు రాజ్యాధికారం సాధించే అవకాశాన్ని భారతీయ జనతాపార్టీ పోగొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. బండి సంజయ్ చేసిన తప్పేమిటో చెప్పాలని పులి శ్రీరాములు డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో దొరల దాష్టీకాన్ని తట్టుకుని ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పనిచేసిన బండి సంజయ్ కు న్యాయం చేయాలని కాపు సంక్షేమసేన డిమాండ్ చేసింది.

## పేరుపాలెం సౌత్ గ్రామంలో జగనన్న సురక్ష ఎంపీ డివో ఉండ్రు

మొగల్తూరు జూలై 5 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలం లోని పేరుపాలెం సౌత్ గ్రామం ఒకటి సచివాలయం, రెండు సచివాలయం, మొగల్తూరు మూడు సచివాలయం లో బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉండ్రు బాబ్జి రాజు నిర్వహించామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అర్హులైన అభ్యర్థుల సంక్షేమ అందేలా చూడాలని సచివాలయ సిబ్బంది ని వాలంట్రీల కోరారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## స్పెషల్ రివిజన్ పక్కగా నిర్వహించాలి

విస్తృతంగా చేపట్టాలన్నారు. ఓటర్ల నమోదుకు వివిధ ప్రచార సాధనాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. ఓటర్లను సుమోటోగా తొలగించకుండా పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఎలెక్టోరల్ రోల్, అవసరమైన పోలింగ్ స్టేషన్ల మార్పు తదితర అంశాలపై కూడా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పైన పేర్కొన్న కార్యక్రమాలన్నిటిని ఎంతో క్షుణ్ణంగా మరియు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. 2019 ఎన్నికల కంటే రాబోయే ఎన్నికల్లో ఓటింగ్ సరళి పెంచేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీమతి కె.కృష్ణవేణి, నరసాపురం సబ్ కలెక్టర్ ఎం. సూర్య తేజ, భీమవరం ఆర్డీవో దాసిరాజు, జిల్లాలోని ఇ ఆర్ ఓ లు, ఎ ఇ ఆర్ ఓ లు డిప్యూటీ తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా చిరస్మరణీయులు : ముప్పిడి సంపత్

తాడేపల్లిగూడెం,జూలై05,ప్రభాతవార్త : కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా చిరస్మరణీయులని మాజీ వైకాపా జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. రంగా జయంతి సందర్భంగా తాడేపల్లిగూడెం రూరల్ మండలం కడియద్ద గ్రామంలోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ రంగా ధైర్య,సాహసాలకు పెట్టింది పేరు అన్నారు. ఆయన భౌతికంగా దూరమై దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ రంగా ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి మోహన రంగా ఆ సామాజిక వర్గంతో పాటు ముఖ్యంగా బి.సి., ఎస్.సి, ఎస్.టి., మైనారిటీల కోసం పని చేసేవారన్నారు. ఈ కారణంగానే రంగాను అందరూ ఆదరిస్తారన్నారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడం ద్వారా రంగాకు ఘనమైన నివాళులు అర్పించాలని సంపత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు యాతం బూరయ్య, దారపురెడ్డి శ్రీనివాసరావు, గట్టిం సాంబయ్య, కొండపల్లి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గన్నారు.

## అరుణాచలానికి ప్రత్యేక బస్సు సౌకర్యం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆగస్టు 1వ తేదిన అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జంగాడ్డిగూడెం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సు బయల్దేరుతుందని డిపో మేనేజర్ గంగాధరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు ఈ నెల 30వ తేది రాత్రి 7.30 గంటలకు జంగారెడ్డిగూడెం నుంచి బయల్దేరి 31వ తేది తెల్లవారు జామున శ్రీకాళహస్తి చేరుకుని, అక్కడ నుంచి కాణిపాకం, శ్రీపురం క్షేత్రాల మీదుగా రాత్రికి అరుణాచలం చేరుకుంటుందన్నారు. 1వ తేది పౌర్ణమి రోజున దర్శనం అనంతరం అరుణాచలంలో బయల్దేరి ఆగస్టు 2వ తేది ఉదయం జంగారెడ్డిగూడెం చేరుకుంటుందన్నారు. టిక్కెట్ ధర రూ.2800లని, ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకుఓవాలని కోరారు. వివరాలకు 9959225489, 9491019150లను సంప్రదించాలని సూచించారు.

## గుర్వాయిగూడెంలో బేవరేజెస్ వేవ్ బాటిలింగ్ యూనిట్ ప్రారంభం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేయబడిన మంచినీటి సౌకర్యాన్ని అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే కాకుండా బేవరెజెస్ పై కూడా ఉందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని గుర్వాయిగూడెంలో బుధవారం అధునాతనంగా నిర్మించబడిన ఎస్ఆర్‌కె బేవరేజెస్ వేవ్ బాటిలింగ్ యూనిట్‌ను ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజియన్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ, వామిశెట్టి హరిబాబు, యూనిట్ నిర్వాహకులు శ్రీహర్స, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టెన్నపాలెంలో జగనన్న సురక్ష



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జగనన్న సురక్ష క్యాంపులకు విశేష ఆదరణ లభిస్తుంది. మండలంలోని పట్టెన్నపాలెంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, తహసీల్దార్ స్లీవ జోజి, వైసీపీ నాయకులు పసుపులేటి నాగార్జున, సర్పంచ్ పసుపులేటి రత్నకుమారి, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారధి, వామిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి : ఇఫ్టు




ప్రభాతవార్త-ఏలూరు : భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 12న చలో విజయవాడ రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు తిరిగి అమలు చేయాలని కోరుతూ ఈ నెల 12న విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఐఎఫ్టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమిటీ సమావేశం బుధవారం ఏలూరు ఇఫ్టు కార్యాలయంలో అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికులకు గత చంద్రబాబు ప్రభుత్వం గానీ, నేటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంగాని తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సంక్షేమ పథకాలను నిలిపివేసి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసారని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నిర్మాణరంగ కార్మికుల నిధులు వారి సంక్షేమానికే ఖర్చు పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వాడుకున్న నిధులు తిరిగి బోర్డుకు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్మాణరంగ కార్మికులకు ప్రభుత్వం జీవో నెంబర్ 215 ద్వారా నిలిపి వేసిన సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలనీ, ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్మాణ కార్మికుల నిధులను స్వాధీనం చేసుకోవాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విజయవాడలో సదస్సు జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను, కార్మిక చట్టాల రద్దును వ్యతిరేకిస్తూ ఈ నెల 7న విజయవాడలో జరిగే కేంద్ర కార్మిక సంఘాల సదస్సుకు జిల్లా కార్మిక వర్గం హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 9న క్విట్ ఇండియా డే సందర్భంగా విజయవాడలో భారీ ర్యాలీ ఉంటుందని ఆయన వివరించారు. సమావేశంలో హమాలీ, మోటార్, అంగన్వాడి, ఎంపిహెచ్ఎ తదితర రంగాల సమస్యల గురించి చర్చించి నిర్ణయాలు చేశారు. ఇఫ్టు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ మోడి-షా సర్కారు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అరికట్టే విధంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పి. నాగేశ్వరరావు, ఎస్.రామ్మోహన్, జిల్లా సహాయ కార్యదర్శులు మామిడి దానవరప్రసాద్, ఇ.గ్రీష్మ కుమార్, యర్రా శ్రీనివాసరావు, కోశాధికారి ఎం.నాగరాజు కమిటీ సభ్యులు జి.రాంబాబు, ఎం. అప్పారావు, డిఎం.రాము, వి.పద్మ, బి.రమణ, రాచీటి జాన్, పెద్ది శెట్టి గంగరాజు, ఎన్.నెహ్రూ బాబు, కాకర్ల శ్రీను, ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష క్యాంపులను సంవర్ధవంతంగా నిర్వహించాలి ... జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు.



భీమవరం జులై 5 ప్రభాతవార్త : బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి జగనన్న సురక్ష, రీ సర్వే, సి సి ఆర్ సి కార్డులు జారీ తదితర అంశాలపై మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులలో ఎన్ని టోకెన్లు ఇచ్చారు, వాటి ప్రకారం ప్రజలకు వివిధ ధ్రువపత్రాలు అందజేశారా, వాటిని ఆన్లైన్ లో నమోదు చేశారా మండలాలు, మునిసిపాలిటీల వారీగా జిల్లా జాయింట్ కలెక్టరు సమిక్షించారు. జిల్లాలో పలు మండలాలలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సర్వీస్ రిక్వెస్ట్ లు తక్కువగా ఉన్నాయని జాయింట్ కలెక్టర్ సంబంధిత ప్రత్యేక అధికారులను ప్రశ్నించారు, సచివాలయం వాలంటీర్లు కచ్చితంగా ప్రజల ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వివరించి వారి సర్వీస్ రిక్వెస్ట్ ను అడిగి తెలుసుకుని ధ్రువపత్రాలను జారీ చేయాలన్నారు. సచివాలయం వాలంటీర్లకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ క్యాంపెయిన్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి నిర్దేశించిన 11 సర్వీసులు కాక ఇతర సర్వీసులలో వచ్చిన రిక్వెస్ట్ లను కూడా వేరు వేరు నివేదికలుగా జిల్లా కలెక్టరేట్ కు పంపాలని ఆయన తెలిపారు. సిసిఆర్సి కార్డులు జారీ చేసే విషయంలో పలు గ్రామాలలో వచ్చిన ఫలితాలు ఆశాజనకంగా లేవని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలని ఆయన అన్నారు. ఇచ్చిన గడువులో పనులు వెనువెంటనే పూర్తి చేయాలన్నారు. రీ సర్వేలో 21 రోజులలో పూర్తిచేయాలని సంబంధిత తహసిల్దార్ ల వద్ద ఆలస్యం అయితే ఇచ్చిన గడువులో పూర్తి చేయలేమని జాయింట్ కలెక్టర్ అన్నారు. వీఆర్వో లాగిన్ పూర్తి అయిన వెంటనే ఫార్మేట్ జనరేట్ చేయాలని, 15 రోజుల్లోగా మార్పులు చేర్పులు చేసి సబ్ కలెక్టర్ లాగిన్ కు పంపాలని తదుపరి అప్రూవల్ కు జాయింట్ కలెక్టర్ లాగిన్ వస్తాయని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టరు యం.సూర్య తేజ, ఆర్డీవో దాసిరాజు, డి ఎల్ డి వో కె.సి. హెచ్ అప్పారావు, జిల్లాలోని వివిధ శాఖలు అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కళాశాలలో5.6.7.8. చదువుతున్న విద్యార్ధులకు ప్రవేశాలు.

చింతలపూడి ప్రభాతవార్త జూలై 5.: ఆంధ్రప్రదేశ్ గురుకుల విశ్వవిద్యాలయముల సంస్థ నిర్వహించబడుతున్న 12 మైనారిటీ కళాశాలలో5. 6. 7. 8. తరగతులకు 3 మైనార్టీ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్కు 2023- 2024 విద్య సంవత్సరంలో ఏ విధమైన ప్రవేశ పరీక్షలులేకుండా నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆన్లైన్.. హెచ్ టి టి పి ఎస్. // ఏపీ ఆర్ ఎస్ ఏపీ సి ఎఫ్ ఎస్. ఐ ఎన్ ద్వారా దరఖాస్తు పతము తీసుకొని దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలు (విద్యార్థి తల్లి మరియు తండ్రి ) ఆధార్ కార్డ్ తల్లి యొక్క అకౌంట్ బుక్ మొదటి పేజీ సమర్పించగలరని సంబంధిత పాఠశాలకు ముందుగా వెళ్లిన వారికి అర్హత మేరకు వందనాలకు వెంటనే ప్రవేశాలు కల్పించబడతాయని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల నాగిరెడ్డి గూడెం ( బాలికల ) ప్రిన్సిపల్ ఎం సురేష్ బాబు కృష్ణాజిల్లా ఫోన్ నెంబర్ 9000 900 473 గుంటూరు జిల్లా... నెంబర్ 9949 435594 ఎన్టీఆర్ జిల్లా8 9 7 8 3 44949 గుంటూరు జిల్లా 7702 7743 87..గుంటూరు జిల్లా... 9849 995 611... అన్నమయ్య జిల్లా... 80083 04066 సంప్రదించగలరు

## మండల అకౌంటెంట్లను అదనంగా నియమించిన మండలాలను రద్దు చేయాలంటూ వినతి పత్రం



లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త జులై 5.... అకౌంటెంట్ సిబ్బందికి అదనంగా కేటాయించబడిన మండలమును రద్దు చేయవలసినదిగా కో రడం కోసం జిల్లా విద్యాశాఖ అధికారి మరియు సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి అయిన రవి సాగర్ కు వినతి పత్రం అందజేసినఎస్ కె. యాసీన్ కరుణాకర్

## రోగుల పట్ల మానవత్వ దృక్పథంతో నడుచుకోవాలి.. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం జులై 5 ప్రభాతవార్త : రోగుల పట్ల వైద్యులు మానవత్వ దృక్పథంతో నడుచుకోవాలని ఎమ్మెల్యే గ్రంధిశ్రీనివాస్ సూచించారు. కాకినాడ జిల్లా నుండి భీమవరం మండలంలోని గొల్లవానితిప్ప పిహెచ్ సి వైద్యురాలిగా బదిలీపై వచ్చిన డాక్టర్ సిహెచ్ ధనలక్ష్మి బుధవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ఇందులో భాగంగానే నాడు నేడు పథకంలో ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా వైద్యాన్ని ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు వైయస్సార్ హెల్త్ క్లినిక్లను కూడా ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో సుమారుగా 3 వేల 500 కి పైగానే వ్యాధులకు మన రాష్ట్రంలోని కార్పొరేట్ ఆసుపత్రులతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రిలలో కూడా ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల వైద్యులు ఓపికతో, సహనంతో మానవతా దృక్పథంతో నడుచుకుని మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచించారు.

## భీమవరం పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేస్తున్నాం.... ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం జులై 5 ప్రభాతవార్త : భీమవరం పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రతి వార్డులో కూడా శివారు ప్రాంతాలకు కూడా సిసి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని 15వ వార్డులో అక్కడి ప్రజల కోరిక మేరకు సిసి రోడ్లు నిర్మించేందుకు ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరిశీలించారు. వెంటనే ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని మున్సిపల్ డిఇ విజయ్ ని ఆదేశించారు. అనంతరం వీరమ్మ పార్కు వద్ద రోడ్డును పరిశీలించి ఇక్కడ కూడా డ్రైనేజీని నిర్మించడానికి వెంటనే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని డి ఈ విజయ్ ని ఆదేశించారు. ప్రజలు తమ ప్రాంతాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి తనకు పలు సూచనలు చేస్తున్న నేపథ్యంలో వారి సూచన మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి పథంలో భీమవరం పట్టణాన్ని రాష్ట్రస్థాయిలోనే ఆదర్శంగా తీర్చి దిద్దుతామని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు చిన్నమిల్లి వెంకటరాయుడు, ముద్దల కరుణ్ కుమార్, కొట్టి కుటుంబరావులు ఉన్నారు.

## బాలుని ఆచూకీకి గాలిస్తున్నాం...!

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలంలో ఇటీవల అదృశ్యమైన 11 నెలల బాలుడి ఆచూకి కోసం పోలీసు దర్యాప్తు బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని జంగారెడ్డిగూడెస్త్రం డీఎస్పీ ధనుంజయుడు తెలిపారు. జంగారెడ్డిగూడెం పోలీస్స్టేషన్ను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేఖర్ల సమావేశంలో డీఎస్పీ ధనుంజయుడు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు బాలుడి ఆచూకి కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టామని, సబ్ డివిజన్ నుంచి తడికలపూడి స్టేషన్ ఎస్సైను పంపించామని తెలిపారు. అతి త్వరలోనే బాలుడని ఆచూకిని కనిపెట్టగలమన్నారు. జంగారెడ్డిగూడెం పోలీస్స్టేషన్ వివిధ విభాగాలను ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు అందించడంతో పాటు ఆదేశాలు కూడా జారీ చేశారు. స్పెషల్ టీమ్స్ రహస్యంగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# ఘనంగా గృహనిర్మాణ సంస్థ ఆవిర్భావ దినోత్సవం



భీమవరం జూలై 5 ప్రభాతవార్త :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 45 సం రాలు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎండీ ఆదేశాలు అనుసరించి పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ నందు జరగిన ఉత్సవాలు లో ముఖ్య అతిథిగా ఆర్ డి ఓ . దాసిరాజు, జిల్లాలోని గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులు పీడీ . పిచ్చియ్య, ఈఈ ,డిఈఈ, ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్, డి ఇ , లు పాల్గొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్ ఉద్యోగులను శాలువ తో సత్కరించారు. మొమెంట్ లు అందజేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులు 12 మంది రక్తదానం చేశారు. దాసి రాజు మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థ ద్వారా 1979 నుండి గూడు లేని నిరుపేదలకు అనేక లక్షల ఇళ్లనిర్మాణం చేపట్టి దేశంలో నే మొదటి స్థానం లో ఉంది అని తెలిపార

## శ్రీ కోట సత్తమ్మ అమ్మవారి హుండీ ఆదాయం 27.11 లక్షలు



నిడదవోలు జూలై 5 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా 27,11, 436 రూపాయలు ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణ అధికారి బల్ల నీలకంఠం ఓ ప్రకటనలో తెలిపారు. 21 గ్రాము వెండి 230 గ్రాములు ఉండి ద్వారా లభించినట్లు అయన తెలిపారు. అన్నదాన ఉండి ద్వారా 88,447/- రూపాయలు ఆదాయం లభించినట్లు ఆయన తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి ఏ సుజన కుమార్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఫౌండర్ అండ్ ఫ్యామిలీ మెంబర్ చైర్మన్ దేవులపల్లి రామ సుబ్బరాయ శాస్త్రి ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు, ఐనీడి వెంకటకృష్ణ మిద్దె శ్రీను, రేలంగి మారుతి శివ భాస్కర్ రావు, ఉర్ల వీర వెంకటలక్ష్మి బోనెపల్లి ఉమాదేవి వద్దిరెడ్డి మహాలక్ష్మి నిచ్చిన కోళ్ల భవాని ప్రధానార్చకులు అప్పారావు శర్మ ఆలయ సిబ్బంది ఉద్యోగులు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## అధికారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన టిడిపి కన్వీనర్ బూరుగుపల్లి శేషారావు



నిడదవోలు జూలై 5 (ప్రభాతవార్త) : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కింజరపు అచ్చంనాయుడు రాబోయే ఎన్నికల నిర్వహణ నిమిత్తం నిడదవోలు నియోజకవర్గం లోని 205 బూత్ లలో బూత్ లెవెల్ ఏజెంట్స్ ను నియమించడానికి నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ బూరుగుపల్లి శేషా రావు కు అధికారం ఇస్తూ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం ను మండల తాసిల్దార్ గంగరాజుకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటేనే జగన్, జగన్ అంటేనే అభివృద్ధి



కైకలూరు జులై 5 (ప్రభాతవార్త) : అభివృద్ధి అంటేనే జగన్, జగన్ అంటేనే అభివృద్ధి అని కైకలూరు ఎమ్మెల్యే డిఎన్నార్ అన్నారు. బుధవారం ఉదయం కైకలూరులోని వెలమపేటలో రూ. 18. 50 లక్షల నిధులతో నిర్మితమయ్యిన సీసీ రోడ్లకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి




తణుకు,అత్తిలి -ప్రభాత వార్త:కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న టీచర్స్, లెక్చరర్స్, సిబ్బంది సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక సమగ్ర చట్టం తీసుకురావాలని సి ఐ టి యూ కార్యదర్శి పీవీ. ప్రతాప్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక కార్మిక శాఖ కార్యాలయం వద్ద సి ఐ టి యూ ఆధ్వర్యంలో నిరసన మరియు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రై వేట్ విద్యాసంస్థలలో పని చేస్తున్న టీచర్స్, లెక్చరర్స్, సిబ్బంది సమస్యల వలయంలో కొట్టు మిట్టాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్, ప్రై వేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న వారికీ నేటికీ పి యఫ్,ఇ యస్ ఐ, గ్రాడ్యుటీ, బోనస్ వంటివి అమలు కావడంలేదన్నారు. వీరి కష్టం వలన పేరు ప్రతిష్టలు, ఆదాయం పెరుగుతున్న ప్పటికీ వీరికి కనీస వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. 1994సంవత్సరం లో వచ్చిన జీవో నెంబర్ 1ప్రకారం వేతనాలు, సౌకర్యాలు ఇవ్వని సంస్థ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రై వేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న వారికీ సి ఐ టి యూఅన్నివిధాలుగా అండగా ఉంటుందని హామీఇచ్చారు.ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలు పై చర్యలు చేపట్టాలని లేకుంటే సి ఐ టి యూ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్మిక శాఖ అధికారులకు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సి ఐ టి యూజిల్లా ఉపాధ్యక్షులు ఏ. అజయ కుమారి, పి. దక్షిణా మూర్తి, గార రంగారావు, నర్సింహారావు, టీ. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా కీర్తి ఆంజనేయులు



నిడదవోలు జూలై 5 (ప్రభాతవార్త) : రోటరీ క్లబ్ నిడదవోలు అధ్యక్షుడిగా సీనియర్ రొటేరియన్ కీర్తి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షులు జి శ్రీనివాసరావు కార్యదర్శి ఎం డి ఫయాజ్ ఓ ప్రకటనలో తెలిపారు .నూతన కార్యవర్గంగా ఉపాధ్యక్షుడిగా మీసాల శివరామ హరిప్రసాద్, కార్యదర్శిగా గుంటుపల్లి వెంకట నాగ శివ కుమార్, సహాయ కార్యదర్శిగా గరగ సాయి శ్రీనివాస్, కోశాధికారిగా కాళ్ళ రాంబాబు, పలువురు డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం 9వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక రోటరీ ఆడిటోరియం నందు నిర్వహించబడునని ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జి శ్రీనివాస నాయుడు, ఇన్సులేషన్ ఆఫీసర్ గా డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, హాజరు అవుతారని రోటరీ సభ్యులు ఆహ్వానితులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేందుకే జగనన్న సురక్ష



నిడదవోలు జులై 5 (ప్రభాత వార్త) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సేవలను ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం అని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ అవసరాలను తెలియజేసి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు అన్నారు. పట్టణంలోని బాలాజీ నగర్ వార్డు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. టిడిపి నాయకులు ప్రజలందరినీ తమ ఇళ్ళ చుట్టూ తిప్పుకునే వారని, కానీ నేడు సచివాలయాలు వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ప్రజల ఇళ్ల వద్దకే చేరుతున్నాయని ఆయన అన్నారు. ఈ సురక్ష కార్యక్రమంలో మొదటి దశలో వాలంటీర్లు గృహసారథులు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష గురించి వివరించి ప్రజా సమస్యలను నమోదు చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులపై అన్నదాత ఆసక్తి



చాట్రాయి, జులై 5, ప్రభాతవార్త : పచ్చిరొట్ట ఎరువులపై అన్నదాతలు ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో వచ్చిన పచ్చిరొట్ట ఎరువులను వినియోగించాలని వ్యవసాయ అధికారులు గ్రామాలు చుట్టు తిరిగి రైతులకు చెప్పినప్పటికీ శ్రద్ధ చూపించేవారు కాదు. కానీ గత ఐదు సంవత్సరాల నుండి పచ్చిరొట్ట ఎరువులను రైతులువినియోగిస్తున్నారు. తొలకరి జల్లులు పడటంతోనే పచ్చిరొట్ట ఎరువులను ప్రభుత్వం సబ్సిడీపై విడుదల చేస్తుండటంతో రైతులు అత్యధికంగా కొనుగోలు చేస్తున్నారు. పచ్చిరొట్ట ఎరువుల వల్ల ఎంతో ఉపయోగం ఉందని వ్యవసాయ అధికారులు నిత్యం సూచించడంతో రైతులకు అవగాహన కలిగినట్టు తెలుస్తోంది. ప్రతి రైతు పచ్చిరొట్ట ఎరువులు అయిన జీలుగ, పిల్లి పెసర, జనుము విత్తనాలను 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అంద చేస్తుండడంతో రైతులు రైతు భరోసా కేంద్రం దగ్గర కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు పచ్చిరొట్ట ఎరువులను వినియోగిస్తున్నారు. దీనివల్ల భూమి సారవంతం అవుతుందని రసాయనికి ఎరువులు వాడకం తగ్గుతుందని రైతులు తెలియజేస్తున్నారు. దమ్ము చేసే ముందు పచ్చిరొట్ట ఎరువులను దమ్ములో కుల్ల పెట్టి రెండు రోజులు నానిన తర్వాత నాటు వేస్తే మంచి బలంగా ఉంటుందని రైతులు తెలియజేస్తున్నారు. భూమిలో సారవంతం పెరుగుతుందని దీనివల్ల దిగుబడి కూడా పెరుగుతుందని రైతులు తెలియజేస్తున్నారు. పచ్చి రొట్ట ఎరువుల వల్ల దిగుళ్లను కూడా నివారించవచ్చని రైతులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ప్రాంతంలో వచ్చినట్టే ఎరువుల వినియోగం పెరిగింది అనటంలో ఎటువంటి సందేహం లేదు.

## ఇన్సూరెన్స్ బీమా పథకాలపై అవగాహన అవసరం



మండవల్లి జులై 5 (ప్రభాతవార్త) : ప్రధానమంత్రి ఇన్సూరెన్స్ బీమా పథకాలలో చేరిన విషయం పలువురు ఖాతాదారులకు తెలియక క్లైము లు పెట్టక ఆర్థిక భరోసా పొందలేకపోతున్నారని ఇండియన్ బ్యాంక్ మండవల్లి మేనేజర్ దుర్గారావు అన్నారు. మండవల్లి మండలం మూడు తాళ్లపాడు గ్రామ శివారు ఆనందపురంలో ప్రధాన మం త్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో చేరి మృతి చెందిన చప్పిడి లూర్దుమాత (47) కు నామినీగా ఉన్న కుమారుడు రాజేష్ కు బుధవారం రూ. 2 లక్షల చెక్కు ను మేనేజర్ అందించారు.

# జగన్ పాలనకు జేజేలు పలకాలి



చాట్రాయి, జులై 5, ప్రభాతవార్త : పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రతి ఒక్కరూ జేజేలు పలకాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవ రెడ్డి అన్నారు. చాట్రాయి మండలం, చిత్తపూరు గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కుల మతాలకు తావు లేకుండా, పార్టీలకు అతీతంగా పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి మీ అండదండలు అందించాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి వారికి పెన్షన్, ఇల్లు ఇళ్ల స్థలంఇస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు అవసరాలను తెలుసుకొని పరిష్కారం చేస్తున్న ఘనత ఆయనకే దక్కిందని చెప్పారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఈ విధంగా పథకాలు అమలు లేవని నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలన అందించగా, తండ్రికి మించిన తనయుడు గా నేడు రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమ పాలన సాగిస్తున్నారని చెప్పారు. పెన్షన్ కోసం ఎవరు చుట్టూ తిరగాల్సిన పనిలేదని అర్హత ఉంటే వాలంటరీ స్వయంగా ఇంటికి వచ్చి నమోదు చేసుకునే కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన ఘనత జగన్ కే దక్కిందని చెప్పారు. ప్రజలు అవసరాలు ఇంకా ఏమైనా ఉన్నాయా అని తెలుసుకునే ఉద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న అర్జీల రూపంలో అందజేస్తే ఆన్లైన్ చేసి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. అధికారులందరినీ గ్రామాలకు తీసుకువచ్చి ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చారని చెప్పారు. ఈ విధంగా పారదర్శకంగా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రికి చేదోడు వాదోడుగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. నూజివీడు శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విశ్వనాథ రావు, ఎండిఓ దుర్గాప్రసాద్, వైద్యాధికారిణి విజయలక్ష్మి, చాట్రాయి ఎస్సై ప్రతాపరెడ్డి, చిత్తపూరు సర్పంచ్ తిరువీధి రమేష్, ఈ ఓ ఆర్ డి నాగరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమించడంతో సరిపోదు..

ప్రేమబంధంతో మనసులు కలిశాయనుకుంటే సరిపోదు. దాన్ని నిలబెట్టుకోవడానికి ఇద్దరూ కృషి చేస్తేనే ఆ బంధం శాశ్వతం అవుతుందంటున్నారు నిపుణులు. కొందరు లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటూ తేలికగా ప్రేమలో పడిపోతారు. వారి మనసునీ తమ ప్రేమతో ముడిపడేలా చేయగలరు. మరికొందరు అవతలివ్యక్తి గురించి తెలిసిన తర్వాత ప్రేమించడం మొదలు పెడతారు. ప్రేమికులుగా ఆ సమయంలో ప్రేమంత మధుమైది మరేదీ ప్రపంచంలో లేదనిపిస్తుంది. ఒకరికొకరు తమ గురించి అవతలివారికి చెప్పడానికి ప్రయత్నిస్తారు. ఎదుటివారి గురించి తెలుసుకోవడానికి ఉవ్విళ్లూరతారు. ఇరువురి నడుమ ప్రతి చిన్న విషయమూ తీయగా అనిపిస్తుంది. చిన్న చిన్న తగవులు కూడా ఆ ప్రేమికులను మరింత దగ్గర చేస్తాయి. ఒకరితో మరొకరు ఎక్కువ సమయం గడపడానికి ప్రయత్నిస్తారు.

**కృషితో..** ఏడడుగులు నడిచిన తర్వాత కొత్త కాపురాన్ని తీయగా ప్రారంభించడంతో ఆ నూతన దంపతులకు జీవితం రంగుల మయంగా అనిపిస్తుంది. మధురమైన ఆ ప్రేమ బంధానికి రెండో భాగం మొదలవుతుంది. ఆ తర్వాత దాన్ని శాశ్వతం చేసుకోవాల్సిన బాధ్యత ఇరువురిదీ. మొదట్లో ఉండే ప్రేమను కలకాలం ఉండేలా నిలబెట్టు కోవడానికి భార్యాభర్తలిద్దరూ కృషి చేయాలి. ఎదుటివారిని అర్థం చేసుకోవడం ప్రారంభించాలి. వారి బలాలు, బలహీనతలను గుర్తించి గౌరవించాలి. బలాలను ప్రశంసించక పోయినా ఫరవాలేదు. బలహీనతలను మాత్రం విమర్శించకూడదు. అలా చేస్తే వారిని అవమానించినట్లుగా భావించే ప్రమాదం ఉంటుంది.

**పంచుకొని...** మనసుకు నచ్చినవారిని ప్రేమించేలా చేసుకోవడంలో పడ్డ కష్టం కన్నా, ఆ బంధానికి కట్టుబడి, దాన్ని శాశ్వతం చేసుకోవడానికి మరెన్నో రెట్లు కష్టపడాల్సి ఉంది. ఇరువురూ తమకంటూ సమయాన్ని కేటాయించుకోవాలి. సంతోషాన్ని మాత్రమే కాకుండా, జీవితంలో వివిధ దశల్లో వచ్చే సవాళ్లను కూడా కలిపి ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. సమస్య వచ్చినప్పుడు అది ఏ ఒక్కరిదైనా ఇరువురిదీ అనుకోవాలి. తమ బాధ్యతగా స్వీకరించి పంచుకొని, చర్చించాలి. కుటుంబ సమస్యలనూ సున్నితంగా పరిష్కరించుకోగలగాలి. అప్పుడే ఇరువురి మనసులూ.. ఒకేలా ఆలోచించడం మొదలు పెడతాయి.

ఒకరి కోసం మరొకరు అన్నట్లు మనసులు ముడిపడి, ఇద్దరి మధ్య ప్రేమ బంధం శాశ్వతమవుతుంది. ❑

# గిరిజన మహిళలకు చేయూతనివ్వాలని..

**ఉద్యోగబాధ్యతల తర్వాత గిరిజన మహిళలకు చేయూతనివ్వాలనుకుంది ఓ మహిళాబృందం. ఆ ఆశయమే 'కమలి ట్రైబ్స్' సేవాసంస్థగా మారింది. చదువుకోవాలనే కలను వీడి, ఉపాధి కోసం కూలీగా మారే యువతుల ఆశయాలను బతికిస్తోంది. పేదరికంలోమగ్గుతున్న వేల మంది గిరిజన మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని ఆ మహిళాబృందం స్ఫూర్తి తెలుసుకుందాం..**

రిచా ఖేర్వాడకు టీచర్ అవ్వాలనికల. రాళ్లు పగలగొటే చోట తండ్రి కూలీగా పనిచేసేవాడు. చదువుకొని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనుకున్న రిచాకు పదో తరగతిలోనే అనుకోని అవాంతరమెదురైంది. తీవ్ర అనారోగ్యానికి గురై తండ్రి మంచాన పడ్డాడు. దీంతో రిచా చదువు మానేసి కూలీగా మారింది. అప్పుడే తనకు 'కమలి ట్రైబ్స్' గురించి తెలిసింది. హస్తకళల్లో శిక్షణనిచ్చి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలుసుకొంది. 18 ఏళ్ల పూర్ణిమది కూడా ఇలాంటి కథే. తల్లిదండ్రుల సంపాదన కుటుంబానికి సరిపోక, చదువుకు దూరమైందీమె. ఉన్నతవిద్యాభ్యాస కలను పక్కనపెట్టి, కూలీ అయ్యింది. ఇలా చదువు మానేసికూలీలుగా మారుతున్న మహిళలెందరికో చేయూత నిస్తోంది 'కమలి ట్రైబ్స్'.



**బృందంగా ఏర్పడి...** గిరిజన మహిళల సామాజికాభివృద్ధి కోసం తమవంతు సేవనందించాలనుకున్నారు కొందరు వదాన్యులు. వారే సరళ ముంద్ర, డాక్టర్ రాధిక, క్రాంతి మాధుర్, కుసుం బోర్దియా, శ్యామల వెర్దియా, విమలా ముంద్ర, సరోజ్‌బాప్నా. వీరంతా వివిధ వృత్తులు, వ్యాపారాల్లో రెండు దశాబ్దాలకుపైగా అనుభవజ్ఞులు, విద్య వంటివి అందించడంలో సేవలందిస్తున్న 'రాజస్థాన్ వనవాసీ కల్యాణ్ పరిషద్ (ఆర్వీకేపి)' అనే ఎన్జీవోతో ఏడేళ్లక్రితం చేయి కలిపి, 'కమలి ట్రైబ్స్' ప్రారంభించారు. ఈ మహిళా బృందం చేయూతతో ఉదయ్‌పుర్ చుట్టు పక్కల భిల్, సహారియా, మీనా, గరాసియాస్, దామోర్ వంటి ప్రాంతాల్లో వెయ్యిమందికిపైగా మహిళలిప్పుడు ఆర్థికంగా నిలబడ్డారు. రిచా, పావెల్ వంటి యువతులు ఇక్కడ పని చేస్తూనే ఉన్నత విద్యాభ్యాసాన్నీ.. పూర్తి చేస్తున్నారు. నచ్చిన రంగాల్లో అడుగు పెడుతున్నారు.



**వర్క్‌షాపులతో....** ఫైన్‌ఆర్ట్స్‌లో మాస్టర్స్ చేసిన సరళా ముంద్ర చీఫ్ డిజైనర్‌గా కమలి ట్రైబ్స్‌లో మహిళలకు పలురకాల హస్తకళల్లో శిక్షణనిస్తున్నారు. 'కాగితాలతో బొమ్మలు, కవర్ల తయారీ, మట్టి పాత్రలపై పెయింటింగ్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, పోట్లీ బ్యాగులు కుట్టడం, కుషన్ కవర్లపై ఎంబ్రాయిడరీ, పూసల ఆభరణాలు వంటి 65 రకాల ఉత్పత్తుల తయారీలో శిక్షణనిస్తాం. వీరికందరికీ ముడిసరకును ఇప్పించడమే కాకుండా 15 మందిని ఒక బృందంగా చేసి దానికి వారిలోనే ఒకరిని నేతృత్వం వహించేలా శిక్షణనిస్తాం. అలా ప్రతి బృందాన్ని ఆ హెడ్ పర్యవేక్షిస్తుంటారు. తయారీ నుంచి మార్కెటింగ్ వరకు కావాల్సిన నైపుణ్యాలు అందిస్తున్నాం. పలు ప్రాంతాల్లో వర్క్‌షాపులు నిర్వహించి కాంతా, క్రాస్ స్టిచ్ తదితర ఎంబ్రాయిడరీల్లో శిక్షణనిస్తున్నాం. కమలి ట్రైబ్స్ ద్వారా ప్రతి మహిళ నెలకు కనీసం రూ.5 నుంచి రూ.10వే ఆదాయాన్ని అందుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారు. చదువుపై ఆసక్తి ఉన్నవారు ఇందులో పనిచేస్తూనే ఉన్న విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ ఉత్పత్తులన్నింటినీ ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నాం. కమలి ట్రైబ్స్ వార్షికాదాయం రూ.50 లక్షలు. అలాగే కొత్తట్రెండ్ డిజైన్స్ కోసం నిఫ్ట్ డిజైనర్స్‌తో కలిసి పనిచేస్తూ, వాటిని గిరిజన మహిళలకు నేర్పుతున్నాం. ఈ సంస్థ ద్వారా మరెందరికో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఉన్నాం' అంటున్నారు సరళాముంద్ర. ❑

# క్యాప్సికంలో భలే పోషకాలు..



**సాధారణంగా** ప్రతి ఒక్కరికీ కొన్ని కూరగాయలు నచ్చవు. దాంతో వంటకం చేస్తే అస్సలు నోట్లో పెట్టుకోలేం. అలా మీరు క్యాప్సికం లేదా బెల్‌పెప్పర్ తినడానికి ఇబ్బంది పడుతున్నారా? దీని ప్రయోజానలు తెలిస్తే అస్సలు వదలరు.

- సలాడ్లు, ఫాస్ట్ ఫుడ్ వంటకాల్లో వీటిని ఎక్కువగా వాడుతుంటారు. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు గ్యాస్ట్రిక్, మూత్రాశయ, గర్భాశయ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అలానే ఇవి ఫ్రీరాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడతాయి. చర్మ సంస్యలను తగ్గిస్తాయి. వృద్ధాప్య సంకేతాలను నియంత్రిస్తాయి.
- ఇందులో విటమిన్ సి పుష్కంగా ఉంటుంది. ఇది బలమైన కొలాజెన్‌ని నిర్మించడంలో సహాయపడుతుంది. అలాగే మహిళలకు ఎక్కువగా ఇబ్బంది పెట్టే ఆర్థరైటిస్ ప్రమాదాన్నీ తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తిని కల్పించి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది.
- క్యాప్సికంలో లైకోపిన్, పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. ఇది హోమోసిస్టీన్ స్థాయులను తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతాయి.

❑






# మగువలకు వైవిధ్యమైన నగలు

తరాలెన్ని మారినా, యుగాలెన్ని గడిచినా.. మగువలకు నగలపై మక్కువ తీరనిది. అందుకే తయారీదారులు ఎప్పటికప్పుడు నయా ట్రెండ్‌లెన్నో సృష్టించి వారిని మెప్పిస్తూ ఉంటారు. అలాంటివే ఈ ఎసెమెట్రికల్ నెక్లెస్‌లు కూడా. విభిన్నమైన డిజైన్లనూ, ఆకృతులనూ కలగలిపి తయారు చేసిన ఆ ఆభరణాలు..అమ్మాయిల మెడ సోయగాన్ని మరింత పెంచేస్తున్నాయి. వాటిని మీరూ ఓసారి చూసేయండి.














## చెలి చిట్కా

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్ర తో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

## వ్యథ

# కౌన్సెలింగ్‌తో ప్రవర్తన మార్చవచ్చు !



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** నేను ఒంటరి మహిళను ఐదేళ్ల క్రితం నా భర్త చనిపోయారు డ్రైవరుగా వృత్తి సాగిస్తున్న ఆయన తాగుడుకు బానిసయ్యారు. దీనివల్ల లివర్ వాచి పోయి, చిట్లిపోవడంతో వాంతులు, విరేచనాలలో రక్తస్రావం అయ్యింది. తీవ్రమైన ఈ జబ్బు తగ్గించడానికి లివర్ మార్చడమే పరిష్కరమని డాక్టర్లు చెప్పారు. దీనికి కనీసం 50,60 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. మాకు అంత ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆయనను బ్రతికించుకోలేకపోయాము. ఆయన చనిపోయిన తరువాత మా నాన్న సహాయంతో చిన్న కొట్టుపెట్టుకుని పిల్లలను పోషించుంటు బతుకుబండిని లాగుతున్నాను. నా కుమారుడు రెండేళ్ళ క్రితం ఇంటర్ ఫెయిలయ్యాడు. ఇక చదవడం తనవల్ల కాదని చెప్పాడు. తాను తన తండ్రి లాగా డ్రైవర్ అవుతానన్నాడు. మా ఆయన అనుభవం వల్ల అతనికి డ్రైవింగ్ నేర్పకుండా, కొద్ది విస్తరించిన మా షాపును చూసుకోమన్నాను. అయితే అతను షాపులో డబ్బు తీసుకుని సినిమాలు, షికార్లుకు వెళ్లడం చూసి భయమేసింది. దీంతో తెలిసిన వారి వద్ద పనికి కుదిర్చాను అక్కడా సరిగా పనిచేయడం లేదు. అతన్ని ఎలా బాగుచేయాలో అర్థంకాని పరిస్థితుల్లో నా కూతురి నిర్వాకం నెత్తిన బండలా మారింది. ఆమె ఒక అబ్బాయితో వెళ్లిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే మూడు రోజులు వెదికి పట్టుకున్నారు. అబ్బాయి కూడ మైనర్ కావడంతో పోలీసులు ఇద్దరికి కౌన్సెలింగ్ చేసి పంపేశారు. అయితే ఆ అబ్బాయి పోతూ పోతూ ఎప్పటికైనా మా అమ్మాయిని తన భార్యను చేసుకుంటానని సవాలు చేశాడు. దీంతో భయపడి ఆమెను కాలేజి మాన్పించేశాను. మా అమ్మ, నాన్న ఇతర పెద్దలు బుద్ధిమాటలు చెప్పి ఆమెను మార్చే ప్రయత్నం చేశారు. అయినా ఆమె ప్రవర్తనలో మార్పురాలేదు. తాను మేజర్ కాగానే వెళ్లి పోయి అతన్నే పెళ్ళి చేసుకుంటానని అంటున్నది. ఆమె కోసం తపిస్తున్న నన్ను విమర్శిస్తున్నది. నా గయ్యాళితనం వల్లనే మావారు తాగుబోతు అయ్యారని అంటున్నది. భర్తను బ్రతికించుకోలేని దద్దమ్మ అంటు ఈసడిస్తున్నది. ఇంట్లో కూర్చుని పని పాటా లేకుండా సెల్‌ఫోన్ చూసుకుంటు కాలం గడుపుతున్నది నాకు ఇంటిపనిలో కొంత సాయం చేయమంటే ససేమిరా అంటోంది. ఎంత సేపు సెల్‌ఫోన్ చూడటం ఎందుకని లాక్కోపోతే ఉగ్రరూపం దాల్చి తిట్టి, తిరగడబడి కొట్టడానికి వస్తోంది. ఆమెకు వ్యతిరేకంగా ఏమి చెప్పినా అరచి కేకలు పెడుతున్నది. అర్థరాత్రి దాటిన సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తుంది. ఉదయం తొమ్మిది అయినా నిద్ర లేవదు. పదిరోజుల క్రితం చేతిమణికట్టు వద్ద బ్లేడుతో కోసుకుని గాయ పరచుకున్నది. దీంతో స్నేహితుల సలహాతో సైకియాట్రిస్టువద్దకు తీసుకెళ్లాను. ఆయన అన్ని పరీక్షలు చేసి మా అమ్మాయి ఉద్వేగలోపాలతో బాధపడుతున్నదని చెప్పారు. ఆలోచనలు తగ్గి మనసు కుదుటపడేందుకు మందులు రాసిచ్చారు. మందులు వాడుతున్నందున ఆమె కొంత నెమ్మదించింది. అయినా అబ్బాయితో ప్రేమ విషయం మరచి పోవడం లేదు. తాను కాలేజికి వెళతానని అంటున్నది. అయితే ఆమెను కాలేజికి పంపడానికి నాకు ధైర్యం చాలడం లేదు. అయితే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే ఆమెలో మార్పు వస్తుందని నా స్నేహితురాలు ఒకామె చెప్పింది. మేము ఇంతమంది చెప్పినా, డాక్టరు మందులు ఇచ్చినా మారనివ్యక్తి సైకాలజిస్టు చెపితే మారుతుందా అన్నది నా అనుమానం. ఈ దశలో మా అందరి సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు చూపగలరు.

**- ఒక సోదరి, ఒంగోలు**



**జవాబు:** అమ్మా, మీ బాధ అర్థం అయ్యింది. అబ్బాయి అలా, అమ్మాయి ఇలా, ఒంటరి జీవితం ఎలా అన్న సంఘర్షణ మిమ్మల్ని వెంటాడుతున్నది. మీ లాంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు అక్కడక్కడ తారస పడుతుంటారు. అయితే ప్రతి ఇంటిలోను ఏదో ఒక సమస్య మనసును బాధిస్తుంటుంది. సమస్యలు ఎదురయినపుడు బాధపడటం, సానుభూతికోసం అందరికి చెప్పుకోవడం కంటే నిపుణులను కలవడం మంచిది. మీ అబ్బాయి అమ్మాయి ఇద్దరిలోను ప్రవర్తనా లోపాలు ఉన్నాయి. అమ్మాయిలో ఉద్వేగలోపాలు కూడ ఉన్నాయి. ప్రవర్తనా లోపాలను కౌన్సెలింగ్ ద్వారా సరిదిద్దవచ్చు. ఉద్వేగ లోపాలను ఒక స్థాయి వరకు తగ్గించవచ్చు. ప్రవర్తనా లోపాలకు ఆలోచనలో లోపం, పరిసరాల ప్రభావం, పెంపక లోపాలకు ఆలోచనలో లోపం, పరిసరాల ప్రభావం, పెంపక లోపం లాంటివి కారణం. ఉద్వేగలోపాలకు వీటితోపాటు హార్మోన్ల లోపము ఉండవచ్చు. మీవారు తాగడం, దానివల్ల ఆయన లివర్ పాడవటం మరణించడం దురదృష్టంగా మీరు భావిస్తారు. అయితే మొదటే మేల్కొని ఆయనకు చికిత్స చేయించి మందు మాన్పించి ఉంటే సమస్య వచ్చేది కాదు. చేతులుకాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్టు, చాల మంది ఇలానే బాధపడుతుంటారు. మీ భర్త వ్యసనం వల్ల మీరు ఒంటరిగా మిగిలారు. మీ పిల్లల్లో ప్రవర్తనా లోపాలు తలెత్తాయి. సహజంగా ఎదిగే వయసులో సరైన నియంత్రణ లేకపోతే కొందరు పిల్లలు దారితప్పే అవకాశం ఉంటుంది. ఒంటరి మహిళలో పెంపకంలో పెరిగిన వారిలో లోపాలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అనుభవం ఉన్న సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. మీ అమ్మాయి విషయంలో మరింత జాగ్రత్త అవసరం. ఆమెకు సైకియాట్రిస్టు వద్ద చికిత్స కొనసాగించండి. పిల్లలు ఇద్దరికి సానుకూల ప్రేరణ, మంచి లక్ష్యాల నిర్దేశం అవసరం. సైకాలజిస్టు కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి, ఉపశమన మార్గాల ద్వారా వారిలో మార్పు తీసుక వస్తారని నమ్మండి. ❑

## ఆధ్యాత్మికం

# మీమాంస



సాయి భక్తుడు సాయి బాబానే పూజిస్తాడు. అర్చిస్తాడు. సాయి తెలిపిన పారాయణ గ్రంథాలు పారాయణ చేస్తాడు. ఇలా ఎన్నో మార్గముల ద్వారా సాయిని మదిలో నిలపుకొనటానికి ప్రయత్నిస్తాడు. సాయి తప్ప వేరెవరినీ ధ్యానించడు. ప్రార్థించడు. అంటే కేవలం సాయికే అంకితమై ఉంటాడు.

బెంగళూరు నివాసి శ్రీ ఎం.రామారావు. ఆయన సాయి పరిధిలోనికి వచ్చాడు. ఆయన కుమార్తె అత్తవారు మధ్వ సాంప్రదాయానికి చెందిన వారు. ఆయన మనుమరాలు అంటే కూతురు, కూతురు చిన్న బిడ్డ, రామారావుగారి వద్దనే ఉంటోంది. ఒకసారి ఆ బిడ్డకు నలతగా ఉన్నది. రామారావుగారి భార్య, భర్తను రాఘవేంద్ర స్వామి మఠమునకు పోయి మనమరాలికి నవగ్రహ తాయత్తును తెమ్మని చెప్పింది. రామారావు ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూవచ్చారు. ఆ తాయత్తును తేవటానికి. ఎందుకంటే తాను సాయిని నమ్మినాడు. వేరొకరి వద్దకు పోయి తాయత్తును తెచ్చుట సాయి భక్తికి భంగమవుననే ఉద్దేశ్యంతో తెచ్చుట లేదు. కాని ఒకసారి తెచ్చుట తప్పనిసరి అయినది. అది మార్చి 11న 1986లో జరిగింది. అలా ఆయన తాయత్తును తెచ్చుట సమంజసమా? కాదా? అనే మీమాంసలో పడినాడు. ఎటు తేల్చు కొనలేకపోయినాడు ఆయన. ఆ పరిసర ప్రాంతముల వద్ద నుండు శ్రీ టీ.కే. అయ్యం గార్ అనే సత్పురుషుని తాను చేసినది సబబా? కాదా? అని ప్రశ్నించాడు. ఆయన ఉన్నది ఒకటేనని, అంతా ఏకత్వమనే అభిప్రాయాన్ని చెప్పారు. పురందరదాసు శైవ సాంప్రదాయకుడు, అయినను హరిని కీర్తించాడు. విజయదాసు మధ్వ యోగి అయినను శివుని కీర్తించాడు. ఒక సాయి సాహిత్యంలోనికి వస్తే, మాతాజీ కృష్ణప్రియ రాఘవేంద్ర స్వామి భక్తురాలు. చివరకు సాయి భక్తురాలైంది. ఏ యోగి చెప్పినా, యోగులందరూ ఒకటే అనే భావన కలుగుతుంది. నా ప్రయాణంలో కాని తీరం చేరుకున్నాను, తీరా చూస్తే, ఆ తీరంలో ఉన్నది నీవే.. అనే భావన కలిగితే చాలు.

**- యం.పి.సాయినాథ్**



## టీమిండియా ఆటతీరు మాకు బాగా తెలుసు

### వెస్టిండీస్ కెప్టెన్ బ్రాత్‌వైట్

**డొమినికా:** తమకు భారత్ టీమ్‌గురించి బాగా తెలుసునని దానికితోడు బాగా తెలిసిన పిచ్‌లపై ఆడుతున్నామని వెస్టిండీస్ కెప్టెన్ క్రెగ్ బాత్‌వైట్ అన్నాడు. భారత్ విండీస్ రెండు జట్లు ఈనెల 12నుంచి తొలిటెస్టు ఆడనున్నాయి. డొమినికా వేదికగా జరిగే ఈ మ్యాచ్‌కోసం ఇప్పటికే భారత్‌జట్టుప్రాక్టీస్‌ప్రారంభించింది. కెన్నింగ్టన్ ఓవల్‌లో భారత బృందం ప్రాక్టీస్ చేస్తోంది. టెస్టుసిరీస్‌కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నట్లు విండీస్ కెప్టెన్ చెప్పారు. ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో విండీస్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే..వరుస మూడు ఓటములతో వరల్డ్‌కప్ రేసు నుంచి టీమ్ తప్పుకుంది.కోలుకుని తమ డబ్ల్యుటిసి సైకిల్‌ను పాజిటివ్‌గా ఆరంభించేందుకు విండీస్‌కృషిచేస్తోంది. ఆటీమ్‌లో ఉన్న జేసన్ హాభోల్డర్, అల్జారీ జోసెఫ్‌లు ఇద్దరూ విండీస్ జట్టుతో కలిసారు. కరీబియన్ జట్టు చివరిగా భారత్‌ను 2002లో ఓడించింది. తర్వాత నాలుగు సార్లు తలపడ్డాయి. ఈసారి పట్టుదలగా ఆడి విజయం సాధిస్తామని బ్రాత్‌వైట్ అన్నాడు. పిచ్ ఎలా ఉంటుందో మాకు ఒక ఐడియా ఉంటుంది. టీమిండియా ఎలా ఆడుతుందో కూడా మాకు బాగా తెలుసని మెంటల్‌గా సిద్ధం కావడంముఖ్యమని, బౌలర్లు, బ్యాటర్లుగా రెండు విభాగాల్లో ప్లాన్లు సరిగా అర్థం చేసుకోవాలి. వాటిని ఎలా అమలుచేస్తామనేదే ఫలితాన్ని నిర్దేశిస్తుందని బ్రాత్‌వైట్ అన్నాడు. డొమినికాలో తొలిమ్యాచ్ జరుగుతుందని ఫ్యాన్స్ అంతా స్టేడియానికి వచ్చి మద్దతివ్వాలని కోరాడు.

### మార్పులు చేర్పులతో యాషెస్ మూడో టెస్టుకు

# ఇంగ్లిష్‌టీమ్ రెడీ



**లండన్:** యాషెస్‌కు ఆతిథ్యం ఇస్తున్న ఇంగ్లండ్‌కు దారుణపరాభవం ఎదురవుతోంది. వరుస విజయాలతో పట్టుమీదున్న ఇంగ్లండ్‌కు ఆస్ట్రేలియా షాక్ ఇచ్చింది. రెండుమ్యాచ్‌ల్లో గెలిచి ఇంగ్లండ్‌ను సవాల్‌చేసింది. ఈక్రమంలో హెడింగ్లే వేదికగా ఆరోతేదీ మూడో టెస్టుకు రెండు జట్లు రెడీ అవుతున్నాయి. రెండో టెస్టులో బెయిర్‌స్టో స్టంపౌట్‌తో రెండుజట్లమధ్య వివాదం జరుగుతోంది. ఇంగ్లండ్ టీమ్‌తో ఈఘటన పెద్ద నిప్పురాజేసినట్లు తెలుస్తోంది. అందరూ ఊహించినట్లు లెజెండరీ పేసర్‌ను పక్కనపెట్టింది. ఇంగ్లండ్‌ఓడితే యాషెస్ సిరీస్ నష్టపోయినట్లే. గత యాషెస్‌ను కూడా ఆసీస్ గెలిచింది. ఈమ్యాచ్‌తోనే సిరీస్ ముగించేయాలని ట్రోఫీ తమ ఖాతాలో వేసుకోవాలని ఆస్ట్రేలియా భావిస్తోంది. ఆసీస్ స్టార్ స్టీవ్‌స్మిత్‌కు ఇది వందోటెస్టు అవుతుంది. గాయపడిన స్టీవ్‌స్మిత్ ఈ మూడో టెస్టుకు దూరం అయ్యాడు. యువ స్పిన్నర్ టాడ్‌మర్ఫీ ఈ మ్యాచ్‌లో స్పిన్‌బాద్యతలు తీసుకుని ఆసీస్‌జట్టును నడిపిస్తున్నాడు. ఇక ఇంగ్లండ్‌జట్టుపరంగాచూస్తేమ ఊడో టెస్టు ఆడే జట్టులోకి మార్క్‌వుడ్, క్రిస్ వోక్స్‌ను తీసుకున్నారు. ఇద్దరికోసం జేమ్స్ ఆండర్సన్, జోష్‌టంగ్‌ను పక్కనపెట్టింది. టంగ్ చివరిటెస్టులో భాగా రాణించాడు. మూడు కీలక వికెట్లు తీసుకుని సత్తాచూపించాడు. క్రిస్‌వోక్‌తో బ్యాటింగ్‌లోకూడా బలం పెరిగినట్లయింది. ఇక మోయిన్ ఆలీకూడా రీ ఎంట్రీ ఇస్తున్నాడు. దీనితోమూడో టెస్టుకు ఇంగ్లండ్ టీమ్‌లో జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, హ్యారీబ్రూక్,జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, మొయిన్ ఆలీ, క్రిస్‌వోక్స్, ఓలిరాబిన్సన్, స్టువర్ట్‌బ్రాడ్, మార్క్‌వుడ్ తదితరులు ఉన్నారు.

## మా కుటుంబాలకు అదనపు భద్రత పెంచండి

### లీడ్స్ మేనేజ్‌మెంట్‌కు ఆసీస్‌జట్టు వెల్లడి



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియాజట్లమధ్య జరుగుతున్న మూడో టెస్టు సందర్భంగా మా కుటుంబాలకు మరింతభద్రత కల్పించాలని ఆసీస్ జట్టు సభ్యులు కోరుతున్నారు. లీడ్స్ వేదికగా జరిగేమూడో టెస్టులోను విజయం సాధిస్తే యాషెస్ సిరీస్ ఆసీస్ సొంతం అవుతుంది. రెండోటెస్టు సందర్భంగా లార్డ్స్ లాంగ్‌రూమ్‌లోని సంఘటనల దృష్ట్యా అలాగేప్రేక్షకులు ప్రవర్తించిన తీరుతో తమ కుటుంబాలకు మరింతభద్రత కల్పించాలని ఆసీస్ ఆటగాళ్లు కోరారు. బెయిర్‌స్టో వివాదాస్పద స్టంపౌట్‌పై రాద్ధాంతం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌ఫ్యాన్స్ మోసగాళ్లు, మోసగాళ్లు అంటూ ఆసీస్‌టీమ్‌ను లాంగ్‌రూమ్‌వద్ద నినాదాలుచేసి హేళన చేసారు. అలాగే ఆసీస్ ఆటగాళ్లపట్ల ఎంసిసి సభ్యులు దురుసుగా ప్రవర్తించారు. దీనితో వారిపై ఎంసిసి సస్పెన్షన్ వేటువేసింది. మూడో టెస్టు జరిగే లీడ్స్‌లో బెయిర్‌స్టో సొంతమైదానంకావడంతో తమ కుటుంబసభ్యులకు అదనపు భద్రత కేటాయించాలని ఆసీస్ ఆటగాళ్లు విజ్ఞప్తిచేసారు. రెండో టెస్టుతర్వాత లార్డ్స్ మైదానంలో ఫ్యాన్స్ ఆసీస్‌జట్టు సహాయక సిబ్బంది కుమారుడిపట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు మాదృష్టికి వచ్చింది. మరో ప్లేయర్ తల్లిపట్లకూడా దురుసుగా వ్యవహరించినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్‌స్మీత్ తల్లి మైదానంనుంచి కాస్త ముందుగా బయటకువెళ్లేందుకు వస్తే ఆమెను గుర్తించిన పలువురు అసభ్యంగా వ్యవహరించారు.



## టీమిండియా మాజీ క్రికెటర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**మీరట్:** టీమిండియా మాజీ క్రికెటర్‌ప్రవీణ్‌కుమార్‌కు తృటిలో పెద్దప్రమాదం తప్పింది. యుపిలోని మీరట్‌లో ప్రవీణ్‌కారును ఒక వాహనం ఢీకొట్టింది. కమిషనర్ నివాసం సమీపంలోనే ఈప్రమాదంజరిగింది. ప్రవీణ్‌తో పాటు ఆతడికుమారుడుకారులోఉన్నారు. పాండవ్‌నగర్ నుంచి తన ల్యాండ్‌రోవర్‌కారులో వస్తుండగా ఈప్రమాదంజరిగింది. కారుతీవ్రంగా ధ్వంసంకాగా ప్రవీణ్ ఆతడికుమారుడు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్‌ను స్థానిక పోలీసులు అరెస్టుచేసారు. ప్రవీణ్ మీరట్‌లోనిముల్తాన్‌నగర్‌లో ఉంటున్నాడు. 2008లోలో ఆస్ట్రేలియాపై భారత్ సిబి సిరీస్ గెలవడంలో కీలకంగా ఉన్నాడు. టీమిండియా తరపున ఆరు టెస్టులు 68 వన్డేలు, పది టి20లు ఆడినప్రవీణ్‌కుమార్ 119 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 5.13 ఎకానమీతో 78 వికెట్లుతీసాడు. ఆతడి అత్యుత్తమ బౌలింగ్‌ప్రదర్శన 4/31.



## విండీస్ దిగ్గజంతో టీమిండియా ముచ్చట్లు!

**డొమినికా:** వెస్టిండీస్‌తో టెస్టుసిరీస్‌కోసం భారత జట్టు సన్నద్ధం అవుతోంది. భారత బృందం అంతా విండీస్‌చేరింది. కెన్నింగ్టన్ ఓవల్‌ప్రాక్టీస్ సమయంలో టీమిండియాను ఒక విశేష అతిథి కలుసుకున్నారు. మాజీ లెజెండ్ విండీస్ దిగ్గజం సర్‌గారీఫీల్డ్‌సోబర్స్ అందరినీ కలిసారు. గ్యారీఫీల్డ్‌ను చూడగానే టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ వంటి వాళ్లు ఆతని దగ్గరకు వెళ్లి కలిసారు. గారీఫీల్డ్‌తో ఆటపై చర్చలు జరిపారు. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌కూడా వచ్చి కలిసాడు. తనతోపాటు శుభ్‌మన్‌గిల్‌ను తీసుకొచ్చి పరిచయంచేసాడు. ఆ తర్వాత శార్దూల్‌ఠాకూర్‌ను ద్రావిడ్‌పరిచయంచేసాడు. అజింక్యరహానే, రవిచంద్రన్ అశ్విన్‌లు కూడా గారీఫీల్డ్‌తో కరచాలనంచేసారు. గ్రేట్‌నెస్‌ముందు నిలబడితే అంటూ ఒక వీడియోను బిసిసిఐ షేర్‌చేసింది. విండీస్‌లో ఉన్న అతిగొప్ప ఆల్‌రౌండర్లలో గారీఫీల్డ్‌సోబర్స్ ఒకడు. తన గౌరవార్థం కెన్నింగ్టన్ ఓవల్‌లో ఒక పెవిలియన్‌కు ఆయనపేరుపెట్టారు. ప్రస్తుతం సోబర్స్ వయసు 86 ఏళ్లు. ఆయినా క్రికెట్‌గురించి టీమిండియా జట్టుతో ఉత్సాహంగా మాట్లాడాడు. చిన్నతనంలో చూసినమ్యాచ్‌లు గుర్తొచ్చాయనిఅశ్విన్‌పోస్టుచేసాడు. 1990లు, 2000ల సంవత్సరాల్లో భారత్ ఇక్కడ ఆడుతుంటే టివిలోచూసిన రోజులు గుర్తొచ్చాయని ఆంటిగ్వాలో సర్‌వివ్‌రిచర్డ్స్‌ను కలిసానని,ఇపుడు సర్‌గ్యారీని కలిసిన గౌరవం దక్కిందని అశ్విన్‌పోస్టుచేసాడు.

## విండీస్ ప్రాక్టీస్‌లో జైస్వాల్‌కు కోహ్లీ పాఠాలు




**డొమినికా:** వెస్టిండీస్‌తో టెస్టుసిరీస్‌కుముందు టీమిండియాస్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. సహచర ఆటగాళ్లతోకలిసి నెట్‌ప్రాక్టీస్‌లో బిజీగా గడుపుతున్నాడు. రవిచంద్రన్‌అశ్విన్, రవీంద్ర జడేజా, జయదేవ్ ఉనద్కత్ వంటి సీనియర్ల బౌలింగ్‌లో కోహ్లీప్రాక్టీస్‌లో ఉన్నాడు. వెటరన్ ఆఫ్‌స్పిన్నర్ అశ్విన్‌బౌలింగ్‌లో రివర్స్ స్వీప్‌షాట్లను కోహ్లీప్రాక్టీస్‌చేసాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోకోహ్లీ ఎప్పుడూ రివర్స్ స్వీప్‌షాట్లకు ప్రయత్నించడు. అయితేనెట్స్‌లో మాత్రం అశ్విన్‌బౌలింగ్‌లో రివర్స్‌స్వీప్ షాట్‌కు రవీంద్రజడేజా ఫిదా అయిపోయాడు. నెట్స్‌లో జైస్వాల్‌తో చాలా సమయం కోహ్లీగడిపాడు. ఆతడికి చాలా విషయాలు నేర్పాడు. తొలిసారిగా భారత టెస్టుజట్టులో జైస్వాల్‌కు చోటు దక్కింది. దేశవాళీ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌లో అద్భుతంగా రాణించడంతో సెలక్టర్లు ఈ యువ ఆటగాడికి పిలుపునిచ్చారు. డొమినికా వేదికగా జులై 12నుంచి ఈ రెండుమ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌జ ఐస్వాల్ టెస్టుల్లో అంతర్జాతీయ అరంగేట్రంచేసే ఛాన్స్ ఉంది.


# మారుతి సుజుకీ నుంచి 'ఇన్విక్టో'

**ముంబై, జులై 5:** హైబ్రిడ్ కార్ల మార్కెట్‌పై పట్టు బిగించేందుకు మారుతి మరో అడుగు ముందుకేసింది. స్ట్రాంగ్ హైబ్రిడ్ విభాగంలో రెండో కారును వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది. 'ఇన్విక్టో' పేరిట ఎంపివిని బుధవారం మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ కారు బుకింగ్స్‌ను జూన్ 19 నుంచే మారుతీ స్వీకరించడం మొదలుపెట్టిన విషయం విదితమే. ఇన్విక్టో విక్రయాలను మారుతి ప్రీమియం రేంజి కార్లకోసం ఏర్పాటు చేసిన నెక్సా షోరూంలలో చేపట్టనున్నారు. మూడు వరుసల సీట్లున్న ఈ కారు అందుబాటులో ఉంటుంది. ఈ కారు 4,755 ఎంఎం పొడవు, 1,850 ఎంఎం వెడల్పు, 1,795 ఎంఎం ఎత్తు ఉంది. నెక్సా బ్లూ, మిస్టిక్ వైట్, మెజిస్టిక్ సిల్వర్, స్టెల్లార్ బ్రాంజ్ వర్ణాల్లో ఇది విక్రయానికి సిద్ధమైంది. ఈ కారులో ఇంటెలిజెంట్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ సిస్టమ్‌తో 2.0 లీటర్ ఇంజిన్, 10.1 అంగుళాల స్మార్ట్ ప్లే మాగ్నమ్, డ్రైవ్ మోడ్ కలర్ థీమ్‌లతో కూడిన 7 అంగుళాల మల్టీ ఇన్ఫోటైన్‌మెంట్, ఆరు ఎయిర్ బ్యాగ్స్, నెక్స్ట్ జెన్ సుజుకీ కనెక్ట్ నుంచి 50 ఫీచర్లు, వన్‌టచ్ పవర్ టెయిల్ గేట్, హిల్‌హోల్డ్ అసిస్ట్, టిపిఎంఎస్, డ్యూయల్ జోన్ క్లైమెట్ కంట్రోల్, 360 డిగ్రీ వ్యూ మానిటర్, యాంబియంట్ లైటింగ్, పనోరమిక్ సన్‌రూఫ్ వంటి ఆకర్షణయమైన ఫీచర్లున్నాయి. ఇటీవల మా కొత్త కార్లు గ్రాండ్ విటారా, ఫ్రాంక్స్, జిమ్ని రాకతో విక్రయాలు స్థిరంగా వృద్ధి చెందుతున్నాయి. కార్బన్ న్యూట్రాలిటీకి మారుతి కట్టుబడి ఉంది. 2030-31 నాటికి సంస్థ మొత్తం ఆరు ఎస్‌యువిలను మార్కెట్లోకి తీసుకురానుంది. భారత మార్కెట్లో నెక్సా లైనప్‌లోని ఎనిమిదో కారు ఇన్వెక్టో. ఈ కారు విసయవంతమై మార్కెట్లో మా విక్రయాల సంఖ్యను పెంచుతుందని బలంగా నమ్ముతున్నాం అని ఈ సందర్భంగా కంపెనీ ఎండి, సిఇఒ హిసాషీ టకేయుచి పేర్కొన్నారు. యువి విభాగంలో గత ఆరేళ్లుగా మారుతి లీడర్‌గా ఉంది. బ్రెజ్జా, ఎర్టిగా, ఎక్స్‌ఎల్-6 వాహనాలు బ్రాండ్‌ను నిలబెట్టాయి అని సంస్థ విక్రయాలు, మార్కెటింగ్ విభాగం సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ వెల్లడించారు. తాజాగా టయోటా ఇన్నోవా హైక్రాస్ వాహనాన్ని మారుతి రీబ్యాడ్జ్ చేసి ఇన్విక్టోగా తీసుకొచ్చింది.



## జిఎస్‌టి దెబ్బకు 'హవాయి' కనుమరుగు

**ముంబై, జులై 5:** పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ధరించే హవాయి చెప్పులు జిఎస్‌టి దెబ్బకు కనుమరుగవుతున్నాయి. పెరిగిన జిఎస్‌టితో వందలాది తయారీ కేంద్రాలు మూతపడుతున్నాయి. జిఎస్‌టి పెంపు కారణంగా దాదాపు 325 హవాయి చెప్పుల తయారీ యూనిట్లు మూతపడ్డాయని జలంధర్ రబ్బర్ గూడ్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తాజాగా తెలిపింది. ఏడేళ్లక్రితం ఒక్క జలంధర్‌లోనే 400 హవాయి చెప్పుల తయారీ యూనిట్లు ఎంఎస్‌ఎంఇ పరిశ్రమలుగా ఉండేవి. జిఎస్‌టిని పెంచడం, అదే సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో వీటిలో దాదాపు 325 యూనిట్లు మూత



పడ్డాయని అసోసియేషన్ పేర్కొంటోంది. హవాయి చెప్పులపై జిఎస్‌టిని 5శాతం నుంచి 12 శాతానికి పెంచడమే యూనిట్ల మూసివేతకు కారణమని ఆయా పరిశ్రమల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. జలంధర్ రబ్బర్ గూడ్స్ తయారీదారుల సంఘం కార్యదర్శి రాకేష్ బెహల్ మాట్లాడుతూ, 2017 జులై 1న జిఎస్‌టిని ప్రవేశపెట్టినప్పుడు రూ.1000 కంటే తక్కువ ధర ఉన్న పాదరక్షలు, వస్త్రాలను 5శాతం జిఎస్‌టి శ్లాబ్ కింద ఉంచాలని నిర్ణయించారు. ఆ తర్వాత జిఎస్‌టి 7శాతం పెంచి 2 శాతం శ్లాబ్ కిందకు చేర్చారు. దీని ప్రభావం దేశవ్యాప్తంగా హవాయి చెప్పుల డిమాండ్, సరఫరాపై తీవ్రంగా పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు ఈ ఉత్పత్తులపై వ్యాట్ రేటు చాలా రాష్ట్రాల్లో సున్నా లేదా కొన్ని రాష్ట్రాల్లో 0.5శాతం ఉండేది. పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ధరించే తక్కువ ధర హవాయి చెప్పులపై 12 శాతం జిఎస్‌టి అస్సలు సమర్థనీయం కాదని, వెంటిలేటర్‌పై ఉన్న హవాయి చెప్పుల పరిశ్రమను బతికించాలని పరిశ్రమల నిర్వాహకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## స్టార్టప్ వ్యవస్థ బలోపేతానికి కృషి: పియూష్ గోయల్

**గురుగావ్, జులై 5:** అంకుర సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. స్టార్టప్‌ల వ్యవస్థను ప్రోత్సహించేందుకే తప్ప నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రయత్నించబోదని ఆయన స్పష్టం చేశారు. ఆ వ్యవస్థలో భాగమైన వర్గాలే స్వీయ నియంత్రణ పాటించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్టార్టప్ 20 సదస్సులో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయాలు చెప్పారు. అంకుర సంస్థల పురోగతికి అవరోధాలు కల్పించాలనేది ప్రభుత్వాల ఉద్దేశం కాదనే స్పష్టమైన సందేశం స్టార్టప్‌లకు చేరాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. భారత్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని అంకుర సంస్థలను ఆహ్వానించారు. 2030 నాటికి అంకుర సంస్థల వ్యవస్థలోకి జీ20 దేశాలన్నీ కలిసి యేటా లక్ష కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టేలా చూసేందుకు స్టార్టప్ 20 గ్రూప్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమైతే స్టార్టప్‌లకు మరిన్ని ప్రయోజనాలు చేకూరగలవని గోయల్ చెప్పారు. సరైన అంకుర సంస్థలకు పెట్టుబడుల కొరతేమీ లేదని జీ20 షెర్పా అమితాబ్ కాంత్ స్పష్టం చేశారు. పటిష్టమైన వ్యాపార విధానాలున్న మంచి స్టార్టప్‌లకు నిధుల లభ్యత బాగానే ఉందని ఆయన చెప్పారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కార మార్గాలను కనుగొనేందుకు స్టార్టప్ వ్యవస్థ చురుగ్గా పని చేస్తోందని స్టార్టప్ 20 శిఖర సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భారత్‌లో లక్ష పైచిలుకు స్టార్టప్‌లు, 108 యూనికార్న్‌లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.




## రూ.15లకే లీటరు పెట్రోల్..కేంద్ర మంత్రి గడ్కరీ!

**న్యూఢిల్లీ, జులై 5:** భారీగా పెరిగిన పెట్రోల్ ధరలతో సామాన్యులు ఇబ్బందిపడుతున్నారు. అయితే పెట్రోల్ ధరకు సంబంధించి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. లీటరు పెట్రోల్‌ను రూ.15లకే అందించవచ్చని చెప్పారు. కానీ సగటున 60శాతం ఇథనాల్, 40శాతం విద్యుత్ తీసుకుంటే లీటరుకు రూ.15 చొప్పున పెట్రోల్ లభిస్తుందని తెలిపారు. ఇలా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాజస్థాన్‌లోని ప్రతప్‌గఢ్‌లో రూ.5,600 కోట్ల విలువైన 11 జాతీయ రహదారి ప్రాజెక్టులకు గడ్కరీ శంకుస్థాపన చేశారు. 219 కిలో మీటర్ల దూరం రూ.3,775 కోట్ల వ్యయంతో నాలుగు జాతీయ రహదారులు ప్రారంభించారు. 'సగటున 60శాతం ఇథనాల్, 40శాతం విద్యుత్ తీసుకుంటే, పెట్రోల్ లీటరుకు రూ.15 చొప్పున అందుబాటులో ఉంటుంది. ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. కాలుష్యం, దిగుమతులు తగ్గుతాయి. దిగుమతులు సొమ్ము రూ.16లక్షల కోట్లు రైతుల ఇళ్లకు వెళ్తుంది అని గడ్కరీ అన్నారు. ప్రతాప్‌గఢ్ బైపాస్ నిర్మాణం వల్ల నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది. రాస్ నుంచి బియోరా వరకు రోడ్డు నిర్మాణంతో భిల్వారా వైపు వెళ్లే వాహనాలు సులభ తరం అవుతాయన్నారు. దుంగార్‌పూర్, ఉదయ్‌పూర్, బన్స్వారా ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని చెప్పారు.



## వాణిజ్యం

## నష్టాల్లో సెన్సెక్స్, లాభాల్లో నిఫ్టీ



**ముంబై. జులై 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేసి నష్టాల్లో ముగిసాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో కొత్త రికార్డులు నెలకొల్పుతూ దూసుకెళ్లిన సూచీలు బుధవారం అవాంతరం ఎదురైంది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో ఒడుదుడుకుల అనంతరం సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 33.01 పాయింట్లు క్షీణించి 65,446.04 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 9.50 పాయింట్ల లాభంతో 19,398.50 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతి సుజుకీ, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కన్‌స్ట్రక్షన్, హాస్పిటాలిటీ సంస్థ పికెహెచ్ వెంచర్స్ తన ఐపిఒను ఉపసంహరించుకుంది. మంగళవారంతో ముగిసిన ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కు ఆశించిన స్థాయిలో ఇన్వెస్టర్ల నుంచి స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. 2,56,32,000 షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 1,67,25,800 షేర్లకు మాత్రమే బిడ్లు లభించాయి. ఈ నేపథ్యంలో ఐపిఒను ఉపసంహరించుకుంటున్నట్లు ఆ కంపెనీ ఎన్ఎస్‌ఇకి సమాచారం అందించింది.

## మస్క్ నిర్ణయం సరైనదే: ట్విట్టర్ సిఇఒ

**వాషింగ్టన్, జులై 5:** ట్వీట్స్ వీక్షణకు లిమిట్ తీసుకొచ్చిన మస్క్ నిర్ణయంపై ట్విట్టర్ సిఇఒ లిండా యాకారినో స్పందించారు. మస్క్ తీసుకున్న కొత్త నిర్ణయాన్ని ఆమె సమర్థించారు. ట్విట్టర్ లాంటి ప్లాట్‌ఫామ్‌ను బలపరచడానికి ఈ నిర్ణయం సహాయపడుతుందన్నారు. ఈ విషయాన్ని ఆమె తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. మస్క్ నిర్ణయంపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సిఇఒ ట్వీట్ చేశారు. 'ట్విట్టర్ లాంటి ప్లాట్‌ఫామ్‌ను బలోపేతం చేయడానికి ఇటువంటి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నిర్ణయం సరైనది' అంటూ ట్విట్టర్ సిఇఒ యాకారినో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ట్విట్టర్‌లోని బాట్స్‌ను గుర్తించి అరికట్టడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే ఈ నిర్ణయంతో సాధారణ యూజర్లపై ఎక్కువ ప్రభావం ఉండదన్నారు. ఎలాన్‌మస్క్ నిర్ణయం తీసుకున్న మూడు రోజుల తర్వాత ఈ సంస్థ సిఇఒ చేసిన మొదటి ట్వీట్ ఇదే కావడం విశేషం.



ట్విట్టర్ సేవల్లో శనివారం రాత్రి నుంచి అంతరాయం ఏర్పడింది. ట్వీట్లను చూడలేకపోతున్నామంటూ చాలా మంది యూజర్లు యాప్‌లో నెలకొన్న అంతరాయంపై ఫిర్యాదు చేశారు. దీనిపై మస్క్ స్పందిస్తూ ట్విట్టర్‌లో పోస్టులను వీక్షించడంపై పరిమితులు తీసుకొచ్చినట్లు ప్రకటించారు. డేటా స్క్రాపింగ్, సిస్టమ్ మానిప్యులేషన్ల సమస్యలను పరిష్కరించడానికి ఈ నిర్ణయం తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. అయితే మస్క్ నిర్ణయంపై చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సరైన సమయంగా భావించిన మెటా, ట్విట్టర్‌కు పోటీగా థ్రెడ్స్‌ను తీసుకురానున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

## ఇన్ఫోసిస్‌కు సిఐఎస్ఒ గుడ్‌బై

**న్యూఢిల్లీ, జులై 5:** భారత ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ వరుసగా ఎదురు దెబ్బలు చవిచూస్తోంది. ఆరు నెలల కాలంలోనే ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులు కంపెనీని వీడడం ఇన్వెస్టర్లను కొంత కలవరానికి గురి చేస్తోంది. ప్రస్తుతం కంపెనీలో చీఫ్ ఇన్ఫర్మేషన్ స్ట్రాటజీ ఆఫీసర్ (సిఐఎస్ఒ)గా ఉన్న విశాల్ సాల్వి ఇన్ఫోసిస్‌ను వీడారు. ఆయన సైబర్ సెక్యూరిటీ కంపెనీ క్విక్‌హీల్‌కి నూతన సిఇఒగా బాధ్యతలు చేపట్టేందుకు తాజా నిర్ణయం తీసుకున్నారు. సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో సాల్వి విస్తృతమైన నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. ఇన్ఫోసిస్, పిడబ్ల్యూసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు, డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంకు, క్రాంప్టన్ గ్రీవ్స్ వంటి ప్రఖ్యాత సంస్థల్లో కీలక పాత్రల్లో పనిచేశారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో 29యేళ్ల పాటు సుదీర్ఘ అనుభవం కలిగిన సాల్వి ఇన్ఫోసిస్ కంపెనీలో దాదాపు 7 సంవత్సరాలు పనిచేశారు. సైబర్ సెక్యూరిటీ పరిశ్రమలో విశ్వసనీయ సంస్థగా ఉన్న క్విక్ హీల్ సిఇఒగా విశాల్ బాధ్యతలు చేపట్టం కంపెనీకి కలిసొచ్చే అంశంగా ఉంది. నిరంతరం పెరుగుతున్న సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ భద్రత ప్రాధాన్యతలు ఈ రంగంలో వ్యాపారాన్ని పెంచుతున్నాయి. ఈ క్రమంలో సైబర్ భద్రతను అందరికీ ప్రాథమిక హక్కుగా మార్చే భాగస్వామ్య లక్ష్యానికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు విశాల్ సాల్వి తన నియామకం తర్వాత ఒక ప్రకటనలో తెలిపారు. సాల్వి బాధ్యతలు స్వీకరించిన క్విక్ హీల్ సైబర్ సెక్యూరిటీ కంపెనీ వ్యవస్థాపకుడు, అవుట్‌గోయింగ్ సిఇఒ కైలాష్ కట్కర్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా మారతారు. కస్టమర్ సెంట్రిసిటీ, ఇన్నోవేషన్ తమను ముందుకు నడుపుతుందని ఆయన తెలిపారు. భారతదేశంలోని సైబర్ సెక్యూరిటీ పర్యావరణ వ్యవస్థను మార్చడంతో పాటు ప్రపంచ పటంలో తమ స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఐటి కంపెనీ నుంచి ఉన్నతాధికారి స్థాయి వ్యక్తులు రాజీనామాలు చేయడం కొనసాగుతున్నాయి. 2023 ప్రారంభంలో ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ మోహిత్ జోషి, టెక్ మహీంద్రా సిఇఒగా చేరడానికి కంపెనీని వీడారు. దీనికి ముందు ప్రెసిడెంట్ రవికుమార్ ఎస్ కాగ్నిజెంట్ సిఇఒగా చేరారు. అలాగే సుదీప్ సింగ్ ఇన్ఫోటెక్ సిఇఒగా చేరడానికి వైదొలిగారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.